

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 282 పేజీలు : 8+16 వెల : 6.50



పొంగులేటి ఇంటిలో కీలక పత్రాలు స్వాధీనం! 3లో

అసెంబ్లీ ఎన్నికలకు ముగిసిన నామినేషన్లు 7లో



శుక్రవారం కామారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ బహిరంగసభలో బిసి డిక్లరేషన్ విడుదలచేస్తున్న కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, సీనియర్ నేతలు ఠాక్రే, పిసిసి చీఫ్ రేవంత్, విహెచ్, కోదండరామ్, సిపిఐ నేతలు నారాయణ, చాడ, తదితరులు

# బిసిలకు లక్ష కోట్లు

## కాంగ్రెస్ బిసి డిక్లరేషన్‌ను విడుదల చేసిన కర్ణాటక సిఎం సిద్ధరామయ్య

- బిసిల సంక్షేమం కోసం యేడాదికి 20వేల కోట్లు కేటాయింపు
- ఎంబిసి మంత్రిత్వ శాఖ, బిసి కులాల వారీగా ఆర్థిక కార్పొరేషన్
- అన్ని జిల్లాలలో బిసి ఐక్యతా భవనాలు
- స్వయం ఉపాధికి భారీగా రుణాలు
- ముదిరాజ్‌లను బిసి-ఎలో చేర్చుతాం
- స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్
- సిఎం కెసిఆర్‌పై రేవంత్ రెడ్డి గెలుపు ఖాయం
- కామారెడ్డి బహిరంగ సభలో సిద్ధరామయ్య

**హైదరాబాద్, నవంబరు 10,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గెలుపు ఖాయమని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. కామారెడ్డిలో రేవంత్ నామినేషన్ కార్యక్రమానికి సిద్ధరామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ బిసి డిక్లరేషన్‌ను ముఖ్యఅతిథిగా ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పదేళ్లపాలనలో అవినీతి రాజ్యమేలిందని ఆయన్ను ఓడించాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించు ≫2



# అది పసలేని డిక్లరేషన్..

## దానితో బిసిలు, ముస్లింల మధ్య చిచ్చు

## బిజెపి పాలసీలతో రూపొందించారు

## మంత్రి కెటిఆర్ ఘాటు విమర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు10:** కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్ లోపభూయిష్టంగా ఉన్నదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ బిజెపి ఐడియాలజీతో మైనారిటీ డిక్లరేషన్ ఇచ్చినట్లుగా ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు. శుక్రవారం సాయంత్రం మంత్రి మహమూద్ అలీతో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనారిటీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ కుట్రచేస్తోందని ఆరోపించారు. మైనారిటీల విషయంలో కాంగ్రెస్,బిజెపి ఆలోచనలు ఒకేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి తప్పుడు వాగ్దానాలు చేయడం కొత్తేమీకాదని, గతంలోనూ చాలాసార్లు ఇలాంటి తప్పుడు వాగ్దానాలు ఇచ్చిందని మంత్రికెటిఆర్ ఆరోపించారు. ముస్లిం మైనారిటీలను బిసిలుగా గుర్తిస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతోందని,అలా చేస్తే మైనారిటీలు ప్రత్యేక హోదా పోతుందని అన్నారు. మైనారిటీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు,ముస్లింలకు మధ్య చిచ్చు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని, ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో చిచ్చుపెట్టాలని కుట్రచేస్తోందని విమర్శించారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు రాజ్యాంగపరంగా మతపరమైన మైనారిటీలని మంత్రి చెప్పారు.

కాంగ్రెస్,బిజెపి కుమ్మక్కయ్యి ఆటలాడుతున్నాయని ఆరోపించారు. బిజెపి ముఖ్యనేతల సీట్లలో కాంగ్రెస్ పార్టీ వీక్ క్యాండిడేట్స్‌ను నిలబెట్టిందన్నారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్ల అధికారంలోఉన్న కాంగ్రెస్‌పార్టీ మైనారిటీల కోసం ఏం చేసిందని మంత్రి ప్రశ్నించారు. పదేళ్లలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీల కోసం కేవలం రూ.930 కోట్లు ఇస్తే... గడిచిన పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ రూ.10 వేల కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు.

# మాజీ మంత్రి సంభాని బిఆర్ఎస్‌లోకి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, నవంబర్ 10:** ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌పార్టీకి భారీ కుదుపు ఏర్పడింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు శుక్రవారంనాడు బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోచేరారు. వారికి గులాబీ జెండాలను కప్పి పార్టీలోకి అధినేత ఆహ్వానించారు. వీరిలో సీనియర్ కాంగ్రెస్ ≫2

# చివరి నిమిషంలో అభ్యర్థిత్వాలు తారుమారు

## బోరున ఏడ్చిన తుల ఉమ, దేశ్‌పాండే, రమేశ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 10:** నామినేషన్ల చివరి రోజు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. కీలక పార్టీలన్నీ చివరి నిమిషంలో తమ అభ్యర్థులను మార్చాయి. జాబితాలో ప్రకటించిన వారి స్థానంలో...కొత్తవారికి బీ-ఫారాలను అందించాయి. ఊహించని షాక్‌తో అప్పటి వరకు టికెట్ తమదేనని అనుకుని ప్రచారాలు సైతం చేసుకున్న అభ్యర్థులు కన్నీటి సంద్రంలో మునిగిపోయారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. మధ్యాహ్నం 3 గంటల వరకు ఆర్వో కార్యాలయంలో వేచి ఉన్న అభ్యర్థులకు అధికారులు నామినేషన్ వేసే అవకాశం కల్పించారు. అయితే ప్రధాన పార్టీలు చివరి నిమిషంలో తమ అభ్యర్థులను మార్చాయి. ఇప్పటికే ప్రకటించిన వారిని పక్కన పెట్టి... వారి స్థానంలో కొత్తవారికి బీ-ఫారాలు అందించి నామినేషన్ వేయించాయి. బిఆర్ఎస్ ఒకరిని మార్చగా...బిజెపి,కాంగ్రెస్ చెరో 2 చోట్ల అభ్యర్థులను మార్చాయి. బిజెపిచివరి నిమిషంలో ఇద్దరుఅభ్యర్థులను మార్చింది. నామినేషన్ల దాఖలుకు మరికొద్ది సేపట్లో సమయం ముగుస్తుం ≫2

# 19 చోట్ల సిపిఎం, కొత్తగూడెంలో సిపిఐ నామినేషన్లు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం 19 స్థానాలకు పోటీచేస్తున్న నేపథ్యంలో శుక్రవారం నామినేషన్ల గడువు ముగిసే సరికి 19 మంది తమ నామినేషన్లను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీతో పొత్తు లేకపోవడంతో స్వతంత్రంగానే సిపిఎం 19 స్థానాల్లో పోటీ చేస్తుంది. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ సైతం సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరితో మాట్లాడినప్పటికీ తెలంగాణ రాష్ట్ర పార్టీ ససెమిరా అనడంతో కాంగ్రెస్‌తో పొత్తు లేకుండా స్వతంత్రంగానే పోటీ చేస్తుంది. అయితే సిపిఐ పోటీచేసే స్థానంలో తాము పోటీ చేయబోమని ప్రకటించిన నేపథ్యంలో కొత్తగూడెంలో సిపిఎం తరపున పోటీ చేయలేదు.

రాష్ట్రంలోని 19 నియోజకవర్గాల్లో సిపిఎం పోటీ చేస్తుంది. భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లందు, పాలేరు, మధిర, వైరా, ఖమ్మం,సత్తుపల్లి, మిర్యాలగూడెం, నకిరేకల్, నల్గొండ, మునుగోడు, భువనగిరి, హుజూర్‌నగర్, కోదాడ, జనగాం, ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో సిపిఎం స్వతంత్రంగా ≫7









Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

KHAMMAM: NEXA WYRA ROAD (PARAMSHIVA MOTORS (MISHRA AUTO AGENCIES)) PH: 04071326638).

Scan to book

Creative visualization. Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Trademarks used belong to respective Trademark Owners.



శుక్రవారం కామారెడ్డిలో నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

# కామారెడ్డిలో రేవంత్ నామినేషన్ దాఖలు

## నామినేషన్ ధరావతు డబ్బు జమచేసి ఇచ్చిన కోనాపూర్ గ్రామస్తులు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల్లో కీలకఘట్టం శుక్రవారం నామినేషన్ చివరిరోజు కామారెడ్డిలో ఆవిష్కరించబడ్డది. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వ్యతిరేకంగా కామారెడ్డిలో పోటీ చేసేందుకు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మాణిక్‌రావ్ ఠాక్రే, మాజీ పిసిసి అధ్యక్షుడు హన్మంతరావు పిసిసి కార్యనిర్వాహక అద్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లతో పాటు తెలంగాణలోని ప్రముఖ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. కెసిఆర్ పూర్వికుల వూరు కామారెడ్డి నియోజకవర్గంలో వుండటంతో రేవంత్ రెడ్డి నామినేషన్ వేసే ముందు ఆ వూరు సందర్శించారు. రేవంత్‌ను కోనాపూర్ గ్రామస్తులు చూసి ఆనందం వ్యక్తం చేశారు. మీ కారణంగా కెసిఆర్‌కు పదేళ్ల గుర్తుకురాని కోనాపూర్ ఇవ్వాల గుర్తుకు వచ్చిందని గ్రామస్తులు రేవంత్‌రెడ్డికి తెలిపారు.

కెసిఆర్‌ను గద్దె దించేందుకు రేవంత్‌రెడ్డికి కోనాపూర్ గ్రామస్తులు అంతా కలిసి నామినేషన్ డబ్బులు రేవంత్‌కు అందజేశారు. కాంగ్రెస్ గెలవాలని వారి ఆకాంక్షను వ్యక్తం చేశారు. గ్రామస్తులకు రేవంత్ గెలిచి వస్తానని హామి ఇచ్చారు. కెసిఆర్‌ను గద్దె దించుతానని శపథంచేశారు.

# తెలంగాణ భవిష్యత్తుకు దారి కామారెడ్డి

## కెసిఆర్ పాలనకు చరమగీతం ప్రారంభం

## నామినేషన్ అనంతరం పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్, నవంబర్ 10,ప్రభాతవార్త:** తెలంగాణ భవిష్యత్ కామారెడ్డి ప్రజలు నిర్ణయించబోతున్నారని, బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా వున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డిలో నామినేషన్ సమర్పించి అనంతరం జరిగిన బిసి డిక్లరేషన్ సభలో ఆయన ప్రసంగించారు. దేశం మొత్తం ఇవ్వాళ కామారెడ్డి ప్రజలు ఇచ్చేతీర్పుపై ఆసక్తితో ఎదురు చూస్తున్నదని అన్నారు. ఎమ్మెల్యే కావాలనుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడైనా నన్ను గెలిపిస్తారు కానీ కెసిఆర్‌ను ఓడించేందుకు కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నాను అని రేవంత్‌రెడ్డి అన్నారు. గజ్వేల్‌లో 10 ఏళ్ల పాటు మోసం చేశారు. కామారెడ్డి భూములపై కెసిఆర్ కన్నుపడింది అందుకే ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. కెసిఆర్ సచివాలయానికి రారు ప్రజాసమస్యలు పరిష్కరించరు అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. 2015లో లింబయ్య అనేరైతు సెక్రటేరియట్ ఎదుట ఉరేసుకున్నాడు. దాన్యం విక్రయానికి తీసుకొచ్చి బీరయ్య అనే రైతు కుప్పల వద్ద పదిహేను రోజులు పడిగాపులు కాసి చివరకు గుండెపోటుతో ప్రాణం పోయింది ఇదే జిల్లాలో. కోనాపూర్ నీతల్లిగారి వూరని చెబుతున్నావ్ ఆత్మహత్య చేసుకున్న రైతులను ఎందుకు ఆదుకోలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కామారెడ్డిని బంగారు తునక చేస్తా అంటున్నా నువ్వు గజ్వేల్‌లో ఏం చేసినవు? గజ్వేల్ ఎర్రవెల్లి రైతులకు నువ్వు ఏంచేశావు.గజ్వేల్ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడినావు. గజ్వేల్ ప్రజలు నీకు అండగా వుంటే కామారెడ్డికి ఎందుకు వచ్చినవ్, గజ్వేల్ రైతుల ప్రాణాలతో చెలగాటమాడిన నువ్వు ఇప్పుడు కామారెడ్డి రైతుల ప్రాణాలతో చెలగాటమాడటానికి వస్తున్నావా? కామారెడ్డి మాస్టర్ ప్లాన్ తో భూములు కొల్లగొట్టడానికి వస్తున్నావు అని రేవంత్ ఘాటుగా విమర్శలు చేశారు. రైతులు తిరగబడటంతో కొడుకును పంపి మాస్టర్‌ప్లాన్ రద్దు చేసినవ్ రద్దుకావాల్సింది మాస్టర్ ప్లాన్‌కాదు మీ పాలన రద్దుకావాలి అని ఆయన డిమాండ్‌చేశారు. ఒక బిసి గంపగోవర్ధన్‌సీటు కెసిఆర్ గుంజుకున్నడు. గంపగోవర్ధన్ గంపకింద కమ్మినట్లు కామారెడ్డి ప్రజలను కూడా గంపకింద కమ్మాలని చూస్తున్నడు కెసిఆర్ కామారెడ్డి ప్రజలు చూస్తూ వూర్కొంటారా? అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ పోటీ చేయాలనుకుంటే సిద్దిపేట, సిరిసిల్ల లేవా రేవంత్ ప్రశ్నించారు. కసిఆర్‌ను రెండుసార్లు ముఖ్యమంత్రిని చేస్తే లక్షకోట్లు సంపాదించారు మూడోసారి గెలిపించుమని కోరుతున్నారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబానికే పదవులు వచ్చాయన్నారు. మీకు పదవులు అనుభవించేందుకు విద్యార్థులు ఆతహత్య చేసుకున్నారు ఆర్టిసి కార్మికులు ఉద్యోగులు ఉద్యమాలు చేశారుకానీ వారి సమస్యలు పరిష్కరించడంలో ఉదాసీనత వ్యక్తం చేశావు. కెసిఆర్‌ను రాజకీయంగాబొందపెట్టడానికి కామారెడ్డిని ఎంచుకున్నాను ప్రజలు దీవించాలి. కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలని షబ్బీర్ అలికి నాకు ప్రత్యేకంగా చెప్పారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేలను కొనడానికి పోయిన రేవంత్‌రెడ్డిని మీరు ఎమ్మెల్యే చేయొద్దని అంటున్నారు కదా 40మంది ఎమ్మెల్యేలను 12మంది ఎమ్మెల్సీలను ఇద్దరు ఎంపిలను కొన్నది నీవు కదా గంప ఏపార్టీవాడు ఆయన్ను టిడిపి నుంచి కొన్నది నువ్వుకాదా అని ప్రశ్నించారు. ఆలుగడ్డ శ్రీను సబితమ్మ ఏపార్టీనుంచి గెలిచారు ఏపార్టీలో మంత్రి పదవులు అనుభవిస్తున్నారని నిలదీశారు. టిడిపి కాంగ్రెస్,కమ్యూనిస్టు పార్టీల నుంచి ఎమ్మెల్యేలను, జడ్పీటిసిలను ఎంపిటిసిలను కొనుగోలు చేసింది మీరు కాదా అని రేవంత్ బిఆర్ఎస్ అధినేతలు కెసిఆర్‌ను, కెటిఆర్‌ను హరీశ్‌రావులను ఉద్దేశించి ప్రశ్నించారు,. రాష్ట్రాన్ని అమ్మకాలు కొనుగోలు కేంద్రంగా మార్చిందిమీరు కాదా అని ప్రశ్నించారు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, జడ్పీటిసిలు ఎంపిపిల కొనుగోలుపై సిబిఐ విచారణకు కెసిఆర్ కెటిఆర్ సిద్దమా సూటిగా అడిగే ఈ ప్రశ్నకు సమాధనం చెప్పాలని డిమాండ్ చేశారు. నువ్వు సిద్దమైతే సిబిఐకి ఉత్తరం రాయాలే రేవంత్ సవాల్ విసిరారు. కామారెడ్డి ప్రజలకు న్యాయం జరుగాలంటే కాంగ్రెస్ గెలవాలి ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి అని ఆయన అన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా దోచుకోవడానికి వస్తున్నాడు. బూచోడు వచ్చి మీ భూములు గుంజుకుంటాడు మీకు కనబడదు మీకు వినబడదు అని అన్నారు.

# సుప్రీంకోర్టుకు వారం రోజులు దీపావళి సెలవులు

**హైదరాబాద్, నవంబరు 10 , ప్రభాతవార్త :** సుప్రీంకోర్టుకు వారంరోజుల పాటు దీపావళి సెలవులు ప్రకటించారు. ఈ నెల 13 నుంచి 18 వరకు సెలవులు ప్రకటిస్తూ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సీజేఐ) నిర్ణయం తీసుకున్నారు. 19న ఆదివారం సెలవు, తిరిగి కోర్టులు 20వతేది మొదలవుతాయి. ఈమేరకు ఉత్తర్వులు జారి అయ్యాయి

# మాజీ మంత్రి సంభాని బిఆర్ఎస్‌లోకి

>> నాయకుడు మాజీ మంత్రి పిసిసి ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్, తెలంగాణ ఉద్యమ విద్యార్థినేత ప్రస్తుత పిసిసి ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతా రాయ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి కృష్ణ, సీనియర్ రాజకీయ నేత వూకె అబ్బయ్య దంపతులు, డాక్టర్ రామచంద్రు నాయక్, వారితో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీలోచేరారు.

ఈసందర్భంగా ఎంపీ వద్ది రాజు రవిచంద్ర తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీకి రాజీ నామా చేసినతర్వాత రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతోకలిసి కెటిఆర్‌తో భేటీ అయ్యారు.

# జనసేనకు గ్లాసు గుర్తు కేటాయింపుపై సందిగ్ధం?

## తమ పార్టీ అభ్యర్థులకు గ్లాసు గుర్తునే కేటాయిస్తారంటున్న నేతలు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో కలిసి పోటీ చేస్తున్న జనసేనకు ఎన్నికల సంఘం షాకిచ్చినట్టు తెలుస్తోంది. జనసేనకు గ్లాసు గుర్తును కేటాయించకుండా గ్లాసు గుర్తును ఫ్రీ సింబల్‌గా గుర్తిస్తున్నట్టు ప్రకటించింది. జనసేన పార్టీ ఏర్పడి 10సంవత్సరాలు గడుస్తున్నా తెలంగాణలో జరిగిన ఏ ఒక్క ఎన్నికలోకూడా ఇప్పటి వరకు పాల్గొనకపోవడంతో ఎన్నికల సంఘం జనసేనకు కామన్ సింబల్‌ను కేటాయించలేదు. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో కలిసి 8స్థానాల్లో పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ 8 స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఇండిపెండెంట్లుగానే గుర్తించి వారికి వేర్వేరు గుర్తులు కేటాయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. జనసేన పార్టీ నాయకులు మాత్రం తమకు తెలంగాణలో గ్లాసుగుర్తునే కేటాయించారని.. తాము పోటీ చేస్తున్న 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ తమకు గ్లాసుగుర్తునే కామన్‌గా కేటాయిస్తారని చెబుతున్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:10/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 621948
2nd Prize Rs.7000/- 51892
3rd Prize Rs.3500/-
09930 16485 31330 35751 38074
43882 67806 74568 76860 82890
4th Prize Rs.200/-
0678 0843 2520 2593 3819 4717 7004
7605 8000 8084
5th Prize Rs.100/-
0217 1818 4950 5645 5973 6647 6669
6873 8423 9612
6th Prize Rs.50/-
0137 1887 2853 4123 5444 7304 8839
0218 1989 2869 4180 5488 7512 8894
0281 2003 2986 4209 5596 7719 9009
0331 2009 3002 4516 5776 7886 9366
0774 2014 3014 4646 5793 7902 9513
0799 2275 3237 4747 5797 7984 9521
1157 2292 3341 4759 6004 8136 9752
1333 2300 3378 4843 6090 8150 9802
1428 2313 3384 4853 6134 8310 9956
1523 2395 3488 5023 6160 8528 9966
1583 2539 3503 5169 6317 8548
1774 2541 3817 5189 6476 8664
1824 2688 3836 5272 6713 8760
1826 2808 3868 5358 6984 8811
1838 2824 3931 5406 7261 8814

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 334455
2nd Prize Rs.7000/- 35112
3rd Prize Rs.3500/-
11368 13588 13875 23747 56522
59299 67202 87962 96775 97986
4th Prize Rs.200/-
1304 2154 2363 3219 3491 5461 5838
7228 9282 9366
5th Prize Rs.100/-
0584 2706 2891 3434 6002 6098 6872
7528 8736 9230
6th Prize Rs.50/-
0014 1167 2649 4302 5824 6796 8966
0069 1179 2655 4324 5827 6862 9035
0101 1354 2738 4466 5840 6890 9083
0114 1717 2744 4656 5877 6960 9114
0138 1723 3436 5027 6061 7020 9197
0247 1867 3455 5128 6156 7282 9210
0263 2006 3558 5185 6303 7615 9374
0634 2028 3623 5214 6405 7869 9411
0683 2062 3690 5231 6414 7908 9671
0947 2207 3839 5328 6719 8006 9906
0990 2224 4009 5340 6743 8358
1056 2287 4045 5495 6764 8399
1063 2357 4107 5535 6769 8457
1092 2435 4119 5681 6776 8580
1152 2499 4275 5813 6788 8851

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:10/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 272630
2nd Prize Rs.7000/- 87665
3rd Prize Rs.3500/-
11046 14997 16561 26726 38494
43565 48760 50249 58394 96660
4th Prize Rs.200/-
0485 0669 2359 3437 4152 4495 4580
4725 5885 8615
5th Prize Rs.100/-
2089 2151 2646 3454 4767 5180 8115
8189 8196 9101
6th Prize Rs.50/-
0325 2324 3567 4942 6960 8005 9349
0524 2368 3580 5100 7173 8246 9419
0813 2452 3592 5171 7182 8268 9499
0824 2477 3607 5183 7226 8410 9532
1227 2523 3824 5266 7289 8413 9550
1233 2656 4008 5375 7320 8497 9627
1287 2705 4034 5590 7335 8526 9708
1632 2996 4066 5670 7367 8543 9840
1636 3137 4174 5703 7401 8898 9841
1678 3162 4247 5707 7416 9023 9902
1739 3239 4474 6244 7446 9128
1806 3307 4690 6523 7457 9152
2003 3332 4697 6604 7633 9155
2163 3404 4756 6605 7859 9177
2301 3510 4812 6641 7958 9192

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 957712
2nd Prize Rs.7000/- 06238
3rd Prize Rs.3500/-
16514 29435 42409 49461 54751
61974 70380 79398 80258 92241
4th Prize Rs.200/-
0006 0893 1939 4561 5370 6886 7936
8094 8395 9480
5th Prize Rs.100/-
0652 1839 2213 3547 3659 5729 7016
8361 8517 9175
6th Prize Rs.50/-
0004 1197 2705 3999 5483 6890 8615
0031 1363 2791 4083 5513 7013 8633
0130 1639 3142 4220 5543 7122 9372
0209 1927 3245 4248 5759 7209 9407
0312 1975 3363 4272 5861 7244 9436
0322 2015 3364 4469 5905 7337 9573
0422 2037 3403 4494 5941 7472 9621
0518 2072 3419 4496 5946 7524 9641
0645 2085 3421 4580 6182 7706 9713
0737 2442 3617 4642 6287 7828 9847
0924 2522 3773 4724 6412 7840
0983 2547 3779 4876 6440 7930
1008 2590 3855 5079 6488 8064
1103 2595 3862 5183 6533 8111
1149 2701 3938 5286 6851 8413

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:10/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 591201
2nd Prize Rs.7000/- 81622
3rd Prize Rs.3500/-
12629 48308 59253 62050 62560
67089 69694 76749 79110 96916
4th Prize Rs.200/-
0224 0767 1867 2371 3897 3900 7141
7292 9618 9960
5th Prize Rs.100/-
0040 0926 1161 1800 2239 4306 5337
5409 6268 6463
6th Prize Rs.50/-
0046 1785 2990 4230 5828 7162 9070
0058 1848 3122 4382 5837 7333 9127
0237 1933 3123 4563 5932 7814 9130
0373 2076 3135 4629 6048 7825 9421
0500 2116 3248 4661 6051 7839 9461
0658 2134 3312 4741 6196 7901 9518
0705 2188 3414 4971 6333 7927 9606
0832 2431 3465 5375 6386 8173 9656
0864 2602 3596 5380 6390 8205 9897
0873 2710 3612 5441 6583 8312 9976
0883 2716 3754 5505 6694 8513
1135 2845 3875 5596 6815 8700
1232 2922 3949 5641 6880 8712
1349 2935 3959 5667 6989 8829
1586 2944 4191 5744 7114 8843

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 386156
2nd Prize Rs.7000/- 06473
3rd Prize Rs.3500/-
14679 38707 40931 46321 52592
57688 58435 71731 82982 88369
4th Prize Rs.200/-
0077 0526 0872 0933 1005 4345 7250
8442 8999 9113
5th Prize Rs.100/-
1658 2904 3193 3987 4216 4922 5668
6322 8394 8480
6th Prize Rs.50/-
0035 1812 2795 3915 5230 7953 9197
0141 1815 3019 3955 5422 8164 9198
0143 1818 3048 4010 5505 8223 9276
0230 1959 3073 4229 5899 8225 9478
0289 2002 3127 4310 6054 8236 9521
0376 2003 3280 4463 6235 8265 9527
0412 2026 3284 4678 6308 8336 9570
0572 2111 3369 4684 6348 8469 9644
0627 2186 3407 4700 6612 8636 9645
1137 2263 3410 4750 6875 8776 9960
1151 2317 3503 4805 7394 8875
1214 2362 3557 4845 7568 8901
1284 2365 3594 4887 7641 8945
1370 2404 3636 5131 7786 9127
1385 2446 3735 5140 7921 9156

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:10/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 413605
2nd Prize Rs.7000/- 77101
3rd Prize Rs.3500/-
08034 24682 30319 42081 60831
61410 68370 72569 85758 95232
4th Prize Rs.200/-
0983 1261 2814 4022 6453 7013 7018
7291 7718 9832
5th Prize Rs.100/-
0242 0349 2797 4231 4891 7420 8187
8936 8954 9483
6th Prize Rs.50/-
0016 1397 3325 5329 6427 8151 9485
0274 1481 3376 5353 6564 8193 9500
0573 1513 3718 5413 6805 8290 9631
0590 1569 3810 5472 6916 8521 9672
0653 1651 4567 5494 6953 8694 9704
0782 1913 4581 5527 6966 8804 9728
0828 2207 4822 5581 7003 8805 9767
0846 2259 5077 5634 7072 8819 9780
0847 2422 5109 5663 7520 8865 9954
0894 2671 5212 5674 7652 8905 9957
0974 2677 5221 6079 7714 8974
1096 2856 5239 6094 7863 8977
1196 2963 5251 6112 7899 8998
1212 3016 5281 6144 7909 9088
1368 3030 5314 6223 8000 9142

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 153529
2nd Prize Rs.7000/- 96608
3rd Prize Rs.3500/-
03804 19414 26938 28456 28623
34960 52364 57348 88840 96548
4th Prize Rs.200/-
0270 1476 3931 5218 6351 6657 7192
7324 9466 9752
5th Prize Rs.100/-
0460 0998 1041 1915 2788 3408 4186
4246 5073 8516
6th Prize Rs.50/-
0121 0867 2924 4817 6555 8109 9415
0136 0912 2937 4941 6745 8113 9467
0162 1034 3197 5036 6891 8268 9683
0168 1084 3358 5250 6896 8342 9747
0173 1154 3683 5299 6906 8346 9764
0186 1300 3884 5503 7008 8359 9836
0408 1339 4192 5759 7064 8766 9915
0418 1396 4256 5943 7067 8809 9972
0458 1444 4397 6077 7100 9088 9996
0471 1594 4454 6082 7529 9148 9999
0481 1669 4461 6093 7562 9208
0540 1893 4536 6483 7714 9228
0636 1973 4666 6487 7794 9282
0810 2435 4702 6523 7821 9330
0861 2910 4751 6547 8070 9390

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:10/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 524764
2nd Prize Rs.7000/- 79318
3rd Prize Rs.3500/-
19705 39391 47784 49493 67084
71817 73445 77340 84195 97170
4th Prize Rs.200/-
0773 0821 4446 5464 5914 6106 6746
8666 8714 8827
5th Prize Rs.100/-
0003 0397 1078 3371 4294 5979 7183
8428 9506 9706
6th Prize Rs.50/-
0172 1363 3187 5014 6315 7159 8892
0252 1703 3203 5039 6385 7200 8899
0278 1821 3486 5078 6398 7281 8985
0337 1826 3509 5201 6428 7426 9167
0349 1922 3737 5219 6585 7468 9253
0401 2055 3875 5220 6606 7533 9474
0458 2142 3990 5326 6625 7610 9655
0612 2154 4069 5364 6729 7959 9733
0672 2168 4094 5414 6830 8073 9817
0701 2327 4163 5453 6851 8226 9897
0732 2486 4342 5517 6925 8237
0963 2523 4775 5686 7088 8389
1143 2701 4820 5852 7121 8690
1145 3120 4899 6040 7133 8811
1203 3174 4902 6157 7134 8864

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 574323
2nd Prize Rs.7000/- 54236
3rd Prize Rs.3500/-
03589 06738 13837 18059 47106
54226 63685 70815 72338 98541
4th Prize Rs.200/-
2604 3145 4512 4923 6470 7749 7937
8157 8298 9249
5th Prize Rs.100/-
0875 1281 3351 5396 6163 6238 6335
8142 9363 9941
6th Prize Rs.50/-
0025 1067 2494 3670 5170 7118 8992
0232 1216 2540 3675 5255 7286 9032
0246 1260 2719 3782 5371 7294 9259
0359 1358 2787 3918 5710 7391 9292
0368 1359 2819 3956 5719 7440 9390
0467 1422 2837 4002 5846 7752 9465
0505 1523 3016 4265 6160 7807 9611
0518 1562 3352 4440 6294 7836 9759
0570 1666 3369 4536 6445 8062 9886
0580 1727 3409 4706 6554 8079 9900
0722 1728 3444 4787 6572 8200
0745 2049 3484 4878 6629 8296
0879 2060 3524 4947 6643 8529
0884 2099 3534 5007 6677 8761
1002 2192 3583 5077 6994 8851

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:10/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 843467
2nd Prize Rs.7000/- 65442
3rd Prize Rs.3500/-
19494 21237 32349 43209 54600
65959 76141 76833 87714 98588
4th Prize Rs.200/-
1352 1560 3032 4399 4803 5126 5346
6287 9350 9633
5th Prize Rs.100/-
1291 1893 1962 2033 2253 3150 3729
6407 7557 7715
6th Prize Rs.50/-
0116 1455 3055 4745 6312 7491 9029
0198 1518 3078 4815 6345 7827 9076
0212 1550 3141 5275 6354 7852 9180
0256 1581 3163 5503 6362 7905 9182
0467 1809 3427 5569 6395 8031 9466
0488 1948 3465 5643 6573 8157 9513
0515 2010 3512 5692 6694 8319 9532
0565 2144 3618 5707 6978 8361 9807
0597 2207 3792 5743 6980 8461 9903
0734 2453 4162 5877 7072 8494 9933
0824 2592 4355 5913 7208 8521
0989 2604 4384 5921 7254 8557
1027 2758 4404 6047 7402 8637
1063 2931 4471 6097 7427 8702
1199 3005 4566 6142 7442 8776

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 742827
2nd Prize Rs.7000/- 31640
3rd Prize Rs.3500/-
18557 29761 42180 53141 53584
64263 64738 75270 86973 97772
4th Prize Rs.200/-
0610 1667 2109 5109 5517 7077 7816
8552 9644 9758
5th Prize Rs.100/-
2260 2880 2970 3834 6217 7250 7635
7675 8034 8647
6th Prize Rs.50/-
0024 0926 2286 3677 5171 7604 9524
0035 0992 2386 3783 5789 7618 9601
0072 1043 2403 3949 5800 8012 9602
0092 1052 2456 4153 5858 8029 9607
0241 1406 2544 4170 5883 8068 9621
0354 1611 2550 4184 6060 8155 9678
0426 1643 2785 4388 6127 8451 9697
0485 1720 2820 4438 6229 8524 9719
0512 1903 2878 4532 6399 8567 9763
0540 1948 2969 4611 6567 8620 9910
0582 2082 3013 4660 7189 8750
0639 2181 3234 4672 7312 8783
0644 2230 3236 4715 7334 8895
0838 2233 3417 4783 7392 9326
0924 2253 3527 4971 7550 9492

# లక్ష కోట్లు

>> కున్నారు. ఓటుతో కెసిఆర్ ఇంటికి పంపాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు అని రామయ్య తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం కర్ణాటకలో ఐదు గ్యారెంటీలు అమలు కాలేదని సిఎం కెసిఆర్ అంటున్నారు. ఒక్కసారి ఆయన కర్ణాటకు వచ్చి చూడాలని సిద్దరామయ్య ఆహ్వానించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం అని ఆయన అన్నారు. సిఎం కెసిఆర్ రెండు చోట్ల పోటీ చేస్తున్నారు రేవంత్‌రెడ్డి కూడా రెండు చోట్ల పోటీ చేస్తున్నారు రేవంత్ రెండు చోట్ల విజయం సాధిస్తారు. తెలంగాణలో బిజెపి పనైపోయింది. ఆపార్టీకి నాలుగైదు సీట్లు వస్తే చాలా ఎక్కువ అని సిద్దరామయ్య జోస్యం చెప్పారు. బిజెపికి డిపాజిట్లుకూడా రావు. ఎన్నికల ప్రచారం కోసం మోడీ కర్నాటకకు 48 సార్లు వచ్చారు. మోడీ ఎక్కడ ప్రచారం చేశారో అక్కడ కాంగ్రెస్‌కు మెజార్టీ ఎక్కువ వచ్చింది. మోడీని నమ్ముకున్న కర్ణాటక బిజెపి నేతలు తలలు పట్టుకున్నారు. ప్రధాని మోడీ పచ్చి అబద్దాల కోరు. ఆయన ప్రధానమంత్రి అయ్యాక దేశ ఆర్థిక పరిస్థితి దిగజారింది. మోడీ లాంటి అబద్దాలకోరు ప్రధానిని ఎన్నడూ చూడ లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వెనుకబడిన తరగుతులు ఆత్మగౌరవంతో బ్రతుకుతారని ఆయన అన్నారు.

సిద్దరామయ్య బహిరంగసభలో వివరించిన బిసి డిక్లరేషన్ వివరాలు. కులగణన చేసి,బిసి కమీషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలలో రిజర్వేషన్ పెంచడానికి కట్టుబడి వున్నామని తెలిపారు. స్థానిక సంస్థలో బిసి రిజర్వేషన్ 42శాతంకు పెంచడం వల్ల కొత్తగా 23,973మంది వెనుకబడిన తరగతుల వారికి రాజకీయ అవకాశాలు లభించేలా చేయగం. ప్రభుత్వ సివిల్ కన్‌స్ట్రక్షన్ మెయింటెనెన్స్ కాంట్రాక్టులో బిసిలకు రిజర్వేషన్ కల్పిస్తాం. బిసి సబ్‌ప్లాన్‌కు తగినన్ని నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్‌లో చట్టబద్దమైన హోదాతో మహాత్మా జ్యోతిరావు పూలే బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేస్తాం. బిసి సంక్షేమానికి ఏడాదికి రూ.2000కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయింపు చేస్తాం అని తెలిపారు. ఎంబిసి మంత్రిత్వశాఖఏర్పాటు చేస్తాం. బసి కులాల వారిగా ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. బిసిలకు పదిలక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు పూచికత్తులేని పదిలక్షల రూపాయల రుణం ఇస్తాం. అన్ని జిల్లాలో 50 కోట్లతో బిసిఐక్యతాభవనాలు నిర్మించి అక్కడే బిసి సంక్షేమశాఖ కార్యాలయం ఏర్పాటు చేస్తాం కన్వెన్షన్ హాల్ ప్రెస్‌క్లబ్,జయశంకర్ స్టడీసర్కిల్ లైబ్రరరి, క్యాంటిన్ ఏర్పాటు చేస్తాం.ప్రతి మండలంలో నవోదయ విద్యాలయాలతో సమానంగా బిసిలకు కొత్తగురుకుల పాఠశాలు ప్రతి జిల్లాకు బిసి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం. మూడులక్షల వార్షిక ఆదాయం తక్కువ ఉన్న కుటుంబాలకు మొత్తం ఫీజు రియంబర్స్ మెంటట్ చేస్తాం. చేతివృత్తుల వారి కోసం వృత్తి బజారు పేరుతో ప్రతి మండలంలో 50 దుకాణాలు షాపింగ్ కాంప్లెక్ ఏర్పాటు చేస్తాం, అందులో చాకలి,కుమ్మరి, స్వర్ణకారులు,వడ్రంగి,మంగలికి అందులో షాపులు ఉచితంగా కేటాయిస్తాం. గీత,చేనేత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పింఛను ఇతర బిసి కులస్తులకు విస్తరిస్తాం. కార్పొరేషన్,ఫెడరేషన్ కింద నమోదైన ప్రతి సొసైటీకి 10లక్షల రూపాయలు నిర్వహణ మూలధనం ఇస్తాం. ముదిరాజ్‌లను బిసి ఏలో చేర్చుతాం. తెలంగాణ మత్స్యఅభివృద్ది బోర్డు గంగపుత్రుల కోసం ఏర్పాటు. గొల్లకురుములకు రెండవ విడుత గొర్రెలు వందరోజుల్లోనే పంపిణీ గౌడ్‌లకు గ్రామానికి ఐదెకరాలు భూమి ఇచ్చి తాటిచెట్లు పెంచడానికి చర్యలు చేపడుతాం.మద్యం దుకాణాలలో రిజర్వేషన్ 25శాతం పెంపు జనగామా జిల్లాకు సార్వాయిపాపన్న జిల్లాగా మార్పు. మున్నూరు కాపు కార్పొషన్ ఏర్పాటు చేసి సబ్సిడీతో రుణాలు పారిశ్రామిక ఉత్పత్తులు రిజర్వుచేస్తాం, పద్మశాలి 90 శాతం సిబ్సిడీతో లూమ్స్, విశ్వకర్మసబ్సిడికి ఆధునిక టూల్‌కిట్స్, మంగళికి భూమి కేటాయింపు దుకాణాలు ఏర్పాటుకు రజకులకు ఆధునిక దోబిఘాట్లు 10కోట్లతో ఏర్పాటు చేస్తామని తెలిపారు.



భారత్, అమెరికా 2+2 సమావేశం సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో భేటీ అయిన రక్షణమంత్రి రాజ్‌నాథ్, విదేశాంగ మంత్రి జైశంకర్, అమెరికా విదేశాంగమంత్రి బ్లింకెన్ తదితరులు

# అభ్యర్థిత్వాలు తారుమారు

>> దనగా వేములవాడ,సంగారెడ్డి స్థానాల్లో మార్పు చేసింది. మొదటగా జాబితాలో ప్రకటించిన వారిని పక్కన పెట్టి... కొత్తవారికి అవకాశం ఇచ్చింది. సంగారెడ్డి అభ్యర్థిగా జాబితాలో ప్రకటించిన దేశ్‌పాండేను పక్కన పెట్టి... పులిమామిడి రాజుకు బి-ఫారం ఇచ్చింది. దేశ్‌పాండే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఫోన్ చేసి తనకు అన్యాయం జరిగిందంటూ బోరున ఏడ్చారు. వేములవాడ అభ్యర్థిగా ప్రకటించిన తుల ఉమ స్థానంలో... మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు కుమారుడు వికాస్‌రావును బరిలో నిలిపింది. వేములవాడ అభ్యర్థిత్వానికి బిజెపి తరఫున తుల ఉమ పేరును ప్రకటించిన సమయంలో వికాస్‌రావు అనుచరులు హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఒక దశలో ఆత్మ హత్యకు పాల్పడ్డారు. చివరి వరకు అధిష్ఠానంపై వత్తిడి తేవడం ద్వారా వికాస్‌రావు చివరిక్షణంలో బిజెపి టికెట్ సాధించారు. తుల ఉమ అభ్యర్థి త్వాన్ని రద్దు చేస్తూ వికాస్‌రావుకు బిజెపి బిఫామ్‌ను అందజేసింది. దీంతో తుల ఉమ నామినేషన్ కేంద్రంవద్దే కన్నీరుపెట్టారు. బిసి మహిళలకు అన్యాయం చేస్తే బిసి సిఎం ఎలా అవుతారని ప్రశ్నించారు.

కాంగ్రెస్ సైతం తొలుత ప్రకటించిన అభ్యర్థులను కాకుండా చివరి నిమిషంలో కొత్తవారిని తెరపైకి తెచ్చింది. పటాన్‌చెరు నుంచి నీలం మధు పేరు ప్రకటించగా... మాజీ మంత్రి దామోదర రాజ నర్సింహ తీవ్రంగా వ్యతిరేకించడంతో కాటసాని చంద్రశేఖర్‌గౌడ్‌ను ఫైనల్ చేసింది. నారాయణఖేడ్ నుంచి మాజీ ఎమ్మెల్యే సురేశ్ షెట్కార్‌కు టికెట్‌ను ఖరారు చేసిన కాంగ్రెస్... చివరకు ఆయనను కాదని సంజీవ్‌రెడ్డికి ఇచ్చింది. అభ్యర్థిత్వం మార్పు నేపథ్యంలో సురేష్ షెట్కార్,సంజీవరెడ్డి మధ్య అగ్రనేతలు సయోధ్య కుదిర్చారు. దీంతో సంజీవ్ అభ్యర్థిత్వానికి సురేష్ అంగీకరించారు. సురేష్ షెట్కార్‌కు లోక్‌సభ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. సూర్యపేట నియోజకవర్గం నుంచి పటేల్ రమేశ్‌రెడ్డి టికెట్‌ఆశించగా... కాంగ్రెస్ అధిష్ఠానం అతని స్థానంలో రామిరెడ్డి దామోదర్ రెడ్డికి టికెట్ కేటాయించింది. దీంతో పటేల్ రమేశ్ రెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు కూడా కన్నీరు పెట్టుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నుంచి అద్దంకి దయాకర్ టికెట్ ఆశించగా... మందుల శ్యాముల్‌కు టికెట్ కేటాయించింది.

బిఆర్ఎస్‌లో అలంపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాంకు ఊహించని షాక్ తగిలింది. అబ్రహాంకు కాకుండా స్థానిక నేత విజేయుడికి... తాజాగా మంత్రి కెటిఆర్ బి-ఫారం అందించారు. అలంపూర్ అభ్యర్థిగా మొదటగా అబ్రహాం పేరును సిఎం కెసిఆర్ ప్రకటించినప్పటికీ బీఫారం పెండింగ్‌లో పెట్టారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి తన అనుచరుడిగా ఉన్న విజేయుడి పేరును బిఆర్ఎస్ పెద్దల ముందు పెట్టారు. ఈ విషయంలో మాజీ ఎంపి మంద జగన్నాథ్ అబ్రహాంకు మద్దతు ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. అధిష్ఠానం చివరికి వెంకట్రామిరెడ్డి ప్రతిపాదనకే మొగ్గు చూపి విజేయుడుకి బిఫారం అందజేయగా, నామినేషన్ దాఖలు చేశారు. ఇలా పలు పార్టీలలో పలువురు ఆశావహులకూ షాక్ తగిలింది. తమ పేర్లనే ప్రకటిస్తారంటూ ప్రచారాలు సైతం చేసుకున్న అభ్యర్థుల ఆశలు చివరకు అడియాశ లయ్యాయి.

## వారం - వర్జ్యం

తేది : 11-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
త్రయోదశి మ.1.58
చిత్త రా.1.46, వ.ఉ.8.41-10.23
దు.ఉ.6.09-6.55
శుభసమయం ఉ.7.40-8.10
స్వాతి కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఎదుటివారు చెప్పేది ఆసాంతం విని ప్రత్యుత్తరం ఇవ్వండి. వాహన యోగ సూచన.

**వృషభం :** నూతన వస్తు వస్త్రాలను కొనుగోలు చేస్తారు. సాంకేతిక రంగంలోని వారికి అనుకూలం.

**మిథునం :** నమ్మిన సిద్ధాంతాల కోసం కొన్ని త్యాగాలు చేయవలసి వస్తుంది. స్వల్ప ధనలాభ సూచన.

**కర్కాటకం :** అవసరాలకు అనుకూలమైనంత ధనాన్ని కలిగి ఉంటారు. ప్రచారాలలో పాల్గొంటారు.

**సింహం :** ఓర్పులేని వారి వలన కొంత ఇబ్బందులను ఎదుర్కొంటారు. సమన్యాయంతో వ్యవహరిస్తారు.

**కన్య :** చేతి వృత్తి పనివారికి, ప్రింటింగ్ స్టేషనరీ వ్యాపారస్తులకు సానుకూలంగా ఉంటుంది.

**తుల :** మీ శక్తి సామర్థ్యాలు గుర్తింపదగినవిగా ఉంటాయి. అసహనాన్ని కలిగి ఉంటారు.

**వృశ్చికం :** అన్యభాషలు నేర్చుకోవాలనుకునే మీ కోరిక నెరవేరే సూచనలు గోచరిస్తున్నాయి.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగాల పరంగా మీ ప్రతిభాపాటవాలు వెలుగుచూస్తాయి. ధనలాభం.

**మకరం :** అసహనాన్ని ఏమాత్రం దరిచేరనీయరు. స్వయం కృతాపారాధాలు చోటు చేసుకుంటాయి.

**కుంభం :** ఆర్థికపరమైన వ్యవహారాలు ఆశించిన స్థాయిలో ఉంటాయి. సభలలో పాల్గొంటారు.

**మీనం :** విదేశీయాన వ్యవహారాలలో ఏర్పడిన సాంకేతిక లోపాలు సద్దుమణుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నేడు లాసెట్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్

## 14 నుంచి 21 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వివిధ లా కోర్సుల్లో గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారు 700 సీట్లు అదనంగా వచ్చాయి. కొత్త కాలేజీలకు అనుమతులు ఇవ్వడంతోపాటు.. కొత్త కోర్సులను ప్రారంభించడం.. అదనంగా సీట్లు పెరగడంతో మొత్తంగా ఈ ఏడాది 700 వరకు సీట్లు పెరిగినట్టు అధికారులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన కౌన్సెలింగ్ నోటిఫికేషన్ నేడు(శనివారం) జారీ చేయనున్నారు. 3 సంవత్సరాల లా కోర్సుతోపాటు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సు లో చేరడం కోసం లాసెట్-2023ని.. పీజీ లా కోర్సుల్లో చేరడానికి పీజీ లాసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. నోటిఫికేషన్ వెలువడిన అనంతరం ఈ నెల 14 నుంచి 21 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 22న అర్హత కలిగిన వారి లిస్టును ప్రకటిస్తారు. 23, 24న వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 28న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన వారు ఈ నెల 29 నుంచి డిసెంబర్ 2 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. రాష్ట్రంలో మూడు సంవత్సరాల లా కోర్సులో 22 కాలేజీల్లో 4790 సీట్లు.. 5 సంవత్సరాల కోర్సులో 19 కాలేజీల్లో 2280 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక పీజీ లాసెట్‌లో రాష్ట్రంలో 17 కాలేజీల్లో 930 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# నామినేషన్ల హోరు.. పలుచోట్ల భారీగా ట్రాఫిక్‌జాం



**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి ఈ నెల 30వ తేదీన జరుగుతున్న ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు శుక్రవారం చివరిరోజు కావడంతో జంట నగరాలు, శివార్లలో గల 29 సెగ్మెంట్ల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద నామినేషన్లు దాఖలు చేసేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు ఇండిపెంట్ల వరకు తరలిరావడంతో భారీగా ట్రాఫిక్ జాంలు నెలకొన్నాయి. హైదరాబాద్‌లో 15, శివార్లలో 14 స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు ప్రధాన పార్టీలతో పాటు చిన్న పార్టీలు, ఇండిపెండెంట్లు ముహూర్తం చూసుకుని మరీ ర్యాలీలుగా రావడంతో ఆయా మార్గాలు వాహనాలతో పాటు అభ్యర్థుల వెంట వచ్చిన కార్యకర్తలతో క్రిక్కిరిసి పోయాయి. దీంతో వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్ జాంలలో ఇరుక్కుపోయారు.

గ్రేటర్ హైదరాబాద్ వాసులకు మరోసారి ట్రాఫిక్ కష్టాలు ఎదురయ్యాయి. అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు శుక్రవారం చివరిరోజు కావడంతో అన్ని రిటర్నింట్ అధికారుల కార్యాలయాల వద్ద సందడి నెలకొంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగిన నామినేషన్ల పర్వంలో అన్ని పార్టీల తరపున నామినేషన్లు దాఖలయ్యాయి. కొన్నిచోట్ల ఒక్కోటి, ఇంకొన్ని చోట్ల రెండు అంతకు మించి నామినేషన్లు దాఖలయ్యాయి. ఇదే సమయంలో ఇండిపెండెంట్ల హడావిడి కూడా ఎక్కువగానే కనిపించింది. నామినేషన్లు దాఖలు చేసే వారు పరిమిత సంఖ్యలో కార్యకర్తలతో మాత్రమే రావాలని ఎన్నికల సంఘం ముందుగానే చెప్పి నా దీనిని ఎవరూ పట్టించుకోలేదు. అన్ని పార్టీల నాయకులు వేల సంఖ్యలో కార్యకర్తలు, వందల సంఖ్యలో వాహనాలతో నినాదాలు, హంగామా చేస్తూ, బాణాసంచా కాలుస్తూ ర్యాలీగా తరలి రావడంతో రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలకు దారితీసిన మార్గాలలో గంటల తరబడి ట్రాఫిక్ జాం ఏర్పడింది.

అన్ని రిటర్నింగ్ అధికారు ల కార్యాలయాల వద్ద ఇలాంటి పరిస్థితే కనిపించింది. నామినేషన్ల ఘట్టం కావడంతో పోలీసులు కేవలం బందోబస్తుకే పరిమితమై ఇతర విషయాలను పట్టించుకోలేదు. దీంతో అనేక మార్గాలలో కిలోమీటర్ల దూరం వరకు ట్రాఫిక్ జాంలు ఏర్పడ్డాయి. కాగా నామినేషన్ల చివరిరోజు హంగామా గురించి తెలియని సాధారణ వాహనదారులు ఈ మార్గాలలో అనుకోకుండా వచ్చి ట్రాఫిక్ జాంలలో ఇరుక్కుపోయి ఇక్కట్లకు గురయ్యారు. అనేకచోట్ల సిట్టింగ్ ఎంఎల్‌లు తమతమ పార్టీల ప్రముఖులతో తరలిరావడం తో ట్రాఫిక్ జాంలు మరింత ఎక్కువయ్యాయి. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు చాలాచోట్ల ప్రధాన మార్గాలలోనే వుండడంతో ట్రాఫిక్ జాంల ప్రభావం వాటిపైనా పడింది. దీని పరవ్యవసానంగా జాతీయ రహదారులపైనా, వాటిని ఆనుకుని వున్న ప్రధాన మార్గాలపైనా పడింది. దీని కారణంగా జాతీయ రహదారులపైనా వాహనా లు చాలాసేపు వరకు బారులు తీరాయి. వీటిని చక్కదిద్దేందుకు ఆయా ప్రాంతాల పోలీసులు పడరాని పాట్లు పడ్డారు.

### రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద హంగామా

ఇదిలావుండగా నామినేషన్ల ఘట్టంలో భాగంగా ఆయా మార్గాలలో ఏర్పడ్డ ట్రాఫిక్ జాంలు ఒక ఎత్తయితే రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద హంగామా మ రో రకంగా వుందని చెప్పాలి. వందల సంఖ్యలో వాహనాలతో ర్యాలీగా వచ్చిన అభ్యర్థులు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల లోపలికి పోటీపడి మరీ వెళ్లేందుకు య త్నించిన సమయంలో పలుచోట్ల కొంతమేర ఉద్రిక్తత నెలకొంది.

రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలోకి అభ్యర్థులను మాత్రమే అనుమతించడంతో అనుచరులు కార్యాల యాల బయట పెద్ద ఎత్తున నినాదానాలతో రెచ్చిపోయారు. దీంతో అన్ని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు మధ్యాహ్నం మూడు గంటల వరకు హోరెత్తి పోయాయి . నామినేషన్ల ఘట్టం మూడు గంటలకు ముగిసినా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుంచి కార్యకర్తలు తరలివెళ్లేందుకు మరో అరగంట సమయం తీసుకుంది.

# రాష్ట్రంలో ప్రారంభమైన దీపావళి రద్దీ

## టిఎస్ఆర్టీసి 300 ప్రత్యేక బస్సులు

## జనసాధారణ్ పేరుతో ద.మ.రైల్వే ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త :** దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి ప్రయాణికులు స్వస్థలాలకు వెళుతున్నారు. దీపావళితో పాటు ఈ సారి పండుగకు రెండో శనివారం, ఆదివారం రెండు రోజులు కలసి రావడంతో ప్రజలు వేలాదిగా తమ సొంతూళ్లకు బయల్దేరి వెళుతున్నారు. ఈ ఏడాది దీపావళి రద్దీ అధికంగా ఉంటుందని భావించిన టీఎస్ఆర్టీసీ ప్రత్యేకంగా దాదాపు 300 ప్రత్యేక సర్వీసులను నడపాలని నిర్ణయించింది. ఈమేరకు శుక్రవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి పలు జిల్లాలకు ప్రత్యేక బస్సులు ప్రారంభమయ్యాయి. దీంతో ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీ పెరిగింది. కాగా, దసరా పండుగకు సైతం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడిపింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు 5625 ప్రత్యేక సర్వీసులను నడిపింది. మరోవైపు, దీపావళి, ఛత్ పండుగల సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని జనసాధారణ్ పేరుతో ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ద.మ.రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ బనారస్ మధ్య నాలుగు రైళ్లను నడుపుతున్నట్లు పేర్కొంది. సికింద్రాబాద్ నుంచి బయల్దేరే రైలు జనగాం, ఖాజీపేట, పెద్దపల్లి, రామగుండం, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, నాగ్‌పూర్, ఇటార్సి,పిపారియా, జబల్పూర్, కట్నీ, సాత్నా, మాణిక్‌పూర్, ప్రయాగ్‌రాజ్ స్టేషన్ల ద్వారా బనారస్ చేరుకుంటుంది. అలాగే, సికింద్రాబాద్ రాక్సోల్ మధ్య కూడా ప్రత్యేక రైలు నడుపనుంది. ఈ ప్రత్యేక రైలు బొల్లారం, మేడ్చల్, అకానాపేట్, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ముద్ఖేడ్, పూర్ణ, బాస్మత్, హింగోళి, వాసిం, అంకోలా, ఖాండ్వా, ఇటార్సీ, పిపారియా, జబల్పూర్, కాట్ని, సాత్నా, మాణికపూర్, ప్రయాగ్‌రాజ్, బౌక్సర్, ఆరా, పాటలీపుత్ర, హాజీపూర్, ముజఫర్పూర్, సీతామర్హి స్టేషన్లలో రెండు వైపులా ఆగుతుందని ద.మ.రైల్వే పేర్కొంది. రోడ్డు రవాణా మార్గంతో పోలిస్తే సుమారు 50 శాతం తక్కువ చార్జీలు ఉండటంతో పాటు పండుగ కోసం తిరుగు ప్రయాణినికి వారి స్వస్థలాలకు సులభంగా సరసమైన ప్రయాణాన్ని అందిస్తున్నట్లు ద.మ.రైల్వే పేర్కొంది.

# బహిరంగ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై ఆంక్షలు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** జంట నగరాలలో బహిరంగ ప్రదేశాలలో బాణా సంచా కాల్చడంపై ఆంక్షలు విధిస్తూ సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆంక్షలు ఈ నెల 12వ తేదీ నుంచి 15వ తేదీ అర్థరాత్రి వరకు అమల్లో వుంటాయి. అధిక శబ్దం వచ్చే టపాసులు రాత్రి ఎనిమిది గంటల నుంచి పది గంటల మధ్య కాల్చాలని, ప్రజలు ఎక్కువగా వుండే ప్రాంతాలలో పరిమితికి మించి శబ్దం వచ్చే టపాసులు కాల్చరాదని ఆయ న తెలిపారు. ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఇచ్ఛంపల్లి కేంద్రంగా గోదావరి కావేరి అనుసంధానం

## టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** గోదావరి ఎగువ రాష్ట్రాలు ఇచ్చంపల్లి కేంద్రంగా కావేరి నదితో అనుసంధానం చేసేందుకు చేసేందుకు ఎగువ రాష్ట్రాలు సమ్మతి తెలిపాయి. జాతీయ నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్ వెదిర శ్రీరామ్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ జలసౌధాలో సమావేశం జరిగింది. గోదావరి పరివాహక ప్రాంతాల రాష్ట్రాలు కావేరికి గోదావరి నది నీటిని తరలించేందుకు సుముఖతను వ్యక్తం చేశాయి. గోదావరి కావేరి నదుల అనుసంధానంకు హైదరాబాద్ గడ్డపై నుంచి ఒక కీలక అడుగుపడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు,కెరళ సహా భాగస్వామ్య రాష్ట్రాలు సమావేశంలో పాల్గొన్నాయి. గోదావరి నదిపై ఇచ్చంపల్లినుంచి నీటిని నాగార్జున సాగర్, సోమశిల,గ్రాండ్ అనికట్‌ద్వారా కావేరి నదికి తరలించే అంశంపైచర్చించారు. గత సమావేశంలో ఆయా రాష్ట్రాలు లేవనెత్తిన అభ్యంతరాలు అంశాలను టాస్క్‌ఫోర్స్ జాతీయ జల వనరుల అభివృద్ధి సంస్థ నివృత్తి చేసింది. ముసాయిదా ఒప్పొందంను అన్ని రాష్ట్రాలు సూత్రపాయంగా ఒప్పుకొన్నాయి. రానున్న 15,20రోజులలో మరింత ముందుకు వెళ్తామని వెదిర శ్రీరామ్ తెలిపారు. గోదావరిలో మిగులు జలాలను మాత్రమే ఇచ్ఛంపల్లి నుంచి తరలిస్తామని ఆయన తెలిపారు. బెడ్తీ-వార్ధ నదుల అనుసంధానం పై కూడా జాతీయ నీటి అభివృద్ధి సంస్థ సమావేశం నిర్వహించింది. నీటి కేటాయింపులు రాష్ట్రాల హక్కులను హరించకుండా చేస్తామని భూసేకరణలో పరిహారం కూడా న్యాయబద్ధంగా వుంటుందని తెలిపారు. సమ్మక్కసాగర్ కేంద్రంగా కూడా పరిశీలన చేసి చివరకు ఇచ్చంపల్లిలో బ్యారేజి కట్టి నాగార్జునసాగర్ తరలించి సోమశిల కావేరికి నీటి తరలించాలని అదే విధంగా ఛత్తీస్‌ఘడ్ కూడా ముందుగా జలాలు ఇచ్చాకే కావేరికి జలాలు తరలించాలని తెలంగాణప్రభుత్వ వాదనను పరిగణలోకి తీసుకున్నట్లుతెలిసింది. కేంద్రం సమగ్ర ప్రాజెక్టు నివేదిక ఒప్పందం సిద్ధం చేసింది. గోదావరి నఉంచి 147.93 టిఎంసిల నీటిని తరలించి మార్గమధ్యలో రాష్ట్రాలకు నీరు సరఫరాచేస్తుంది. దీని వల్ల 5.73 హెక్టార్లలో కొత్తగా సాగు దక్షిణభారతంతో పెరుగుతుంది. ఇది కాకుండా అదనంగా మరో సాగు విస్తీర్ణం బెడ్తీ-వార్ధ ప్రాజెక్టు మూలంగా కర్నాటకలో లక్షానాలుగువేల హెక్టార్లు కొత్తగా సాగులోకి వస్తుంది. మొత్తంగా 6.78 లక్షల హెక్టార్లు దక్షిణభారతంలో సాగుకుకొత్తగా నీరు వస్తుంది. ఇందులో 28.25టిఎంసిలు తాగునీటికి 31.04 టిఎంసిలు పరిశ్రమలకు అందిస్తారు. వీటి ఖర్చు ఆయా రాష్ట్రాలు భరించాలి.

# త్వరలో బిఆర్ఎస్ పార్టీని అంతమొందిస్తాం : ఈటల

**నర్సాపూర్, నవంబరు 10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలకు చేతలకు పొంతన లేకుండా మాట్లాడుతున్నాడని త్వరలో బిఆర్ఎస్ పార్టీని లంతమొందిస్తామని బిజెపి పార్టీ చేరికల కమిటీ చైర్మన్,హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ బిజెపి ఎమ్మెల్యేఅభ్యర్థి ఎర్రగొల్ల మురళీయాదవ్ నామినేషన్‌లో బాగంగా నర్సాపూర్ పట్టణంలో బిజెపి పార్టీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించగా ఈర్యాలీకి హుజూరా బాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్, బిజెపి జాతీయ నాయకులు, అల్‌ఇండియా ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కైలాస్‌రాంచందర్ లు హాజరయ్యారు ఈసందర్బంగా ఈటెల రాజెందర్ మాట్లాడుతూ మఖ్యమంత్రి కెసిఆర్ మాటలకు చేతలకు పొంతన లేదన్నారు. ఇప్పటి నుండి నీ ఆటలు చెల్లవని త్వరలో ఈఎన్నికల్లో ఓట్ల తో కెసిఆర్‌కు ప్రజలే తగిన బుద్ది చెబుతారని ఆయన మండి పడ్డారు. ఈమేరకు బిఆర్ఎస్ పార్టీని అంతమొందిం చడం జరుగుతుంద న్నారు. బిజెపి పార్టీ కి ఓట్లు లేవా దుబ్బాకలో ఎవరు ఓడి పోయారో అది రాహుల్ గాంధీ గమనించాలని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు మార్పు కోరుతున్నారని కమలం వైపే ప్రజలు చూస్తున్నారని అన్నారు.

# చంద్రబాబు కేసులపై సిబిఐ విచారణకు డిమాండ్

## సిబిఐకి అప్పగించటానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేకుంటే అఫిడవిట్ చేయాలని ఆదేశం

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్ష నేత చంద్రబాబుపై స్కిల్ స్కామ్ కేసుతో ఆయన ప్రమేయం ఉన్న పలు కేసులను సీబీఐకి అప్పగించాలని మాజీ ఎంపీ,న్యాయవాది ఉండవల్లి అరుణ్‌కుమార్ ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో తాము బాధ్యులుగా పేర్కొన్న పలువురికి నోటీసులు జారీ చేయడంలో తీవ్ర జాప్యం జరిగిందని ఉండవల్లి తరపు న్యాయవాది ఏపీ హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. నోటీసులు జారీ చేయడంలో జరిగిన ఆలస్యంపై విచారణ జరపాలని హైకోర్టు రిజిస్ట్రీని కోరింది. నోటీసులు ఆలస్యం కావడానికి బాధ్యులప చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ కేసు పరిధిలో ఉండవల్లి లేవనెత్తిన అనేకంశాలను చంద్రబాబు తరపు న్యాయవాదులు తీవ్ర అభ్యంతరకరంశాలుగా పేర్కొన్నారు. కేసు అసత్య అభియోగాలతో, ఆధారాలు లేకుండా నమోదు చేసినప్పుడు, ఇంకా సీబిఐ విచారణ ఏమిటని ప్రశ్నించారు. ఈ కేసుపై సమగ్ర విచారణ జరగాల్సి ందేనని ఉండవల్లి తరపు న్యాయవాదులు వాదించారు. ఈ కేసు ప్రభుత్వ వైఖరిని న్యాయస్థానం ప్రశ్నించింది. కేసును సీబిఐకి అప్పగించడానికి తమకు అభ్యంతరం లేదని ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ కోర్టుకు తెలిపారు. ఇదే విషయాన్ని అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# టిడిపి ఇన్‌చార్జిల నియామకం

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ పలు నియోజకవర్గాల్లోపార్టీ ఇన్‌చార్జిలను నియమించింది.. వివరాలిలా ఉన్నాయి.. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా సొంగా సంజయ్ వర్మ (విజయవాడ తూర్పు నియోజకవర్గం)ను నియమించటం జరిగిందని ఎపి టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటన విడుదల చేశారు.

# పొంగులేటి ఇంటిలో కీలక పత్రాలు స్వాధీనం?!

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసం నుంచి ఆదాయపన్ను శాఖ అధికారులు కీలకమై డాక్యుమెంట్లు తీసుకొని వెళ్ళినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గురువారం తెల్లవారు జాము నుంచి ఐటీ సోదాలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబందించిన 33 ప్రదేశాల్లో చెన్నై, బెంగుళూర్ వంటి మహానగరాలతో పాటు నారాయణపూర్ అనే కుగ్రామం వరకు అనేక వూళ్ళలో జరిగాయి. శుక్రవారం జూబ్లిహిల్స్‌లోని పొంగులేటి ఇంటిలో రెండు బృందాలు తనిఖీలు చేశారు. నివాసంలోని ఒక గదలో అధికారులు చాలా సేపు ఉన్నారు.

ఆఖరి ఆ గదిలో నుంచి మూడు బ్యాగులు బ్రీఫ్‌కేసు ప్రింటర్,కీలక డాక్యుమెంట్లు తమ వెంట ఐటి అధికారులు తీసుకెళ్ళినట్లు తెలిసింది. మరోవైపు బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లో రాఘవా ప్రైడ్ ఆఫీసులో ఐటి అధికారులు తనిఖీ చేశారు. జూబ్లిహిల్స్, బంజారాహిల్స్,సికిందరాబాద్, లాంకోహిల్స్, రాయదుర్గం, బషీర్‌బాగ్, ప్రాంతాలతో పాటు ఖమ్మం నగరం ఖమ్మం రూరల్ పాలేరు స్వగ్రామం కల్లూరు మండలంలోని నారాయణపురంలో సోదాలు రెండో రోజు కూడా జరిగాయి. అంతే కాకుండా బెంగుళూర్ చెన్నైయిలో కూడా చేశారు.

# అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఓటర్ల ఫోన్ నంబర్ల సేకరణలో అభ్యర్థులు

## ఇంటింటి ప్రచారం పేరుతో వివరాలు నమోదు

## కళాశాల విద్యార్థులకు ఆ బాధ్యత

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ...ఓటర్ల ఫోన్ నంబర్లను సేకరించే పనిలో పడ్డారు అభ్యర్థులు. ఓడిపోతామనే భయమో...లేక స్థానిక నేతలపై నమ్మకం లేకనో కాలేజీ విద్యార్థులకు తమ నియోజకవర్గం పరిధిలోని ఓటర్ల ఫోన్ నంబర్ల వివరాలను నమోదు చేసే బాధ్యతలను అప్పగిస్తున్నారు. ఈనెల 30న తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనుండగా, ప్రచార గడువు ఈనెల 28తో ముగియనుంది. ప్రచార గడువు ముగిసిన 48 గంటల తరువాత పోలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే ఎన్నికల నిబంధనల ప్రకారం... ప్రచార గడువు ముగిసిన తరువాత పోటీ చేస్తున్న అభ్య ర్థులు ప్రత్యక్షంగా ఓటర్లను కలవడానికి వీలు పడదు. దీంతో పాటు పోలింగ్ రోజు, ఆ ముందు రోజే అభ్యర్థుల ప్రచారానికి కీలకం. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకున్న అభ్య ర్థులు కాలేజీ విద్యార్థులకు ఓటర్ల ఫోన్ నంబర్లను సేకరించే బాధ్యతలను అప్పగించారు.

ఈ బాధ్యతను స్వీకరించిన విద్యార్థులు ప్రతీ ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు ? వారి ఫోన్ నంబర్లు ఏమిటి ? అనే వివరాలు సేకరిస్తున్నారు. తాము ఏ పార్టీ అభ్యర్థి పక్షాన ప్రచారానికి వచ్చామో ఆ పార్టీకి ఓటు వేయాలని కోరుతున్నారు. అలాగే, నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాడని స్పష్టం చేస్తున్నారు. ఒకవేళ ఆ అభ్యర్థి ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన పక్షంలో గత ఐదేళ్లలో ఆయన నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరిస్తున్నారు. అలాగే, ప్రత్యర్థి పార్టీని కూడా ఉదహరిస్తూ ఆ పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలిస్తే అభివృద్ధి ఉండదనీ, అందుకే తమ అభ్యర్థికే ఓటు వేయాలని కోరుతున్నారు. ఒకవేళ ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎవరైనా మీ అభ్యర్థికి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించినా, లేదా ఓటు వేయ డానికి ఇష్టం లేదని చెప్పినా వారిని ఎలాగోలా సమాధానపరుస్తూ అక్కడి నుంచి చల్లగా జారుకుం టున్నారు. మరోవైపు, కాలేజీల విద్యార్థులతో ఫోన్ నంబర్లు సేకరించి పోలింగ్‌కు ముందు ఓటర్లకు డబ్బులు నేరుగా పంపిణీ చేసే అవకాశం ఉందని కొందరు పేర్కొంటున్నారు. ప్రస్తుతం నగదు లావాదేవీలన్నీ ఫోన్ పే, గూగుల్ పే ద్వారానే జరు గుతున్నందున నేరుగా తమ నంబర్లకే నగదు ట్రా న్స్ ఫర్ చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. మొ త్తానికి ప్రధాన పార్టీల అభ్యర్థులు కాలేజీ విద్యా ర్థుల ద్వారా ఇంటింటి ప్రచారం పేరుతో ఫోన్ నం బర్లను సేకరించడంతో పాటు పోలింగ్‌కు ముం దు డబ్బుల పంపిణీకి సైతం ఇప్పటినుంచే ప్రయత్నాలు ప్రారంభించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

# చిన్నశేషునిపై సిరులతల్లి అభయం

## అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం



**తిరుపతి,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు శుక్రవారం రాత్రి ఐదుతలల చిన్నశేషుని వాహనంగా చేసుకుని అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకార్యలు ముగించుకున్న ఉత్సవమూర్తి పద్మావతిని విశేషాభరణాలం కృతుల్ని చేసి చిన్నశేషవాహనంపై అధిరోహిం పజేశారు. అమ్మవారు గజ, అశ్వ, కళాబృందాల నడుమ మంగళవాయిద్యాలతో ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తుల కర్పూర నీరాజనాలు అందుకున్నారు. భక్తులు పద్మావతి దేవీ నమోనమః అంటూ నామస్మరణలతో తిరుచానూరు మాఢవీధులు భక్తితో నిండిపోయాయి. ఈ వాహనసేవలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,భక్తులు పాల్గొన్నారు. తిరుచానూరు పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు జరిపించారు. అనంతరం నాలుగుమాఢవీధుల్లో తిరుచ్చి ఉత్సవంతో ధ్వజస్తంభంపైకి గరుత్మంతుని చిత్రం ఉన్న ధ్వజపటాన్ని ఆరోహణం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి పాల్గొన్నారు.

# జ్ఞానప్రసూనాంబకు బంగారు పుష్పాలతో అభిషేకం



**శ్రీకాళహస్తి,నవంబర్ 10 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయం కార్తీక మాసానికి ముస్తాబు చేస్తున్నారు.ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయాధికారి కెవి సాగర్‌బాబు వారి సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే గడిపారు. కార్తీక మాసం మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు.అంతేకాక ఈ నెల 13న ఉదయం 7గంటలకు ఆలయంలో సామూహిక కేదార గౌరీ వ్రతానికి వేయికాళ్ళ మండపాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఏర్పాట్లును ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు పర్యవేక్షిస్తున్నారు.

**అమ్మవారికి నిత్యోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది. ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారు పుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు ప్రచారం చేయలేదు.

పంజాబ్ నేషనల్ బ్యాంకు ...విశ్వాసానికి మరో పేరు! punjab national bank ...the name you can BANK upon!

(భారత ప్రభుత్వరంగ సంస్థ)

క్రెడిట్ డిపార్ట్‌మెంట్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్-500004. ఈ-మెయిల్: zohydcredit@pnb.co.in ఫోన్: 040-23235212, 24475158

**కార్పొరేట్ రుణగ్రహీతల డ్యూ డిలిజెన్స్ కోసం సి.ఎ./సి.ఎస్./ కాస్ట్ అకౌంటెంట్ యొక్క ఎంప్యానెల్‌మెంట్**

పంజాబ్ నేషనల్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్, కార్పొరేట్ రుణగ్రహీతల డ్యూ డిలిజెన్స్ కోసం సి.ఎ./సి.ఎస్./కాస్ట్ అకౌంటెంట్ ఎంపానెలింగ్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

పూర్తి వివరాలు మరియు దరఖాస్తు ఫారమ్‌ను బ్యాంక్ వెబ్‌సైట్ www.pnbindia.in (డౌన్‌లోడ్ ఫారమ్‌లు - థర్డ్ పార్టీ సంస్థల ఎంప్యానెల్‌మెంట్) నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు ఫారమ్‌లను సమర్పించడానికి చివరి తేదీ 28-11-2023 సాయంత్రం 5.00.

ఈ ప్రకటనకు సంబంధించి ఏదైనా సవరణ/వివరణ ఉన్నచో బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే తెలియజేయబడతాయి. భవిష్యత్ సవరణ/వివరణ కోసం తరచుగా ఈ వెబ్ సైట్ సందర్శించగలరు: https://www.pnbindia.in.

బ్యాంకర్లు/ఇంతకు ముందున్న యజమానుల నుండి సంతృప్తికరమైన సూచన నివేదికలు దరఖాస్తు ఫారమ్ మరియు సపోర్టింగ్ డాక్యుమెంట్‌లతో పాటు జతచేయబడతాయి.

సం/-, అసిస్టెంట్ జనరల్ మేనేజర్

వార్త

ఉపయోగపడని శాంతికంటే, ఉపయోగకరమైన సంఘర్షణ మేలు.

–గోర్కీ

# మాటల్లోనే వ్యవ'సాయం'

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటలేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దంపడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు,రైతుల సంక్షేమంకోసం మరెన్నో పథకాలు, కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పురావడం లేదు. ఎవరుఎన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకున్నా రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏవైనా దేశంలో రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. ఈ దుస్థితికి ఎంతోమంది, మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ పగబట్టి, పంతంబూని రైతులపై దెబ్బమీద దెబ్బ వేస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో వరదల బీభత్సాలతో అల్లాడిపోతుంటే మరికొన్ని చుక్కనీటి కోసం అర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అతివృష్టి, కుంభవృష్టిలతో వరుణదేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో సాగునీటి సంగతి దేవుడెరుగు తాగునీటికి కటకటలాడాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఈసారి దేశవ్యాప్తంగా ఐదువందల జిల్లాల్లోపైగా కరవు ఛాయలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వార్తలు అందుతున్నాయి. అయితే గత రెండు,మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు కొన్ని ప్రాంతాల రైతులకు ఊరట కల్పిస్తున్నాయి. మొత్తం మీద దేశవ్యాప్తంగా చూస్తే ఈసారి కరవు ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయరంగ నిపుణులే అంచనా వేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాల మీదనో బతకాలని దేశంలోని ఏ రైతూ కోరుకోవడం లేదు. కోరుకోరు కూడా. వారికి న్యాయబద్ధంగా కావాల్సింది, రావాల్సింది సకాలంలో అందిస్తే చాలు. ఆ బాధ్యతలను నిర్వహించడంలో పాలకులు విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఆ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు, వ్యవసాయరంగం కుదేలుకు కారణమవుతున్నాయి. ఈ విషయాన్ని విస్మరించి ఏదో చేస్తామని, ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పడం ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. విత్తేదగ్గర నుంచి విక్రయించే వరకు రైతులకు అన్ని కష్టాలే. ప్రతిస్థాయిలోనూ దళారుల దోపిడీకి గురవుతున్నారు. మొత్తం వ్యవసాయ రంగానికి మూలం విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర. అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో రైతులకు అందించే విషయంలోపాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చెప్తూనే ఉన్నా అవి మాటలకే పరిమితమవుతున్నాయి. నాసిరకం,నకిలీ విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. గత నెలలో ఈ నకిలీ విత్తనాల విషయంలో ఒక లేఖకు స్పందించి తెలంగాణ హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. విత్తనాల కోసం రైతులు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తున్నదని, వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదం టూ అందిన ఒక లేఖను రాష్ట్ర హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా తీసుకొని రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి, వ్యవసాయరంగ ముఖ్యకార్యదర్శి రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌తోపాటు మరికొందరు ఉన్నతాధికారులకు నోటీసులుఇచ్చింది. వాస్తవానికి నకిలీ,నాసిరకం విత్తనాల సమస్యలు రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకువచ్చే సమయంలో అవి నాసిరకమో, నకిలీవనో తేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. మళ్లీపెట్టుబడికి అప్పుతెచ్చేమార్గం లేక ఆత్మాభిమానం చంపుకొని అప్పుల వాళ్ల ముందు తలవంచుకోలేక అన్నదాతలు బలవన్మరణాలకు గురవుతున్నారు. ఒకరుకాదు ఇద్దరుకాదు. దేశవ్యాప్తంగా వేలాది మంది నేలతల్లిని నమ్ముకున్న హాలికులే అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదోఇప్పుడు ఈ ప్రభుత్వా లు వచ్చిన తర్వాత మొదలు కాలేదు. గత రెండు,మూడు దశాబ్దాలుగా జరుగుతూ వస్తున్నది. రానురాను పెరిగిపోతున్నది. వ్యవసాయాన్ని ఇంతగా సంక్షోభంలోకి నెడుతున్న నకిలీ విత్తనాలను నిర్మూలించేందుకు ఎంతోకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నా, కేసులుపెడుతున్నా అవి ఆగడంలేదు. చట్టంలోనే లోపం ఉంది. విత్తన చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. ఇక అన్నింటికంటే ముఖ్యమైంది, మూలమైంది గిట్టుబాటు ధర. వ్యవసాయ రంగంలో పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇక పెరిగిన డీజిల్ ధర వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. కూలీల రేట్లు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. గ్రామీణ ఉపాధి హామీపథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగాన్ని కోలుకోలేకుండా చేస్తున్నది. దీంతో సాగుచేస్తేనే నష్టం వస్తుందనే ఆలోచనతో కొందరు రైతులు వ్యవసాయానికి మంగళం పాడుతున్నారు. కాడి కింద పెడుతున్నారు. ఇది విస్తరిస్తే ఏమవుతుందో పాలక పెద్దలు ఒక్కసారి ఆలోచించాలి. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమేననే విషయాన్ని విస్మరించరాదు.

దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.



స్వామి వివేకానంద

మనిషి తన చిత్తంలోని ప్రవృత్తులను నియంత్రించుకొని, తన వశంలో ఉంచుకోవడమే యోగం.



పతంజలి

## ప్రజావాక్కు



### పర్యావరణహితంగా దీపావళి

దీపావళి దేశవ్యాప్తంగా ఆనందోత్సవాలతో జరుపుకునే వెలుగుల పండుగ. చెడుపై నుంచి సాధించిన విజయానికి ప్రత్యేకంగా ప్రజలు ఈ పండుగను జరుపుకుంటారు. ఈ రోజున ఆనందంతో ప్రతిఇంటా సాయంత్రంవేళ దీపాలు వెలిగించడం, బాణాసంచా కాల్చడంఆనవాయితీ. అయితే బాణాసంచా తయారీకి ఉపయోగించే ప్రమాదకర బేరియం, మెగ్నీషియం, సీసం, సోడియం తదితర రసాయనాల కారణంగా వీటిని కాల్చడం ద్వారా కాలుష్యం అధిక మోతాదులో విడుదలవుతుంది. ఈ పొగను పీల్చడం ద్వారా ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, రక్తపోటు, నాడీమండల సమస్యలు తలెత్తుతున్నాయి. సుప్రీంకోర్టు కూడా ప్రమాదకర రసాయనాలు కలిసిన బాణాసంచాపై నిషేధం విధించింది. ధ్వని, వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు దీపావళి పండుగను హరిత టపాసులతో జరుపుకోవాలి.

–చల్లా చంద్రశేఖర్‌రావు, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రవర్తనలో మార్పురావాలి

సమాజం చాలాత్వరగా మారిపోతుంది. మానవుల మనస్తత్వం కూడా మారిపోయి మనిషి జీవితం యాంత్రికం అయిపోయింది. విద్య ద్వారా సంస్కారాలు అబ్బి మనిషి సమాజానికి ఉపయోగపడతాడని చాలా మంది మేధావులు భావించారు. కానిచదువు స్వార్థాన్ని ఉపాధిని కోరుకుంటున్నాయి. ఏ చదువు చదివితే విదేశాలకు వెళ్లవచ్చు అని ప్రతివారు ఆలోచిస్తున్నారు. అన్యాయం జరిగితే ప్రశ్నించే 'ఆ నలుగురు' నేడు ఎక్కడా కనిపించరు. ఆనలుగురు స్వార్థపరులైపోయారు. కనుక మనిషిపై మనిషి నియంత్రణ లేదు. చదువు కేవలం ఉద్యోగం కోసమే. 'మేము మా కోసమే అనే ధోరణి మాత్రం రాబోవు తరాలకి చేటు తెస్తుంది. ఇది సమాజానికి ఎంతో నష్టం.

–వి. కనకమ్మ, విశాఖజిల్లా

### తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం

తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలకు జాతీయపార్టీలు, ప్రాంతీయ పార్టీలు కొన్ని మేనిఫెస్టోలను సిద్ధం చేశాయి. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం తమతమ రాజకీయ పార్టీలలో వారి సంక్షేమం కోసం, వారి జీవన విధానం కోసం ఆర్థిక, సామాజిక రాజకీయ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని, వారి జీవితాలను మెరుగుపరచాలని ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు కోరుకుంటున్నాడు.

–రాపాక రవీందర్, జనగాం

### రెడ్లు, కమ్మలు బిసిలే!

ఇటీవల కాలంలో మనదేశంలో కులాల కుమ్ములాటలు పెరిగిపోతున్నాయి. మన రెండు తెలుగు రాష్ట్రాల్లో అదే పరిస్థితి. ప్రాచీన కాలంలో మనదేశంలో వర్ణాలు నాలుగు మాత్రమే. బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్ర కులాలు. అప్పటి పరిస్థితుల్లో శూద్రకులాలపై అగ్రవర్ణాల వారికి సేవలు చేయడం. కాని వారి దాష్టీకం భరించలేక శూద్రకులాల నుంచి అగ్రవర్ణాల వారి ఆధిపత్యాన్నికి ఎదురు తిరిగిన కులాలు రెడ్లు, కమ్మలు. శూద్ర కులాలలో అనేక ఉపకులాలు ఉన్నాయి. ఆర్థికంగా ఎదిగిన బిసిలే రెడ్లు,కమ్మలు. ఈ రెండు కులాలు మన తెలుగు రాష్ట్రాల్లోనే ఉంటాయి. పూర్వకాలంలో గ్రామపెద్దను రెడ్డి అని పిలిచేవారు. కాలక్రమేణా అది కులంగా రూపాంతరం చెందింది. ఉత్తరప్రదేశ్‌లో యాదవులు అగ్రవర్ణాలవారు. మనరాష్ట్రంలో బిసిలు. అందువలన కులాల కుమ్ములాటలు వద్దు.

–సరికొండ రవిప్రకాశరాజు, సూర్యాపేట జిల్లా

### బస్ సౌకర్యం కల్పించాలి

మహబుబాబాద్ జిల్లా నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండల కేంద్ర పరిధిలో ఉన్న కోమటిపల్లి, చుట్టుపక్కల గిరిజన తండాలకు బస్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో ప్రతి పనికి కేసముద్రం, మహబూబాబాద్ లాంటి టౌన్‌లకు వెళ్లాలంటే ఏకైక రవాణా సాధనం ప్రైవేట్ ఆటోలే శరణ్యం. ఈ ఆటోలో ప్రయాణించడం అంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకోవడం. ఓవర్‌లోడ్ వల్ల చాలాసార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. కావున రవాణా శాఖ అధికారులు వెంటనే బస్ సౌకర్యం కల్పించాలి.

–ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### ప్రజా సమస్యలపై స్పందించాలి

ఎలక్ట్రానిక్ మీడియా రంగంకాని, ప్రింట్ మీడియా రంగం కాని దశాబ్దాల కాలంక్రితం నాటితోపోలిస్తే ప్రస్తుతం చాలా వేగవంతంగా సమాచారాన్ని సేకరించగలుగుతోంది. ఒక పాతిక సంవత్సరాలక్రితం సమాచార వ్యవస్థ విస్తరించడానికి టెక్నాలజీ అందుబాటులో లేక చాలా అవరోధాలు ఉండేవి. కానీ నేడు టెక్నాలజీ పెరిగి అన్నిరంగాలతోపాటు సోషల్‌మీడియా విస్తృతంగా వాడకం పెరిగాక క్షణాల్లో ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా వెంటనే మీడియాకు అందుతోంది. కానీ ప్రస్తుతం గ్రామాల్లోను, చిన్న పట్టణాల్లోనూ జరుగుతున్న కష్టనష్టాలు, రైతులు, మహిళలు, విద్యార్థులు,ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు వెలుగులోకి రావడం లేదని ప్రజల భావన.

–జి.వేణుగోపాల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నేరచరితులతో పెరుగుతున్న రాజకీయ కాలుష్యం!

**ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు సుదీర్ఘంగా ఆలోచించి మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. కొత్త చట్టాలు, సవరణలు అటుంచి ఉన్న చట్టాలను త్రికరణశుద్ధితో వేగవంతంగా దర్యాప్తులు జరిపి తీర్పులిస్తే ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలాగే కొనసాగితే నేరచరితులు విజృంభించి రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకుంటారు. ప్రజాస్వామ్యం అపహాస్యమై అరాచకం ప్రబలిపోతుంది.**

దామెర్ల సాయిబాబు

ఎన్నో సమస్యలు ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశప్రజలకు దిశ,దశ నిర్దేశించాల్సిన ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలుగా, రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న ప్రజాప్రతినిధుల సభల్లో నేరచరితులు ప్రవేశిస్తుండడం పట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ విషయంలో న్యాయస్థానాలు కూడా జోక్యంచేసుకొని కొన్ని సూచనల తోపాటు,ఆదేశాలు ఇచ్చాయి. కేసుల విచారణ దర్యాప్తులో జరుగుతున్న జాప్యం కొందరికివరంగా మారుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఎమ్మెల్యేలు,ఎంపిలు, ఎమ్మెల్సీలు లాంటి ప్రజాప్రతినిధులు నిందితులుగా ఉన్న క్రిమినల్ కేసుల్లో విచారణలను వేగవంతం చేసేందుకు సుప్రీంకోర్టు గురువారం అత్యంత కీలకమైనతీర్పు వెలువరించింది. సంవత్సరాల తరబడి పెండింగులో ఉంటున్న కేసులు భారత రాజకీయ ప్రజాస్వామ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నదని ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. వీటిసత్వర పరిష్కారానికి హైకోర్టుల్లో జిల్లాజడ్జిలు, ప్రత్యేక న్యాయస్థానాలకు గురువారం దేశఅత్యున్నత న్యాయస్థానం నిర్దిష్టమైన సూచనలు చేసింది. ముఖ్యంగా విచారణలో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు హైకోర్టుల్లో ప్రత్యేక ధర్మాసనాలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీచేసింది. ప్రజాప్రతినిధులపై కేసులు వేగవంతంగా విచారణ పూర్తిచేయాలని, శిక్షపడ్డ దోషులపై జీవితకాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు ఇస్తూ విచారణలో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించడంపై మార్గనిర్దేశాలు ఇచ్చింది. అయితే జీవితకాలం నిషేధం విధించాలన్న పిటిషనర్ విజ్ఞప్తి విచారణను పెండింగ్‌లో పెట్టింది. దేశంలో ఏళ్లతరబడి ప్రజాప్రతినిధు లపై ఉన్నకేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఎన్నికై ఐదేళ్లకాలం పూర్తయిన తర్వాతకూడా ఈకేసులు విచారణ జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా ఐదేళ్లకు పైబడి దాదాపు 2116 కేసులు విచారణలో ఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక మొత్తం దేశవ్యా ప్తంగా కేసులు 5,175పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నికల ఎన్నికలకు కేసులు పెరిగిపోతున్నాయి. నేరచరితుల విషయంలో దేశఅత్యున్నత న్యాయస్థానం కల్పించుకొని ఆదేశాలు ఇవ్వడం ఇది మొదటిసారి కాదు. నాలుగేళ్ల క్రితం కూడా సుప్రీంకోర్టు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కొన్ని మార్గదర్శకాలు సూచించింది. తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అభియోగాలు ఎదుర్కొంటున్న వారిని పోటీకి అనర్హులను చేసే విషయంలో పార్లమెంటే చట్టంచేయాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. భారతదేశంలో నేరమయ రాజకీయాల సమస్య ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటుచట్టం తెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీం వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హతవేటువేయాలని, ఇంట్రెస్టెడ్ ఫౌండేషన్ సంస్థ మరో రాజకీయ నాయకుడు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విచారిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం నాలుగేళ్లక్రితమే ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్తచట్టం కోసం భారత ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని ప్రజాస్వామ్యదేశంలో రాజ్యాంగబద్ధమైన పాలనలో జీవించాలన్నఆకాంక్షతో సమాజం ఎంతోఆశతో ఎదురుచూస్తున్నదని, ఐదుగురుసభ్యులతో కూడిన ధర్మాసనం ఆనాడే వ్యాఖ్యానించింది. అంతే కాదు రాజకీయాల్లో నేరమయం కావడం ప్రజాస్వామ్యవెన్నుల్లో వణుకుపుట్టిస్తుందని, రాజ్యాంగపరమైన ఆదేశాలను దెబ్బతీస్తుందని, చివరకు ప్రభుత్వ మూలాలపై కూడా దాడిచేస్తుందని నేరచరితులను రాజకీయాల్లో నిషేధించడం ద్వారా దీనికిఅడ్డుకట్ట వేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం అన్నింటికంటే గొప్ప శక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందంటూ ఈ విషయంలో చట్టం చేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలిపెట్టింది. ఈసందర్భంగా కొన్ని మార్గదర్శకాలను కూడా సుప్రీం జారీచేసింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాల్లో తమపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను పేర్కొనడమేకాక, ఎలక్ట్రానిక్ మీడియా, దినపత్రికల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచనలు ఇచ్చింది. ఈ నిబంధనలను కొంతమేరకు అమలు చేస్తున్నా శతకోటి దరిద్రాలకు

## ఒక్క మాట

అనంతకోటి ఉపాయాలన్నట్లు అవి విస్తృతంగా ప్రచారం కాకుండా కొందరు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందుకే ఈ నేరచరితులు రాజకీ యాల్లోకి ప్రవేశించడంతో పెద్దమార్పు కన్పించడం లేదు. అన్నిటికంటే ముఖ్యంగా కేసువిచారణలో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజాప్రతినిధులు పూర్తికాలం కొనసాగి, మళ్లీ ఎన్నికవుతున్నారు. న్యాయస్థానాలేకాదు ప్రజాస్వామ్యవాదులు, స్వచ్ఛందసంస్థలు ఏనాటి నుంచో నేరస్తులను రాజకీయాలకు దూరంగా ఉంచాలని ఎలుగెత్తిచాటుతూనే ఉన్నాయి. మనసులో ఎలావున్నా నేరచరితులపట్ల వ్యతిరేకత ఉన్నట్లు పార్టీల నేతలు కన్పిస్తున్నారు. కానీ ఆచరణకు వచ్చేసరికి త్రికరణశుద్ధిగా నేరచరితులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయకపోగా కొన్ని పార్టీలు రెడ్‌కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నాయి. అందుకే నేరచరితులు అవకాశాలను బట్టి పరిస్థితులకు అనుగుణంగా ఆయా పార్టీల్లో చేరి ప్రజాప్రతినిధులుగా ఎన్నికై మంత్రిపదవులు వెలగబెడుతున్న వారెందరో ఉన్నారు. దేశంలో ప్రస్తుతం సిట్టింగ్ ఎంపిల్లో నలభై శాతం వరకు క్రిమినల్ కేసులు నమోదైనట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) నేషనల్ ఎలక్షన్‌వాచ్ విశ్లేషించాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 763సిట్టింగ్ ఎంపిలు పోటీచేసే ముందు సమర్పించిన అఫిడవిట్‌లను విశ్లేషించడం,అందులో 300లకుపైగా సిట్టింగ్ ఎంపిలపై క్రిమినల్ కేసులున్నట్లు ఆసంస్థలు వెల్లడిం చాయి. అందులో 194మందిపై దాదాపు 25శాతం హత్య, హత్యాయత్నం,కిడ్నాప్,మహిళలపై నేరాలువంటి క్రిమినల్ కేసులు ఉన్నట్లు కూడా పేర్కొంది. ఈ రాష్ట్రమని, ఆ రాష్ట్రమని కాదు. అన్నిరాష్ట్రాల్లో హెచ్చుతగ్గులుగా క్రిమినల్ కేసులు తేటతెల్లమైనట్లు ఎడిఆర్ పేర్కొంది. వాస్తవంగా ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయా లకు నేరచరితులను దూరం చేయాలనే నినాదం చాలా కాలంగా వినిపిస్తూనే ఉన్నది. అయితే 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టడానికి ప్రజలు ఏమనుకుంటారోననే జంకు, భయం ఉండేది. కాలంతోపాటు పరిస్థితులు మారాయి. నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి దిగే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇది ఎంతో కాలంగా గౌరవప్రదంగా రాజకీయమే జీవనంగా సాగించేకొందరు నేతల మనోవేదనగా మారింది. అప్పుడప్పుడు ఆ వేదన కట్టలుతెంచుకొని బయటకువస్తున్నది. గతంలో నేరచరితులను దూరంగాపెట్టాలనే విషయం అప్పటిఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్నిరాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. కొన్ని స్వచ్ఛందసంస్థలు వివిధ పార్టీలకు చెందిన పలువురు నేరచరితుల పేర్లను కేసుల రికార్డులతోసహా బయటపెట్టాయి. కానీ ఆయాపార్టీల వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. గతంలో ఒకసారి ఈవిషయం ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికలప్రచారంలోపాల్గొంటూ నేరచరితులకు, సారా కాంట్రాక్టర్లకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించిందని బహిరంగంగానే ప్రకటించారు. ఆ తర్వాత ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారు కదా అలాంటివారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నించాడు. దానికి ఆయనవెంటనే స్పందిస్తూ 'ఏం చేయమంటావు బ్రదర్ వజ్రాన్నివజ్రంతోనే కోయాలి,దుష్టుడిని దుష్టుడితోనే కొట్టాలి' అని జవాబు ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులు అవునో కాదోకానీ తమ పార్టీతరపున పోటీచేసేవారిలో దుష్టులు ఉన్నారని తేల్చేశారు. ఇది అక్కడున్న ఆనాటి తెలుగుదేశం నేతలకు చాలా ఇబ్బంది కలిగించింది. వాస్తవంగా చూస్తే ఎన్టీఆర్ అన్నది నూటికి నూరుపాళ్లు నిజం. ఇలా ఒకరిని చూసి మరొకరు నేరచరితులను రంగంలోకి దింపుతున్నారు. విజయమే లక్ష్యంగా గెలుపుగుర్రాలను ఎన్నుకుంటున్నారు తప్ప వారి నేరచరిత గురించి పట్టించుకోవడం లేదు. ఏయేనేరాల్లో శిక్షపడిన వారు ఎంతకాలం పోటీకి అనర్హులో స్పష్టంగా నిబంధనలున్నాయి. ఇప్పుడు తాజాగా అభియోగదశ నుండే (చార్జ్‌షీట్)అనర్హతవేటు వేయాలనే అభ్యర్థనను కొందరు ప్రజాస్వామ్యవాదులు వాదన లేవనెత్తారు. పోలీసువ్యవస్థ ఎంతటి పతనఅవస్థకు చేరిందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అధికారంలో ఉన్నరాజకీయ నేతలను ఎదిరించి పనిచేయలేని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దురదృష్టపు పరిస్థితుల్లో అధికారంలో ఉన్నవారు తమ ప్రత్యర్థిపార్టీలకు చెందినవారిపై ఎప్పుడైనా, ఎలాగైనా కేసులు పెట్టించడం పెద్దకష్టం కాకపోవచ్చు. ఒకవేళ చార్జ్‌షీట్‌తోనే అనర్హతవేటుపడే పరిస్థితులువస్తే ఎన్నివేలమంది నేతలుముఖ్యంగా అధికారపార్టీకి వ్యతిరేకంగా ఉన్నవారు అనర్హులవుతారో వేరే చెప్పక్కర్లేదు. ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయ కోవిదులు సుదీర్ఘంగా ఆలోచించి మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరంఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. కొత్త చట్టాలు, సవరణలు అటుంచి ఉన్న చట్టాలను త్రికరణశుద్ధితో వేగవంతంగా దర్యాప్తులుజరిపి తీర్పులిస్తే ప్రజాస్వామ్యానికి ఎంతోమేలు జరుగుతుంది. ఇలాగే కొనసాగితే నేరచరితులు విజృంభించి రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకుంటారు. ప్రజాస్వామ్యం అపహాస్యమై అరాచకం ప్రబలిపోతుంది. ●

# ప్రజాసమస్యలను పరిష్కరించే నాయకులు రావాలి

మేకిరి దామోదర్

తెలంగాణ శాసనసభకు ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులంతా ఖరారు అయ్యారు. అన్ని పార్టీలు తమ జాబితాను వెల్లడించాయి. ఆ మేరకు అభ్యర్థులకు బి ఫారములు ఇచ్చింది. తమతమ స్థానాల్లో అభ్యర్థులు ప్రచార హోరును పెంచుతున్నారు. కీలకపోరు, ప్రచారహోరు ఊపందుకొని దూసుకుపోతున్నారు. ప్రజా పాలకులంటే? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నికల్లో ఓట్లద్వారా ఎన్నుకోగా పాలకులుగా అధికారపీఠాన్ని అధిష్టిస్తారు. పాలకుల్ని ప్రజలు మోస్తున్నా ప్రజలందరినీ వారు మోయాలి. ప్రజల కష్టాలను తొలగించి సంక్షేమ, సమ్మిళిత, సమసమాజాన్ని నిర్మిస్తూ పాలితుల రక్షణ బాధ్యతలు చేపట్టాలి. కన్నతండ్రి ఎలాబాధ్యతతో ఉంటాడో అలా ఉంటూ ప్రజల ప్రీతి పాత్రుడవ్వాలి. బిడ్డ ఏడుపు విని తల్లి ఎలా పరిగెడుతుందో అలా ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు నాయకుడు అలా పరుగెత్తాలి. అలాంటి వారే నిజమైన ప్రజాసేవకులు. లీడర్ అంటే వైబ్రేషన్ దండును ముందుండి నడిపించేవాడు. మంచికై పరితపించడం, ముక్కుసూటితనం నిజమైన నాయకుడి నైజం. జనాన్ని తన వెంట నడిపించుకునే నైపుణ్య శీలి. ఆత్మస్థైర్యాన్ని కొండంత నింపుకొని ప్రజాఅనుగ్రహాన్ని పొందుతూ అభద్రతా భావం లేనివాడే నాయకుడు. ఎంత చదువు ఉన్నా మిడిసిపడకుండా వినయంగా ఉండాలి. ఎన్ని అభివృద్ధి పనులు చేసినా ఓర్పుకలిగి ఉండాలి. ఎలాంటి స్వార్థం లేకుండా మంచి పనులు చేయాలి. ప్రజాపాలనంటే కల్లబొల్లి మాటలు చెప్పడం కాదు. పారదర్శకమైన ఆచరణే ఆ నాయకున్ని రక్షిస్తుంది. లేకుంటే ఎంతటి నాయకుడైనా ఓటర్ల మన్నను పొందనప్పుడు అగాదంలో పడిపోకతప్పదు. ఈ ప్రశ్న పాతదైనా నేటికీ ఎప్పటికీ ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. మన రాష్ట్రంలోఎన్నికల ప్రక్రియ పార్టీల బి ఫారములతో గుర్తింపుపొంది ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. తుఫాన్ వేగంతో మేనిఫెస్టోలో హామీల జోరు, ప్రచార హోరును చూస్తున్నారు. భరిస్తున్నారు ప్రజలు నాయకులు ఎసిబంగ్లాలు, అట్టహాసాలు, ఆర్భాటాలు వైభోగాలు వదిలిపెట్టి ప్రజల ఇళ్లముందు ఓట్లకోసమై వాలుతున్నారు. ఎవరి గొప్పలు వారు సభలు,సమావేశాల్లో,ర్యాలీలో ఊదరగొడుతున్నారు. ప్రత్యర్థుల బలహీనతలను ఓటరు మహాశయుల చెవులు పగిలేలా ఢంకా బజాయిస్తూ దండోరా వేస్తున్నారు. రాజకీయ పార్టీలు ఈ ఎన్నికల్లో వేస్తున్న ఎత్తులు, జిత్తులన్నీ ప్రజలను ప్రలోభపెట్టి అమలు కాని హామీలతో అధికారపక్షం అధికారాన్ని నిలుపుకోవడానికి ప్రతిపక్షం ఏదోలా అధికారాన్ని చేపట్టడానికి ప్రజలపై వల్లమాలిన ప్రేమ ఒలకబోస్తున్నారు. నేడు జరుగుతున్న ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో ఇలాంటి అవకతవకలు వల్ల రాత్రికి రాత్రే పార్టీలుమారడం చూస్తున్నాం. ఎన్నికల ప్రచారంలో రాజకీయపక్షాలకు దేశం, రాష్ట్రం మీద గాని ప్రజల మీదగాని ఏమాత్రమైనా గౌరవభావం, ప్రేమ,భక్తి ఉంటే ఏరులైపారుతున్న నల్లధనాన్ని, మద్యాన్ని, ఆల్‌ఫ్రీ హామీలను నిరోధించేందుకు రాజకీయాల్లో విలువల కోసం చేతులు కలపాలి. రాజకీయ పార్టీలన్నీ ధనవంతులనే ప్రజాప్రతినిధులుగా చేయాలనుకునే దౌర్భాగ్య సంస్కృతికి చరమగీతం పాడాలి. జాతీయ,ప్రాంతీయ, పార్టీలు ఆ దిశగా రాజకీయాల్లో నైతికవిలువలు పెంపొందేలా చిత్తశుద్ధిని ప్రదర్శించాలి. డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసే హీన సంస్కృతి క్షమించరాని నేరం. అన్ని పార్టీలు తరతమ భేదాలు లేకుండా యధేచ్ఛగా ఆ మహా అపరాదానికి ఒడిగడుతున్నాయి. ఇలా కాసుల మూటలతో జనాన్ని ప్రలోభపెట్టిపార్టీలు దండుకుంటున్న ఓట్లు దేశానికి తీవ్రంగాచేటుచేస్తున్నాయి. ప్రజాస్వామ్య పాలనలో అధికారం పొందడానికి ప్రజలకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలి. గెలిచే పదవిలోకి వచ్చాకమాట తప్పి, మడమ తిప్పుతున్నారు. పార్టీలు ఓట్లేసినప్రజలను అలా నిలువునాముంచివేస్తున్నాయి. అందుకే గతంలోనే ఎన్నికల సంఘం మీరు చేయగలిగేవే చెప్పండి. ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారు? ఎంత కాలం పూర్తిచేస్తారో మేనిఫెస్టోలో స్పష్టంగా వివరించండి అని హితబోధ చేసింది. వారి హితబోధలు పార్టీలకు రుచించడంలేదు. ఇలా ఆపద మొక్కులు మొక్కడంలో పార్టీలు పోటీపడుతున్నాయి. గడువులోగా హామీలను నెరవేర్చని పార్టీలు గద్దె దిగిపోయేలా మరో ప్రత్యేకచట్టాన్ని అమలులోకి తీసుకురావలసిఉంది. ●

# విద్యావాక్కు పరిరక్షణ అందరి బాధ్యత

ఎస్.రామకిష్టయ్య

ప్రతి సంవత్సరం నవంబరు 11న దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. దీన్నే రాష్ట్రీయ శిక్షా దివస్ అని కూడా పిలుస్తారు. దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చాక మనదేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ పని చేశారు. 1947 నుంచి 1958 వరకు తన బాధ్యతల్ని సమర్థంగా నిర్వహించారు. భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా కూడా ఆయన సేవలందించారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని 2008 నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. విద్యాహక్కు చట్టం హామీ ఇచ్చిన విధంగా పిల్లలను వాళ్ల వయసుకు తగిన తరగతిలో చేర్పించి విద్యనందించడము ఒక సవాలే. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగం మంది, ప్రణాళిక సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మానివేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55 శాతం, షెడ్యూల్డ్ తెగల్లో 63 శాతం దాకా ఉందని అంచనా. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు. సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేకపోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధి స్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపా ధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అంది స్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు. ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నట్లు వెల్లడైంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతి ఒక్కరూ అవసరమైన స్థాయిల్లో చదువు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించగలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోంది. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైనవారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశురాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణాచార్యులు, పరమహంసమొదలైన వారంతా పేరొందిన గురువులు.



విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ,అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతో మంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మనదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవీకాలం ముగియగానే చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞానసముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దగలగాలి. సమాజాలు మారొచ్చు. సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించవలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖస్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దుతు న్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించుకోవాలి. తమ జీవితకాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తినైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేయాలి. ఉపాధ్యాయ లోకం రిమోట్ లెర్నింగ్ అందించడానికి, వెనకబడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యాయులు కృషిపరంగా ఇది చాలా కీలక సమయం. ఉపాధ్యాయుడు తన బోధనాపద్ధతుల్ని పునః సమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమాస్తాలను తయారు చేసే విధంగా విద్యా లక్ష్యం ఉండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారిపోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణబద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి. ●

# ఉత్తర గాజాలో భీకరంగా భూతల పోరు

**ఖాన్ యూనిస్, నవంబరు 10:** భూతల పోరులో కీలక దశకు చేరుకున్నామని ప్రకటించిన ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలో తీవ్ర పోరు సాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఉత్తర గాజాలో తమ గ్రౌండ్ ఫోర్సెస్ అనేక మంది హమాస్ ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) వెల్లడించింది. ఇందులో ఆ ముఠాకు చెందిన నఖ్బా విభాగంలో కీలక కమాండర్లు కూడా హతమైనట్లు తెలిపింది. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన నరమేధంలో ఈ నఖ్బా దళాలు కీలకంగా పాల్గొన్నాయి. ఈ నేపథ్యంలో భూతల దాడుల్లో ఈ విభాగంపై ఐడిఎఫ్ నిఘా పెట్టింది. షిన్‌బెట్ సెక్యూరిటీ ఏజెన్సీ ఇచ్చిన నిఘా సమాచారంతో జబాలియా ప్రాంతంలో ఐడిఎఫ్ దళాలు భీకర దాడులు చేపట్టాయి. ఈ దాడుల్లో నఖ్బా కీలక కమాండర్లు అహ్మద్ మౌసా, అమర్ అల్హంది హతమైనట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. అక్టోబరు 7న ఇజ్రాయెల్ ఆర్మీ పోస్ట్, జికిమ్ బేస్‌పై దాడికి మౌసా నాయకత్వం వహించినట్లు ఐడిఎఫ్ తెలిపింది.


మరోవైపు, ఉత్తర గాజాలో చాలా దూరం చొచ్చుకొచ్చిన ఐడిఎఫ్ దళాలు.. అతిపెద్ద అల్ షిఫా ఆస్పత్రి సమీపంలోకి చేరుకున్నాయి. ఈ ఆస్పత్రి కింద.. హమాస్ ప్రధాన కమాండ్ సెంటర్ ఉందని, దానిని గుర్తించామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ప్రస్తుతం అక్కడ హమాస్ దళాలతో తీవ్రపోరు జరుగుతోందని తెలిపింది. ఈ పోరులో పలువురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు తెలిపింది. మరోవైపు, ఈ ఆస్పత్రిపై ఇజ్రాయెల్ జరిపిన బాంబు దాడిలో 13 మృతి చెందినట్లు గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది.

**యుద్ధం విస్తరణ అనివార్యమే: ఇరాన్**

ఇదిలా ఉండగా.. గాజాలో ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ మరోసారి తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల కారణంగా గాజాలో పౌరుల మరణాలు పెరుగుతున్నాయని, ఈ పరిస్థితులు చూస్తుంటే.. యుద్ధం మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం ఖాయంగానే కన్పిస్తోందని ఇరాన్ విదేశాంత మంత్రి హోస్సేన్ అమిరబ్దుల్లా హెచ్చరించారు. 'గాజాలో పౌరుల నివాసాలపై ఇజ్రాయెల్ తమ దాడులను నానాటికీ విస్తరిస్తోంది. అటు అమెరికా దౌత్య ప్రయత్నాలు చేస్తూనే.. తమ నౌకాదళాన్ని తూర్పు మధ్యధరా సముద్రంలో మోహరిస్తోంది. ఇవన్నీ చూస్తుంటే యుద్ధం మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం అనివార్యంగా కన్పిస్తోంది' అని ఇరాన్ మంత్రి వ్యాఖ్యానించారు.

## హమాస్ కీలక కమాండర్ల హతం : ఐడిఎఫ్





## కాల్పుల విరమణ అంటే హమాస్‌కు లొంగిపోవడమే

### ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

**జెరూసలేం, నవంబరు 10:** తమ దేశంపై ఉగ్రదాడికి పాల్పడిన హమాస్ సంస్థను అంతమొందించే లక్ష్యంతో గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. ఈ సమయంలో కాల్పుల విరమణ అంటే హమాస్‌కు లొంగిపోవడమే అవుతుందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. తమ సైనిక ఘర్షణకు ఎటువంటి టైంటేబుల్ లేదని అంతర్జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ వెల్లడించారు. అలాగే అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు, తనకూ మధ్య ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు. అయితే..యుద్ధంలో మానవతా విరామం ఇచ్చేందుకు ఆయన అనుకున్న దానికంటే ఆలస్యమైందన్నారు. మానవతా కారిడార్ల ద్వారా ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి, బందీల విడుదలకు ఉత్తర గాజాలో జరుపుతోన్న పోరుకు రోజూ నాలుగు గంటలు విరామం ఇవ్వడానికి ఇజ్రాయెల్ అంగీకరించింది. ఇదొక కీలక అడుగు అని శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కిర్బీ అభివర్ణించారు. అయితే కాల్పుల విరమణకు మాత్రం ఇజ్రాయెల్ ససేమిరా అంది. 'హమాస్‌తో కాల్పుల విరమణ అంటే లొంగిపోడమే. సైన్యం యుద్ధంలో దూసుకుపోతోందని భావిస్తున్నారు. ఈ యుద్ధానికి ఎంత సమయం పట్టినా.. మా పని కొనసాగిస్తాం. అలాగే ఘర్షణ విషయంలో ఎలాంటి టైమ్‌టేబుల్ లేదు' అని బెంజమిన్ వెల్లడించారు. అలాగే గాజాలో సుదీర్ఘకాలం ఉండే ప్రణాళిక ఏదీ తమ వద్ద లేదని చెప్పారు. 'మేం గాజాను పాలించాలని అనుకోవడవం లేదు. దానికి ఆక్రమించుకోవాలని అనుకోవట్లేదు. ఎవరినీ తరలించం. కానీ ఆ ప్రాంతానికి మెరుగైన భవి ష్యత్తు ఇవ్వాలని కోరుకుంటున్నాం. పేదరికంలో ఉన్న ఆ నగరాన్ని పునర్నిర్మించాలి. అక్కడ ప్రజా ప్రభుత్వం రావాలి' అని తన ఆలోచనను తెలి పారు. అలాగే హంతకులను అంతమొందించేందుకు సైన్యం సిద్ధంగా ఉండాలన్నారు. దానివల్ల హమాస్ వంటి సంస్థలు తిరిగి పుట్టు కురాకుండా నిరోధించడం వీలవుతుందని చెప్పారు. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ సృష్టించిన నరమేధంలో సుమారు 1400 మంది మృతిచెందారు. దానికి ప్రతీకారంగా గాజాపై జరుపు తోన్న దాడుల్లో ఇప్పటిదాకా 10,500 మంది పౌరులు మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.



## చెత్తకుప్పలో లభ్యమైన నకిలీ రూ.25కోట్లు

**బెంగళూరు,నవంబరు10:** ఓ చెత్తకుప్పలో లభ్యమైన రూ.25కోట్ల విలువైన అమెరికన్ కరెన్సీ నోట్లు నకిలేవని పోలీసులు వెల్లడించారు. కర్నాట రాజధాని బెంగళూరు శివారులో చెత్త ఎరుకునే వ్యక్తికి అక్కడి చెత్తకుప్పలో రూ.25కోట్ల విలువైన అమెరికన్ డాలర్లు లభ్యమైందన్న విషయం తెలిసిందే. వాటిని క్షణ్ణంగా పరిశీలించగా ఆ నోట్లు నకిలీవిగా తేలాయి. పోలీసులు ఈ విషయాన్ని వెల్లడించారు. వాటిని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బిఐకి పంపగా ఆనోట్లు ఫోటోకాపీ లేదా ప్రింట్ తీసినవిగా అధికారులు తెలిపారన్నారు. సల్మాన్ షేక్ అనే ఇటీవల బెంగళూరు శివారులో చెత్త ఏరుకుంటుండగా అమెరికన్ డాలర్లు కట్టలు 23 కనిపించాయి. అతడి యజమానికి సామాజిక కార్యకర్త ద్వారా ఈ వ్యవహారం బెంగళూరు పోలీసులవద్దకు చేరింది. ఈ మొత్తం 25కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. ఈ నోట్లపై కొన్ని రకాల రసాయనాలను పూసినట్లు గుర్తించారు. బ్లాక్ డాలర్ స్కామ్‌కు పాల్పడుతున్న ముఠాకి చెందిన వారు ఈ కరెన్సీ నోట్లను అక్కడ వదిలేసి వెళ్లిపోయి ఉంటారని అనుమానించారు. డబ్బుతోపాటు ఐరాస ముద్రతో కూడిన ఓ లేఖ కూడా షేక్‌కు లభించింది. దక్షిణ సూడాన్‌లోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు సాయం కోసం ఐరాస భద్రతామండలి ఆమోదంతో ఎకనామిక్‌ఫైనాన్షియల్ కమిటీ ప్రకటించి ప్రత్యేక నిధి అని రాసి ఉంది. ఈ క్రమంలోనే అవి నిజమైన డాలర్లేనా? నకిలీవా? అని గుర్తించేందుకు వాటిని ఆర్బీఐకు పంపగా చివరకు నకిలీవిగా తేలాయి. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



### కృత్రిమ వర్షానికి ముందే మోస్తరు వాన ..

## ఢిల్లీ వాసులకు కాలుష్యం నుంచి స్వల్పఊరట

**న్యూఢిల్లీ,నవంబరు10 :** అర్థరాత్రి కురిసిన వర్షంతో ఢిల్లీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఉదయం కాలుష్యం కాస్త తగ్గి గాలి నాణ్యత మెరుగుపడింది. తీవ్రవాయుకాలుష్యంతో అల్లాడిపోతున్న దేశ రాజధాని ఢిల్లీ వాసులకు శుక్రవారం కాస్త ఊరట లభించింది. గురువారం అర్థరాత్రి నుంచి కురిసిన ఓమోస్తరు వర్షంతో ఈ ఉదయం వాయు నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. నేడు కూడా వర్షం పడే అవకాశమున్నట్లు వాతావరణశాఖ అంచనావేయడంతో ఢిల్లీ ప్రజలకు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. పశ్చిమ గాలులు దిశవ వార్చుకోవడంతో వాయు భారతంలో కొన్ని చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో కూడా నిన్నఅర్థరాత్రి నుంచి మోస్తరు వర్షం కురిసింది. దీంతో శుక్రవారం ఉదయం 7గంటల ప్రాంతంలో ఢిల్లీ సగటు గాలి నాణ్యత సూచీ 408కి తగ్గింది. నిన్న సాయంత్రం ఇది 437గా నమోదైంది. శుక్ర, శనివారాల్లో కూడా ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో వర్షం కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దీంతో దీపావళి నాటికి ఢిల్లీలో వాయు కాలుష్యం మరింత తగ్గే అవకాశం ముందుందని ఐఎండీ పేర్కొంది. ఢిల్లీలో గత వారం రోజులుగా వాయునాణ్యత విపరీతంగా క్షీణించి ప్రమాదస్థాయికి పడిపోయింది. అంతటా విషపూరిత పొగమంచు కమ్మేసింది. ఈ నేపథ్యంలో కాలుష్యనియంత్రణకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం ఈ నెల 20నకృత్రిమ వర్షం కురిపించాలని యోచించింది. ఐఐటీ కాన్పూర్‌తో కలసి మేఘమథనం జరిపే అంశాన్ని కేంద్రం దృష్టికితీసుకెళ్లింది. ఈ లోగా వర్షం కురుస్తుండంతో కాస్త ఉపశమనం కల్పించింది. సరి-బేసితో రద్దీ తగ్గుతుంది. ఢిల్లీ వాయు కాలుష్యంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు కాలుష్యనివారణకు చర్యలు చేపట్టాలని పొరుగురాష్ట్రాలను ఆదేశించింది. దీనిపై ఆప్ సర్కారు న్యాయస్థానానికి అపడవిట్ దాఖలు చేసింది. సరి-బేసివిధానం వల్ల రహదారులపై రద్దీ తగ్గుతుందని ఢిల్లీ ప్రభుత్వం పేర్కొంది. దీని ద్వారా రవాణా పెరగడంతోపాటు 15శాతం ఇంధనం తగ్గుతుంది. రోడ్లపై వాయుకాలుష్యం నియంత్రణ ఉంటుంది అని కోర్టుకు తెలియజేసింది.

# సంకీర్ణ దళాలపై నాలుగుసార్లు దాడులు!



**సిరియా,నవంబరు 10 :** పశ్చిమాసియాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారుతోంది. తాజాగా అమెరికా, సంకీర్ణ దళాలపై దాడులు జరిగాయి. పశ్చిమాసియాలో ఉన్న అమెరికా దళాలపై బుధవారం సాయంత్రం నాలుగుసార్లు దాడులు జరిగాయి. సిరియాలోని ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ ఆయుధగారాన్ని అమెరికా పేల్చేసినప్పటి నుంచి ఈ దాడులు మొదలయ్యాయి. బుధవారం సాయంత్రం తూర్పు సిరియాలోని గ్రీన్ విలేజ్ వద్ద ఒమర్ చమరు క్షేత్రం సమీపంలోని అమెరికా సైనికులు గాయపడ్డారని పెంటగాన్ ప్రతినిధి సబ్రీనా సింగ్ గురువారం వెల్లడించారు. ఇక గురువారం ఇరాన్‌లోని ఆల్-అసద్ ఎయిర్ బేస్ వద్ద తమదళాలపై ఒక డ్రోన్ దాడికిదిగిందని చెప్పారు. అక్టోబర్ 17వ తేదీ నుంచి అమెరికా, సంకీర్ణ దళాలప ఇప్పటి వరకు మొత్తం 46సార్లు దాడులు జరిగాయి. వీటిలోలన మొత్తం 56 మంది సైనికులు గాయపడ్డారని సింగ్ వెల్లడించారు. ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ బలగాలపై అమెరికా బుధవారం రెండోసారి గగనతల దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో తొమ్మిది మంది మృతి చెందినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స చీఫ్‌రమీ అబ్దెల్ రెహమాన్ వెల్లడించారు. ఇరాక్, సిరియాలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ మదద్దతున్న సాయుధ బలగాలు గత కొన్ని రోజుల్లో12సార్లు దాడి చేశాయి. వాటి ప్రతీకారంగానే అమెరికా ఈ దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌లోని ఇలాట్ ప్రాంతంలో ఓ పాఠశాలపైశుక్రవారం డ్రోన్ దాడి చేసింది. దీనిని సిరియా నంఉచి ప్రయోగించినట్లు గుర్తించారు. దీంతో డ్రోన్ ప్రయోగించిన వారిపై తమ దళాలు ఎదురు దాడి చేసినట్లుఐడీఎఫ్ ఒక ప్రటటనలో వెల్లడించింది.

కాకపోతే ఈ ఘటన వెను ఎవరున్నారో మాత్రం వెల్లడించలేదు. వీటికి ఐడీఎఫ్ తీవ్రంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించింది. దాడి జరిగిన సమయంలో ఆ పాఠశాలలో 40 మంది విద్యార్థులున్నట్లు సమాచారం.



## బరితెగించిన పాక్ రేంజర్స్

**శ్రీనగర్,నవంబరు10:** కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ పాకిస్తాన్ రేంజర్స్ జరిపిన కాల్పుల్లో సరిహద్దు భద్రతాదళం (బీఎస్‌ఎఫ్) హెడ్ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబా జిల్లాలోని రామ్‌గఢ్‌సెక్టార్‌లో భారత్-పాక్ సరిహద్దువెంట గురువారం ఈ ఘటన జరిగింది. సరిహద్దు ఔట్‌పోస్టువద్ద ఉన్న 50ఏళ్ల లాల్ ఫామ్ కీమాపై కాల్పులు జరపడంతో రక్తమోడుతున్న ఆయనను వెంటనే స్థానిక ఆస్పత్రికి, మెరుగైన చికిత్సకోసం జమ్మూలోని జీఎంసీ ఆస్పత్రికి తరలించినా ప్రాణాలు దక్కలేదని ఆర్మీ అధికారులు వెల్లడించారు. పాక్‌రేంజర్ల కాల్పులకు ధీటుగా బీఎస్‌ఎఫ్ బలగాలు కాల్పులమోత మోగించాయి. సమీపంలోని జెర్డా గ్రామంపైనా పాక్ రేంజర్లు కాల్పులు జరపారని ఆర్మీ ఒక ప్రకటనలో పేర్కొంది.

# విద్యుత్ తీగలు తెగి 20 మంది భక్తులకు షాక్!

**బెంగళూరు, నవంబరు 10:** కర్ణాటకలోని హాసన్ జిల్లాలో ఉన్న ప్రఖ్యాత హాసనాంబ ఆలయం వద్ద తొక్కిసలాట చోటుచేసుకుంది. విద్యుత్ తీగ తెగిపడటంతో కొంతమంది భక్తులు కరెంట్ షాక్‌కు గురయ్యారు. దీంతో అక్కడే ఉన్న ఇతర భక్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురై పరుగులు పెట్టారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. హాసనాంబ ఆలయం ఏడాదిలో వారం రోజుల మాత్రమే తెరిచి ఉంటుంది. ఏటా దీపావళికి ఏడు రోజులు ముందు ఆలయాన్ని తెరుస్తారు. ఈ సందర్భంగా అక్కడ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఏటాలాగే ఈ యేడా కూడా ఆలయంలో నవంబర్ 2 నుంచి వార్షిక హాసనాంబ జాతర మహోత్సవం జరుగుతోంది. ఈ ఉత్సవం నవంబర్ 14తో ముగియనుంది. దీంతో రాష్ట్ర నలుమూలల నుంచి వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు. శుక్రవారం కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయ సందర్శనకు పోటెత్తారు. అమ్మవారి దర్శనం కోసం మధ్యాహ్నం క్యూలో నిల్చున్న సమయంలో విద్యుత్‌తీగ తెగి పడటంతో 20 మంది భక్తులు కరెంట్ షాక్‌కు గురయ్యారు. దీంతో భయాందోళనకు గురైన భక్తులు క్యూ నుంచి బయటకు వచ్చేందుకు పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాటచోటుచేసుకుంది. ఈ ఘటనలో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన ఆలయ నిర్వాహకులు స్థానిక పోలీసులు క్షతగాత్రులను చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వారికి ఎలాంటి ప్రాణాపాయంలేదని హాసన్ ఎస్పీ మహ్మద్ సుజిత తెలిపారు. ఈ హాసనాంబ ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. సంవత్సరం పొడవునా ఈ ఆలయం తెరిచి ఉండదు. యేడాదిలో వారంరోజులు మాత్రమే ఆలయం భక్తులకు అందుబాటులో ఉంటుంది. దీపావళికి ఏడు రోజుల ముందు ఈ దేవాలయం తలుపులను తీస్తారు. దీపావళి రోజున ఆలయాన్ని మూసివేస్తారు. ఆ సమయంలో అమ్మవారిని ఉదయం 7గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సందర్శించుకోవచ్చు. ఆలయాన్ని మూసే ముందు నెయ్యితో దీపం వెలిగిస్తారు. రెండు బస్తాల బియ్యం, నీరు పెట్టి ఆలయ తలుపుల్ని వేసేస్తారు. ఆ నెయ్యి దీపం తిరిగి ఆలయ తలుపులు తెరిచే వరకు వెలుగుతూనే ఉంటుందట. పువ్వుల కూడా వాడిపోవని, దేవత ముందు పెట్టిన రెండు బస్తాల అన్నం కూడా వేడిగానే ఉంటుందని స్థానికులు చెబుతారు. అది కూడా తినడానికి అనుకూలంగానే ఉంటుందని, ఆలయ తలుపులు తెరిచిన తర్వాత ఆ అన్నాన్ని భక్తులు ప్రసాదంగా తీసుకుంటారని చెబుతారు.

### కర్ణాటకలోని హాసనాంబ ఆలయంలో తొక్కిసలాట



## ప్రపంచంలోనే మొట్టమొదటి చికన్‌గున్యా టీకాకు అమెరికా అనుమతి!



**న్యూఢిల్లీ, నవంబరు 10:** ప్రపంచంలోనే మొట్టమొదటి సారి చికున్‌గన్యా జ్వరాల నివారణకు తయారు చేసిన టీకాకు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదముద్ర వేసింది. దోమల కారణంగా వ్యాపించే ఈ వ్యాధితో జ్వరం, తీవ్రమైన కీళ్ల నొప్పులు వస్తాయి. శిశువులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. ఇటీవల కాలంలో దీని వ్యాప్తి కూడా తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో టీకాకు ఎఫ్‌డిఎ అనుమతులు రావడంతో ప్రపంచ వ్యాప్తంగా దీనిని విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. ఈ వ్యాక్సిన్‌కు ఇక్స్‌చిక్ అనే పేరు పెట్టారు. ఐరోపా కంపెనీ వాల్నెవా దీనిని తయారు చేసింది. దీనిని 18 ఏళ్లు ఆ పై వయసు వారు తీసుకోవాలి. సింగిల్ షాట్ అవసరమవుతుంది. ముఖ్యంగా ఈ గ్రూపు వయస్సు వారే గన్యా జ్వరాలకు గురవుతుంటారు. గన్యా తీవ్రమైన దీర్ఘకాల ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. ముఖ్యంగా పెద్దలు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారిలో ఇది ఎక్కువ సమస్యలు సృష్టిస్తుంది అని ఎఫ్‌డిఎ సీనియర్ అధికారి పీటర్ మార్క్స్ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాధి చికిత్సకు ఖచ్చితమైన ఔషధాలు లేవు. ముఖ్యంగా తేమ వాతావరణం ఎక్కువగా ఉండే దక్షిణ అమెరికా, ఆఫ్రికా, దక్షిణా సియా దేశాల్లో గన్యా జ్వరాల వ్యాప్తి తీవ్రంగా ఉంది. ఈ ప్రాంతంలో వైరస్ వ్యాప్తి ఆధారంగా అంతం చేయలేని వ్యాధిగా మారింది. గత 15 ఏళ్లలో ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధి 50 లక్షల మందికి సోకి ఉంటుందని అంచనా. ముఖ్యంగా దురదలు, తల, కండరాల నొప్పులు, కొందరికి కీళ్ల నొప్పులు తీవ్రంగావస్తాయి. కీళ్లనొప్పులు తగ్గేందుకు నెలల నుంచి సంవత్సరాలు పట్టవచ్చని అమెరికా ఎఫ్‌డిఎ వెబ్‌సైట్ చెబుతోంది. రోగి సాధ్యమైనంత విశ్రాంతి నివ్వడం, ద్రవాలు ఎక్కించడం, ఒళ్లునొప్పులు, జ్వరానికి మందులు వాడతారు.

## కేజ్రీవాల్‌పై కాషాయ పాలకుల భారీ కుట్ర: ఆప్ నేత సంజయ్ సింగ్



**న్యూఢిల్లీ, నవంబరు 10:** ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను మద్యం కుంభకోణంలో ఇరికించేందుకు భారీ కుట్రకు కాషాయ పాలకులు తెరలేపారని ప్రస్తుతం జైలులో ఉన్న ఆప్ నేత సంజయ్ సింగ్ ఆరోపించారు. ఎక్సైజ్ పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్‌సింగ్‌ను ఢిల్లీలోని రోజ్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ వీడియోను ఆప్ ట్విట్టర్‌లో షేర్ చేసింది. కేజ్రీవాల్‌ను ఇరికించేందుకు భారీ కుట్ర జరుగుతోంది. ఆయనను అరెస్ట్ చేయడమే కాదు కాషాయ పాలకులు ఆయనకు హాని తలపెట్టేందుకు పెద్ద స్కెచ్ వేస్తున్నారని సింగ్ ఈ వీడియోలో పేర్కొన్నారు. మద్యం స్కామ్‌కు సంబంధించి గత నెలలో ఇడి సంజయ్‌సింగ్‌ను ఆయన నివాసంలో సుదీర్ఘంగా ప్రశ్నించిన అనంతరం అదుపులోకి తీసుకుంది.

లిక్కర్ స్కామ్‌కు సంబంధించి మనీల్యాండరింగ్ కేసులో ప్రశ్నించేందుకు ఇడి కేజ్రీవాల్‌కు ఇటీవల సమన్లు జారీ చేసిన నేపథ్యంలో సంజయ్‌సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బిజెపి కన్నుసన్నల్లోనే ఇడి తనకు సమన్లు జారీ చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. కాగా ఇదే కేసులో అరవింద్ కేజ్రీవాల్ సహచరులు మనీష్‌సిసోడియా, సంజయ్‌సింగ్‌లు ఇడి కస్టడీలో ఉన్నారు.



## పూరీ ఆలయంలో తొక్కిసలాట, 10 మంది భక్తులకు గాయాలు

**భువనేశ్వర్, నవంబరు 10:** ఒడిశాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పూరీజగన్నాథ ఆలయంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో సుమారు 10 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పూరీ శ్రీమందిర్‌లో మంగళ హారతి సందర్భంగా ఈ తొక్కసలాట చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఒడిశాలో గత పౌర్ణమినుంచి కార్తీక మాసం ప్రారంభమయింది. ఈ నేపథ్యంలో కార్తీకమాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని నేడు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయ సందర్శనకు వెళ్లారు. ఈ క్రమంలో ఉదయం ఆలయంలో మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనానికి అనుమతించారు. దీంతో ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో భక్తులుఆలయంలోకి నెట్టుకుంటూ వెళ్లడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో సుమారు 10మంది భక్తులకు తీవ్రగాయాలయ్యాయి. వారందరినీ పూరీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## రాజస్థాన్‌లో అతి చిన్న పోలింగ్ బూత్

### ఒకే కుటుంబంలో 35 మంది ఓటర్లు




**జైపూర్, నవంబరు 10:** రాజస్థాన్‌లో అతి చిన్న పోలింగ్ బూత్‌ను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఒకే కుటుంబానికి చెందిన 35మంది ఉన్న ఆ మారుమూల గ్రామంలో ఈ మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పాకిస్థాన్, భారత్ సరి హద్దు ప్రాంతమైన బార్మర్ జిల్లాలోని బాద్మేర్ కాపార్‌లో ఒకే ఒక కుటుంబం నివసిస్తున్నది. 35మంది కుటుంబసభ్యులే ఆగ్రామ జనాభా. వీరిలో 18 మంది పురుషులు కాగా 17 మంది మహిళలు. ప్రతి ఎన్నికలపుడు ఓటు వేసేందుకు సుమారు 20 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది. దీంతో కేవలం మగవారు మాత్రమే అతి కష్టంమీద కాలినడకన లేదా ఒంటెలపై ఆ పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేసేవారు. మహిళలు, వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేవారు కాదు. కాగా, ఈసారి బాద్మేర్ కాపార్ గ్రామస్తుల కష్టాలు తీరనున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన 35 మంది ఓటర్ల కోసం ఈ గ్రామంలో ప్రత్యేకంగా పోలింగ్ బూత్‌ను ఇసి ఏర్పాటు చేసింది. దీంతో గ్రామంలోని 35 మందితో కూడిన ఒకే ఒక కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. ఈసారి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మగవారితో పాటు మహిళలు, వృద్ధులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# స్వార్థ ప్రయోజనాలకే జనాన్ని రెచ్చగొట్టిన కెసిఆర్

## గాంధీ కుటుంబంపై అసత్యప్రచారం

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి



శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** చంద్రబాబునాయుడు తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి పదవి ఇవ్వకపోవడంతో తెలంగాణ సెంటిమెంట్‌తో పార్టీ పెట్టుకున్న దిక్కుమాలిన చరిత్ర కెసిఆర్‌ది అని కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ దొంగనాటకాలు ప్రజలు నమ్మరు అని అన్నారు. తెలంగాణ చరిత్ర వక్రీకరణ చేస్తూ కెసిఆర్ చెప్పుతున్న అబద్ధాలను నమ్మడానికి తెలంగాణ ప్రజలు అవివేకులు కాదు అని ధీమా వ్యక్తం చేశారు. 2004లో తెలంగాణ సెంటిమెంట్‌ను బలపరచడానికి టిఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకొంటే 26 సీట్లు గెలిచావు తెలంగాణ వాదాన్ని బలపరచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో టిఆర్‌ఎస్‌ను కలుపుకున్నాం అని చరిత్రను కొదండరెడ్డి గుర్తు చేసుకున్నారు. కెసిఆర్ స్వార్థ ప్రయోజనాల కోసం తెలుగు దేశం ప్రభుత్వం నుంచివైదొలిగి ఉద్యమం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి తెలంగాణలో విద్యార్థులు అమరులవడానికి కారణమైనావు. ఇపుడు 10ఏళ్ళు అధికారంలో ఉండి తెలంగాణకి ఏమీ చేయలేక తిరిగి చరిత్రను వక్రీకరణ చేసూనత కాంగ్రెస్‌పైనా గాంధీకుటుంబం పైన అబద్ధం ప్రచారం చేస్తున్నాడని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి కెసిఆర్ చరిత్ర తెలియనిదికాదు. అక్రమాలకు పాల్పడితే యూత్ కాంగ్రెస్‌నుంచి సస్పండ్ చేసేందుకు ప్రయత్నిస్తుంటే పార్టీ మారి టిడిపిలో చేరి నువ్వు కాంగ్రెస్ గురించి అవ కాకులు చెవాకులు మాట్లాడితే ఊరుకోం. తెలంగాణలో కెసిఆర్ బిఆర్‌ఎస్ బల హీనపడడంతో కాంగ్రెస్‌పై అసత్య ప్రచారంచేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై కెసిఆర్ మాట్లాడే ముందు ఆయన చరిత్ర తెలుసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ హితవు చెప్పారు. రేవంత్‌రెడ్డిపై అబద్ధపు ప్రచారం చేస్తే ఊరుకోం. తాండూర్ ఇబ్రహీం పట్నంలో కాంగ్రెస్ కార్యకర్తలపై బిఆర్‌ఎస్ నేతలు దాడు చేస్తున్నా పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించారని బిఆర్‌ఎస్ ఏజంట్లుగా పోలీసులు ఉంటున్నారని ఆరోపించారు. పోలీసులు ఒక పార్టీవైపు ఉండటం చట్ట వ్యతిరేకం. నామినేషన్ సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలపై బిఆర్‌ఎస్ చేసిన దౌర్జన్యాలపై ఇసికి ఫిర్యాదు చేస్తాం.

# రాక్రేజీ.. సిఎం గోల ఆపమని చెప్పండి

## బిసి డిక్లరేషన్ సభలో హన్మంతరావు వివాదాస్పద వ్యాఖ్య

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా కామారెడ్డిలో శుక్రవారం జరిగిన బిసి డిక్లరేషన్ బహిరంగసభలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి హనుమంతరావు మాట్లాడుతూ 'రాక్రేజీ.. ముందు ఈ సిఎం గోల ఆపమని చెప్పండి' అని వివాదాస్పద వ్యాఖ చేశారు. హన్మంతరావు ఆసక్తికరంగా మాట్లాడుతూ 'కాంగ్రెస్‌లో ఎవరికివారు నేనే సిఎం అంటున్నారు. కాంగ్రెస్ నేతలు నేనే సిఎం అనడం మానేయాలి. రాక్రేజీ నేతలందరికి ఈ సిఎం గోల ఆపమని చెప్పండి. కాంగ్రెస్‌లో సిఎంను అధిష్ఠానం నిర్ణయిస్తుంది. నాకు కూడా గతంలో సిఎం అవకాశం వచ్చి పోయింది. ముందు ఎన్నికల్లో గెలవండి తర్వాత సింఎం పంచాయతీ తేల్చుకుందాం' అని పార్టీ నేతలకు విహెచ్ చురకలంటించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని విహెచ్ ధీమా వ్యక్తం చేశారు.

### కెసిఆర్ పాలన చూసి గుండెలు మండుతున్నాయి : ప్రొఫెసర్ కోదండరామ్‌రెడ్డి

కెసిఆర్ నిరంకుశ పాలన చూసి గుండెలు మండుతున్నాయ్ అని ప్రొఫెసర్ కోదండరామ్‌రెడ్డి ఆవేదన చెందారు. కాళేశ్వరం ద్వారా జేబులు నింపు కున్నారు. మీ దృష్టి ఇసుక దందాలు, కాంట్రాక్టులమీద ఉంది కానీ ప్రజా సంక్షేమం మీదలేదు. సర్కారు నడిపే పద్ధతి ఇదికాదని అన్నారు. తెలంగాణ ప్రజల తరపున న్యాయం చెప్పే అవకాశం కామారెడ్డి ప్రజలకు దక్కిందని, మేడిగడ్డ కూలినట్లు కెసిఆర్ సర్కార్‌ను కూల్చాలని ఆయన అన్నారు.

# ప్రజలను పాలకులను చేయడమే లక్ష్యం

## సిర్పూర్‌లో నామినేషన్ దాఖలు చేసిన ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

### మొత్తం 119 స్థానాలకు పోటీచేసిన బిఎస్‌పి

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలను పాలకులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బీఎస్‌పీ నుంచి రాష్ట్రంలోని 119 స్థానాలకు పోటీ చేయనున్నారు. శుక్రవారం ఉదయం 20 మందితో 5వ లిస్టును బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. అనంతరం మరికొద్ది సేపటికి పెండింగ్‌లో ఉన్న పటాన్‌చెర్వు అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్‌ను ప్రకటించడంతో మొత్తం 119 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్టు అయింది. శుక్రవారం సిర్పూర్ నియోజకవర్గం నుంచి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన జీవితంలో తొలి నామినేషన్ తొలి నియోజకవర్గమైన సిర్పూర్‌లో దాఖలు చేసినట్టు తెలిపారు. సిర్పూర్ గడ్డపై ఆంధ్ర వలస పాలన దోపిడీ పాలన పోవాలంటే భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఫలితాల్లో కూడా సిర్పూర్ నుండి బీఎస్‌పీని మొదటి స్థానంలో నిలపాలని ప్రజలను కోరారు. తనను సిర్పూర్ ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే పాలనలో ప్రజలను భాగస్వామ్యం చేస్తామన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటానని.. బంగ్లాలు, గడీల పాలన ఉండదన్నారు. సిర్పూర్ యువతకు ఉద్యోగాల కల్పనకు జరిగే యుద్ధమే ఈ ఎన్నిక అని ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. ప్రస్తుత ఎమ్మెల్యే మూడుసార్లు ఎన్నికైనా నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు.

# నామినేషన్ల చివరి రోజు చిత్రవిచిత్రాలు

## బరి నుంచి తప్పకున్న పలువురు సీనియర్లు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల చివరి రోజు చిత్రవిచిత్రాలు జరిగాయి. ఈ చిత్ర విచిత్రాలన్నీ కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీల్లోనే చోటుచేసుకోవడం విశేషం. టికెట్లు ప్రకటించిన పలువురు అభ్యర్థులకు బి ఫామ్‌లు దక్కలేదు. టిక్కెట్టు దక్కినప్పటికి మరికొందరు అభ్యర్థులు బరిలో నుంచి తప్పు కున్నారు. సొంత పార్టీ టిక్కెట్టు దక్కని వారు అప్పటికప్పుడు ఇతర పార్టీల నుంచి బి ఫామ్‌లు తీసుకొని పోటీలో నిలబడటం ఇంకో విశేషం. టిక్కెట్లు దక్కుతాయనే భరోసా ఉన్నప్పటికీ రాకపోవడంతో పలువురు అభ్యర్థులు కంటతడిపెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేత పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు జి.చిన్నారెడ్డికి టికెట్ ప్రకటించి తూడి మేఘారెడ్డికి బీ ఫాం అందజేశారు. అలాగే, వనపర్తి బీజేపీ టికెట్ ఆర్టీసీ నేత అశ్వత్థామ రెడ్డికి ప్రకటించారు. కానీ చివరి క్షణంలో ఆయనను తప్పించి అనుగ్నా రెడ్డికి ఇచ్చారు.
అలంపూర్ బీజేపీ టికెట్‌ను తొలుత మేరమ్మకు ప్రకటించి ఆ తరువాత రాజగోపాల్‌కు బీ ఫాం ఇచ్చారు. బెల్లంపల్లి టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవికి కేటాయించారు. బీజేపీ అధిష్టానం ఏమనుకుందో ఏమో ఆమె పేరు మార్చి కొయ్యల ఏమాజీకి బీ ఫాం ఇచ్చారు. ఆ వెంటనే మళ్లీ శ్రీదేవినే పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. వేములవాడ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా తొలుత ఈటల రాజేందర్ వర్గానికి చెందిన తుల ఉమను ప్రకటించారు. కానీ, నామినేషన్ల దాఖలుకు చివరి రోజయిన మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు తనయుడు వికాస్ రావుకు బీ ఫాం అందించి ఖంగు తినిపించారు. అదే విధంగా సూర్యాపేట కాంగ్రెస్ టికెట్ దక్కుతుందని పటేల్ రమేశ్ రెడ్డి ఆశించారు. కానీ, అధిష్టానం మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి కేటాయించడంతో రమేశ్ రెడ్డితో పాటు మొత్తం కుటుంబ సభ్యులు కూడా బోరున విలపించడం కదిలించింది. పటాన్‌చెరు కాంగ్రెస్ టికెట్‌ను నీలం మధుకు ప్రకటించారు. కానీ, అక్కడ బీ ఫాం మాత్రం కాట శ్రీనివాసగౌడ్‌కు ఇచ్చారు.
దీంతో నీలం మధు అప్పటికప్పుడు బీఎస్పీలో చేరి నామినేషన్ వేయడం విశేషం. మరోవైపు ఇందుకు భిన్నంగా టికెట్లు దక్కించుకుని స్వచ్ఛందంగా ఇతర నేతలకు బీ ఫాంలు ఇప్పించి సంచలనం సృష్టించారు. కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్‌కు నారాయణ్‌ఖేడ్ టికెట్ ప్రకటించగా, ఆయన మాత్రం తనకు టికెట్ వద్దు బాబోయ్ అంటూ మరోనేత పట్లోళ్ల సంజీవరెడ్డికి బీ ఫాం ఇప్పించి త్యాగం చేశారు. అదే విధంగా ఇంకో త్యాగధనుడు కూడా ఉన్నారు. చాంద్రాయణగుట్ట బీజేపీ టికెట్ ఊరడి సత్యనారాయణకు ఇవ్వగా పలు కారణాల వల్ల ఆయన తప్పుకుని కె.మహేందర్‌కు టికెట్ ఇప్పించారు. సంగారెడ్డి టికెట్‌ను ముందుగా బీజేపీ నుంచి రాజేశ్వర్ దేశ్‌పాండేకు ప్రకటించారు. కానీ, బీ పాం మాత్రం పులిమామిడి రాజుకు కేటాయించారు. తనకు సీటు ఇచ్చి బీ ఫాం ఇవ్వకపోవడంతో పార్టీ అధిష్టానంపై దేశ్‌పాండే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

బరి నుంచి తప్పుకున్న సీనియర్లు...

రాష్ట్ర రాజకీయాల్లో ఉద్దండులైన వారు నామినేషన్లు వేయకపోవడం ఈ సారి ఎన్నికల్లో చెప్పుకోదగ్గ విశేషం. మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత కె.జానారెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, గీతా రెడ్డి, నాగం జనార్ధనరెడ్డి, చిన్నారెడ్డి, మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఎన్నికల బరి నుంచి స్వచ్ఛందంగా తప్పుకున్నారు.

పార్టీల సారథులు పోటీ చేస్తున్న స్థానాలివే...

ఈసారి ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులు, సారథులు పోటీ చేస్తున్న స్థానాలివే...బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి టీ పీసీసీ చీఫ్ ఎ.రేవంత్ రెడ్డి కొడంగల్‌తో పాటు కామారెడ్డిలో కేసీఆర్‌ను ఢీకొంటున్నారు. బీఎస్పీ చీఫ్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ సిర్పూర్ నుంచి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాలేరు నుంచి బరిలో ఉండగా, బీజేపీ సీనియర్ నేత ఈటల రాజేందర్ కేసీఆర్ పోటీలో ఉన్న గజ్వేల్‌తో పాటు హుజూరాబాద్ నుంచి రంగంలో ఉన్నారు.

# సింగపూర్‌లో ఓటు హక్కు.. హుస్నాబాద్‌కు మాత్రం ఎమ్మెల్యే!

## వొడితెల సతీష్‌కుమార్‌పై పొన్నం విసుర్లు

**హుస్నాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న శాసనసభ్యుడు వొడితల సతీష్‌కుమార్‌కు సింగపూర్‌లో ఓటు హక్కు ఉందని, అయినా అతను మాత్రం హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించడం ఏమిటో అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఎద్దేవా చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన సతీష్‌కుమార్ చేసిన అభివృద్ధిపై చార్జీషీట్ ప్రకటించారు. హుస్నాబాద్ ప్రజలకు ముందుగా తాను హుస్నాబాద్‌కు తన ఓటుహక్కును ఎందుకు మార్చుకోలేదో స్పష్టం చేయాలన్నారు. అనంతరం హుస్నాబాద్ అభివృద్ధి అంశాలపై చార్జీషీట్‌లో స్పష్టంగా ప్రశ్నించారు. రైతాంగం శ్రేయస్సు కోసం నిధులు ఖర్చు చేసినా సాగునీటిని ఇంతవరకు ఎందుకు అందించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక్కడ బిఆర్‌ఎస్ పార్టీ దేశంలోని బిజెపి పార్టీలు ఒక్కటేనని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, జంగపల్లి అయిలయ్య, బంక చందు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

## జిల్లా జడ్జిలకు హైకోర్టు సర్క్యులర్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** కింది స్థాయికోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ముఖ్య ప్రధాన న్యాయమూర్తులకు హైకోర్టు సూచించింది. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సర్క్యులర్ శుక్రవారం జారీ చేశారు. పెండింగ్ కేసులకు సంబంధించి ప్రత్యేకంగా కాజ్ లిస్ట్ రూపొందించాలని ఆదేశించింది. కేసులపై లాయర్లు ,పార్టీలు, కక్షిదారులను చైతన్యం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, తీర్పులను... ప్రకటించిన రోజు లేదా మరుసటి రోజు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొంది. నాన్ బెయిలబుల్ వారెంట్లు (ఎన్‌బిడబ్ల్యు) వారెంట్లుకు సంబంధించి పోలీస్ శాఖ నుంచి ప్రత్యేక అధికారి ఉండేలా ఆ శాఖకును ఆదేశించాలని కోరింది.

# కన్నకూతురినే కడతేర్చిన తండ్రి

## అల్లుడిపైనా దాడి.. పరిస్థితి విషమం

**వైరా,నవంబరు 10, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా వైరా మండలం లోని తాటిపూడి గ్రామంలో భూ ఆస్తి వివాదాల్లో తన కుమార్తెతో పాటు అల్లుడిపై ఓ తండ్రి విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డాడు. కూతురు, అల్లుడిపై ఆ తండ్రి గొడ్డలి కత్తితో దాడి చేయడంతో కూతురు అక్కడికక్కడే దుర్మరణం చెందింది. అల్లుడు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. తీవ్రంగా గాయపడిన అతనిని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కి తరలించారు. ఖమ్మం జిల్లా వైరా మండలం తాటిపూడి గ్రామంలో శుక్రవారం ఈ దారుణం ఘటన చోటు చేసుకుంది. వైరా మండలం తాటిపూడి గ్రామంలో ఆ గ్రామానికి చెందిన పిట్టల రాములు తన కూతురు, అల్లుడిపై గొడ్డలి కత్తితో నరికి హత్య యత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో పరిసబోయిన ఉషశ్రీ అక్కడికక్కడే మృతి చెందింది.



ఉషశ్రీ, కృష్ణ (ఫైల్)

అల్లుడు కృష్ణ పరిస్థితి విషమించడంతో ఆంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని ఏసిపి రెహమాన్, సిఐ సాగర్, ఎస్సై మేడా ప్రసాద్ పరిశీలించి కేసు నమోదు చేశారు. తాటిపూడి గ్రామానికి చెందిన పిట్టల రాముడికి కుమార్తె ఉషశ్రీకి ఆస్తులు విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా వివాదం నెలకొంది. ఉషశ్రీ తాత మన్యం వెంకయ్యకు సంబంధించిన ఆస్తిని మనవరాలు ఉషశ్రీ పేరుతో రిజిస్టర్ చేయడంతో వివాదం ఏర్పడింది. గత వివాదంపై కొన్ని సంవత్సరాలుగా కోర్టు చుట్టూ ఇరు వర్గాలు తిరిగిన పరిష్కారం కాలేదు. శుక్రవారం ఉదయం ఉషశ్రీ ఇంటి వద్ద వాగ్వాదం జరిగింది. వివాదం తీవ్రం కావడంతో తండ్రి పిట్టల రాములుతో పాటు అతని కుమారులు నరేష్, వెంకటేష్ గొడ్డలి కత్తి తీసుకొని ఉషశ్రీ, అల్లుడు కృష్ణపై దాడి చేశారు. ఈ సంఘటనలో కూతురు అక్కడికక్కడే మృతి చెందింది. కృష్ణకు తీవ్ర గాయాలై విషమించడంతో స్థానికులు ఆంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన వైరాలో చర్చనీయాంశమైంది.

# సినీడైరెక్టర్ రాఘవేందర్‌రావుకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** సినీ పరిశ్రమ అభివృద్ధి నిమిత్తం కేటాయించిన భూమిని సొంత అవసరాలకు వాడుకుంటున్నారనే పిల్‌పై సినీ డైరక్టర్ కె రాఘవేందర్‌రావుకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. హైదరాబాద్ బంజారాహిల్‌స ప్రాంతంలోని షేక్‌పేట్‌లో 403/1లో 2 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు రాఘవేందర్‌రావుకు కేటాయింపులు చేసింది. అయితే ఈ భూమిని రాఘవేందర్‌రావుతో సహా ఇతరులు సొంత అవసరాలకు వాడుకుంటున్నారని మెదక్‌కు చెందిన బాలకిషన్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య అవసరాలకు వినియో గిస్తున్నారని ఇందులో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. ఈ నేపథ్యంలో ప్రతివాదులైన రాఘవేందర్‌రావు, ఆయన బంధులు కృష్ణమోహన్‌రావు, చక్రవర్తి, విజయలక్ష్మి, అచలాండేశ్వరి, లాలసదేవికి నోటీసులు ఇచ్చింది. కాగా ఈ పిల్‌పై గత ఏడాది మార్చి నెలలోనే ఐకోర్టు ధర్మాసనం నోటీసులు ఇచ్చినా అందినట్లుగా రికార్డుల్లో లేకపోవడంతో తజాగా మళ్లీ నోటీసులను జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 18వ తేదీకి వాయిదా వేసింది.

# ప్రభుత్వ ఉద్యోగుల డిఎకు బ్రేక్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల షాక్ తగిలింది. ప్రభుత్వ ఉద్యోగుల డీఏను విడుదల చేసే విషయమై ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసింది. ఎన్నికల నోటిఫికేషన్‌కు మూడు నెలల ముందు ఉద్యోగుల డీఏపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.
అయితే దీన్ని విడుదల చేయడంలో కాలయాపన జరిగింది. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో డీఏ విడుదల అంశం అమలు కాలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం డీఏ విడుదలకు అనుమతి కోరుతూ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసింది.
నాలుగు రోజుల క్రితం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని ఉద్యోగ సంఘాల నేతలు వెళ్లి కలిశాయి. డీఏ విడుదలకు అనుమతి ఇవ్వాల్సిందిగా కోరాయి. దీనిపై నిర్ణయం తీసుకోకుండా హోల్డ్‌లో పెట్టడంతో మొత్తానికి డిఏ విడుదల విషయమై బ్రేక్ పడినట్లయింది.

# వానకాలం దిగుబడిపై మిల్లర్ల ఆందోళన

## ఇప్పటికే పేరుకుపోయిన ధాన్యం నిల్వలు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** త్వరలో మార్కెట్‌లోకి వానాకాలం ధాన్యం రాబోతున్న నేపథ్యంలో తెలంగాణలోని రైస్ మిల్లర్లు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ధాన్యం నిల్వలు పేరుకుపోవడంతో మిల్లర్ల పరిస్థితి అయోమయంలో పడింది. తెలంగాణ వ్యాప్తంగా గత యాసంగి, వానాకాలం సీజన్లకు సంబంధించి ధాన్యం నిల్వలు పెద్ద సమస్యగా తయారైంది.
రైతుల నుండి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యాన్ని మిల్లర్లుకు ప్రభుత్వం కేటాయించింది. 66.85 లక్షల టన్నుల్లో అత్యధికంగా నల్లగొండ జిల్లా మిల్లర్ల దగ్గర 6.91 లక్షల టన్నులు ఉన్నాయి. అలాగే నిజామాబాద్ జిల్లా మిల్లుల్లో 6.35 లక్షల టన్నులు, జగిత్యాల జిల్లాలోని మిల్లుల్లో 4.21 లక్షల టన్నులు, భువనగిరి జిల్లా రైస్ మిల్లర్ల వద్ద 4.12 లక్షల టన్నుల గత యాసంగి ధాన్యం ఉంది. సీఎంఆర్ కింద సేకరించిన ధాన్యాన్ని మరాడించిన తదుపరి వాటిని భారత ఆహార సంస్థ, పౌరసరఫరాలకు అప్పగించాల్సి ఉండగా, అవన్నీ మిల్లుల్లోనే గుట్టలు గుట్టలుగా పేరుకుపోయాయి. నిల్వ చేసేందుకు గోదాములు లేక చాలా వరకూ ధాన్యం ఆరుబయట టార్పాలిన్లు కప్పిపెట్టారు. ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో పసుపు రంగులోకి మారిన బియ్యాన్ని భారత ఆహార సంస్థ తీసుకోవడం లేదని చెబుతున్నారు. దీనికి తగినట్లుగా తడిసిన పంట ఓ వైపు మొలకెత్తుతున్న తరుణంలో మళ్లీ వాకానాలం ధాన్యం రానున్న తరుణంలో మిల్లర్లు అయోమయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కాగా ఈ నిల్వల నుండి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల టన్నుల ధాన్యాన్ని గ్లోబల్ టెండర్ల ద్వారా అమ్మకానికి పెట్టింది. ఇప్పుడు ఈ టెండర్లను కూడా ఎన్నికల కమిషన్ నిలిపివేయడంతో వానాకాలం మార్కెట్ సీజన్‌లో ధాన్యం సేకరణపై మిల్లర్లు మల్లగుల్లాలు పడుతున్నారు.

# పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నెల 30వ తేదీన రాష్ట్రంలోని అన్ని ప్రభకుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు సెలవు ఉండనుంది.
దీనిపై జిల్లా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు దీనికి సంబంధించి జిల్లాల కలెక్టర్లకు ఉత్వర్వులు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు అధికారికంగా సెలవు ఉంటుందని అందులో పేర్కొంది.

## హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థి ఎన్నికల్లో

# ఎస్‌ఎఫ్‌ఐ ప్యానల్ ఘన విజయం

### అధ్యక్షుడిగా అతీక్ అహ్మద్.. ప్రధాన కార్యదర్శిగా దీపక్ కుమార్ ఆర్య

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్(హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం) విద్యార్థి ఎన్నికల్లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌ఎఫ్‌ఐ) ప్యానల్ ఘన విజయం సాధించింది. ఎస్‌ఎఫ్‌ఐ నుంచి ప్రెసిడెంట్‌గా పీహెచ్‌డీ విద్యార్థి అయిన ఎండీ అతీఖ్ అహ్మద్ పోటీ చేయగా.. సమీప అఃల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) అభ్యర్థిపై విజయం సాధించారు. అలాగే జనరల్ సెక్రటరీగా దీపక్ కుమార్ ఆర్య కూడా విజయం సాధించారు. రాత్రి పొద్దుపోయే వరకు ఓట్ల లెక్కింపు కొనసాగింది. సెంట్రల్ యూనివర్సిటీ ఎన్నికల్లో ఎస్‌ఎఫ్‌ఐ, ఏబీవీపీ విద్యార్థి సంఘాలు వేర్వేరు ప్యానల్స్‌గా ఎన్నికల్లో పోటీ చేశాయి. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఈ రెండు సంఘాల ప్యానల్స్ ఎన్నికల్లో పోటీ చేశాయి. గురువారం ఎన్నికలు నిర్వహించగా.. శుక్రవారం రాత్రి పొద్దు పోయే వరకు ఓట్ల లెక్కింపు కొనసాగింది. ఎస్‌ఎఫ్‌ఐ నుంచి ప్రెసిడెంట్‌గా పీహెచ్‌డీ విద్యార్థి అయిన ఎండీ అతీఖ్ అహ్మద్, జనరల్ సెక్రటరీగా దీపక్ కుమార్ ఆర్య పోటీ చేసిన సంగతి తెలిసిందే. అలాగే వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ, కల్చరల్ సెక్రటరీ, స్పోర్ట్స్ సెక్రటరీ, ఐసీసీ జీఎస్- క్యాష్ స్థానాలకు కూడా పోటీ చేయగా లెక్కింపు కొనసాగుతుండటంతో గెలిచిన అభ్యర్థులను శనివారం ఉదయం ప్రకటించే అవకాశం ఉంది.

## రౌడీషీటర్లకు చెక్‌పెట్టడానికై వారి కుటుంబాలకు..

# మహిళా అధికారులతో కౌన్సెలింగ్

### కొత్వాల్ సందీప్ శాండిల్యా కొత్త ఎత్తుగడ

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల వేళ జంట నగరాలలో రౌడీషీటర్లు హల్‌చల్ చేయకుండా వుండేందుకు వారి కుటుంబాలకు నేరుగా కౌన్సిలి ంగ్ ఇచ్చేందుకు సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా నిర్ణయించారు. ఇందుకుగానూ నగరంలోని ఏడు శాంతి భద్రతల జోన్లలో ఏడుగురు మహిళా అధికారులను ప్రత్యేకంగా నియమిస్తూ సందీప్ శాండిల్యా ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ జోన్ పరిధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డిసిపి గా వున్న పుష్ప నియమితులుకాగా తూర్పు మండల పరిధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు మహిళా భద్రతా విభాగం ఎసిపి ప్రసన్న లక్ష్మి నియమి తులయ్యారు. ఉత్తర మండల పరిధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి నియమితులయ్యారు. దక్షిణ మండల పరి ధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు సిసిఎస్ డిసిపి శిల్పవల్లి నియమితులయ్యారు.
దక్షిణ, పశ్చిమ మండల పరిధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌ న్సిలింగ్ ఇచ్చేందుకు టాస్క్‌ఫోర్స్ డిసిపి నితికా పంత్ నియమితులయ్యారు. దక్షిణ, తూర్పు మండల పరిధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు మహి ళా భద్రతా విభాగం డిసిపి కవిత నియమితులయ్యారు. పశ్చిమ మండల పరిధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు టి.నాబ్ డిసిపి సునీతా రెడ్డి నియమితులయ్యారు. కాగా రౌడీషీటర్ల కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇచ్చే ప్రక్రియ అప్పుడే మొదలయ్యింది. ఆయా ప్రాంతాలలోని రౌడీషీటర్ల ఇంటికి డిసిపిలు తమ బృందాల తో వెళ్లి కుటుంబ సభ్యులకు ఎన్నికల సమయంలో ఎలా వుండాలనే దానిపై నచ్చచెబుతున్నారు. రౌడీలుగా వున్న మీ ఇంట్లోని పెద్దలను మంచిగా వుండమని చెప్పండి ...ఎన్నికలు ముగిసే వరకు బుద్ధిగా వుండకుంటే చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాల్సి వస్తోందని డిసిపిలు హెచ్చరించసాగారు. డిసిపిల సూచనలను రౌడీల కుటుం బీకులు బుద్ధిగా వినడంతో పాటు మీరు చెప్పినట్లు నడచుకుంటామని హామీ ఇవ్వడం విశేషం. కొన్నిచోట్ల కుటుంబాలకు కౌన్సిలింగ్ జరుగుతున్న సమయంలో రౌడీలు కూడా అక్కడే వుండడం గమనార్హం,

# రాష్ట్రంలో రెండు రోజులపాటు వర్షాలు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈశాన్య రుతుపవనాల రాకతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్ తోపాటు, రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, మెదక్, మల్కాజిగిరి, జగిత్యాల, గద్వాల, కామారెడ్డి, ఖమ్మం, నాగర్‌కర్నూల్, నల్లగొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట్, నారాయణపేట్, వికారాబాద్, వనపర్తి జిల్లాల్లో వర్షాలు పడతాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో పాటు, గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

# టికెట్టు రాని అసంతృప్తులను ఫోన్‌లో బుజ్జగించిన కెసి వేణుగోపాల్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్‌లో అసంతృప్తులను బుజ్జగించడానికి ఏఐసిసి ప్రధానకార్యదర్శి కెసి వేణుగోపాల్ శుక్రవారం ఫోన్‌లు చేసి పలకరించాడు. పార్టీ టికెట్టు ఆశించి 53 మంది భంగపాటుకు గురైనారు. వీరందరిని ఫోన్‌లో పలకరించి బుజ్జగించారు అధికారంలోకి రాగానే మీకు మంచి భవిష్యత్ చూపే బాధ్యత నాదని ఆయన పేర్కొన్నారు, ఎన్ఎస్‌యుఐ స్టేట్ ప్రసిడెంట్ బల్మూరి వెంకట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, అద్దంకి దయాకర్, బలరామ్ నాయక్, బడంగ్‌పేట మునిసిపల్ మేయర్ పారిజాతతో సహా 53 మందికి ఫోన్ చేశారు టికెట్టు రాలేదని అధైర్యపడకూడదు తెలంగాణలో పూర్తి మెజార్టీతో ప్రభుత్వం వస్తుందని ఆయన వారితో నమ్మబలికారు. మీరు పార్టీగెలుపుకోసం కీలక బాధ్యతలు చేపట్టాలని కోరారు. కెసి వేణుగోపాల్ భరోసాతో దయాకర్ తాను పార్టీగెలుపుకోసం పనిచేస్తానని వీడియో రిలీజ్ చేశారు. అందరు కెసి వేణుగోపాల్ చేసి వాగ్ధానాలతో పార్టీ విజయానికి పనిచేసేందుకు సమ్మతి తెలిపారు.

# 11.5 కోట్ల పాన్‌కార్డులు డియాక్టివేట్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఆధార్ కార్డులను అనుసంధానం చేయని 11.5 కోట్ల పాన్ కార్డులు డీయాక్టివేట్ అయ్యాయి. ఈ ఏడాది జూన్ 30వ తేదీతో పాన్ కార్డ్‌కు ఆధార్‌ను లింక్ చేసేందుకు గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో వీటిపై ఆదాయపు పన్ను శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. దేశంలో మొత్తం 70.24 కోట్ల మంది పాన్ కార్డు హోల్డర్లలో 57.25 కోట్ల మంది తమ పాన్ కార్డులకు ఆధార్‌ను అనుసంధానం చేసుకున్నారు. మరో 12 కోట్లకు పైగా పాన్ కార్డులు ఆధార్‌తో అనుసంధానించబడ లేదు. దీంతో వాటిలో 11.5 కోట్ల పాన్ కార్డులు డీయాక్టివేట్ చేయబడినట్లు వెల్లడించింది. కాగా పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు ఆధార్ కూడా తీసుకుంటున్నారు. అయితే 2017 జూలై 1వ తేదీ లేదా అంతకు ముందు కార్డును కేటాయించిన పాన్ హోల్డర్‌లకు ఈ రెంటినీ లింక్ చేయడం తప్పనిసరి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139ఎఎ సబ్ సెక్షన్ (2) ప్రకారం పాన్ కార్డును కేటాయిన ప్రతీ వ్యక్తి తన ఆధార్ నెంబరును అనుసంధానించడం తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. కాగా పాన్ కార్డును మళ్లీ యాక్టివేట్ చేసుకోవడానికి 1,000 రూపాయలు జరిమానా విధించింది.

# ఎక్స్‌ట్రామైల్ ఫౌండేషన్ ప్రీమిథాన్



**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఎక్స్‌ట్రా మైల్ ఫౌండేషన్ చిన్నపిల్లల రక్షణ, వారి ప్రాణాలు కాపాడే లక్ష్యంతో ప్రీమిథాన్ ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నెల 19వ తేదీన హైదాబాద్‌లో ప్రారంభించనున్నట్లు సంస్థ నిర్వహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్స్‌ట్రా మైల్ ఫౌండేషన్ అకాల, అనారోగ్యంతో ఉన్న నవ జాత శిశువులకు వైవిధ్యం చూపడంలో మరో అడుగు ముందుకు వేసింది.

అనారోగ్యంతో ఉన్న ప్రతీ నవజాత శిశువుల సంరక్షణ, వారికి ప్రాణ నష్టం, అనారోగ్యాన్ని నివారించడంపైనే తమ ప్రత్యేక దృష్టి అని ఎక్స్‌ట్రా మైల్ పౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ నితాషా బగ్గా ఈ సందర్భంగా అన్నారు. ఇక తమ మిషన్ లక్ష్యం ప్రతీ నవజాత శిశువుకు సమానమైన సంరక్షణ, అకాల లేదా అనారోగ్యంతో జన్మించిన ప్రతీ చిన్న పిల్లలకు వారికి తగిన సంరక్షణ పొందే విధంగా చాంపియన్‌గా చేస్తున్న ఎక్స్‌ట్రా ఐల్ ఫౌండేషన్‌తో చేతులు కలపాలని కోరారు. నెలలు నిండకుండానే, అనారోగ్యంతో ఉన్న పిల్లలను రక్షించే మిషన్‌తో ప్రారంభిస్తున్న ప్రీమిథాన్‌లో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బగ్గా శుక్రవారం టీ షర్ట్‌లను విడుదల చేశారు.

# ఎల్ఐసి అర్ధ సంవత్సర లాభం రూ.17,469 కోట్లు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఎల్ఐసీకి ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు నెలతో ముగిన ఆరు నెలల కాలానికిగాను పన్నులు పోను 17,469 కోట్ల రూపాయల మేర లాభం వచ్చింది. ఈ మేరకు వీటికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్ సమావేశంలో ఆమోదించింది. నికర లాభం 23,768 కోట్ల రూపాయలుగా ఉంది. నాన్ పార్ నుండి బదిలీ చేయబడిన అందుబాటుల ఉన్న సాల్వెన్సీ మార్జిన్‌పై అక్రిషన్‌లకు సంబంధించినవి ఉన్నాయి. 2022 సెప్టెంబరుతో ముగిసిన అదే ఆరు నెలల కాలానికి పిఎటి 16,635 కోట్లు రూపాయలుగా ఉంది. మొదటి సంవత్సర ప్రీమియం ఆదాయం ద్వారా కొలవబడిన భారతీయ జీవిత బీమాలో మార్కెట్ వాటా పరంగా ఎల్ఐసీ లీడర్‌గా కొనసాగుతోంది. ఈ ఏడాది సెప్టెంబరుతో ముగిసిన ఆరు నెలలకు మొత్తం మార్కెట్‌లో 58.50 శాతం వాటాగా ఎల్ఐసీ వ్యాపారం నమోదైంది. వ్యక్తిగత వ్యాపారంలో ఎల్ఐసీ మార్కెట్ వాటా 40.35 శాతం, సమూహాంలో 70.26 శాతంగా ఉంది. ఈ కాలానికి మొత్తం ప్రీమియం ద్వారా 2,30,456 కోట్ల రూపాయలు కాగా, గత ఏడాదితో పోల్చితే ఇదే కాలానికి 2,05,760 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. వ్యక్తిగత వ్యాపారం విషయానికి వస్తే గత ఏడాది కంటే ఈ సారి 1,34,783 కోట్ల రూపాయలు పెరుగుదల చోటు చేసుకుంది. అలాగే వ్యక్తిగత విభాగంలో మొత్తం 80,60,725 పాలసీలు విక్రయించబడ్డాయి.

# మేడ్చల్ నియోజకవర్గం నుంచి అత్యధికంగా 127 నామినేషన్లు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 10, ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గం నుంచి అత్యధికంగ 127 నామినేషన్లు అందినట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం చివరి రోజున 73నామినేషన్లు దాఖలు అయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం నుంచి 127నామినేషన్లు అందటం ప్రత్యేకతను చాటుకుందని చెప్పవచ్చు. కొందరు అభ్యర్థులు నాలుగు సెట్లు, కొందరు రెండు సెట్లు నామినేషన్లు కూడ వేయటం జరిగింది. అయితే పరిశీలన తరువాత అభ్యర్థులు ఉపసంహారణ తరువాత బరిలో ఉండే వారు ఎందరు అనేది తెలియనుంది. ఏది ఏమైనా మేడ్చల్ నియోజకవర్గం నుంచి 127నామినేషన్లు అందటం చర్చనీయాంశంగా మారింది. మేడ్చల్ నుంచి మంత్రి సిహెచ్ మల్లారెడ్డి(బిఆర్ఎస్), తోటకూర వజ్రేశ్‌యాదవ్ (కాంగ్రెస్), ఏనుగు సుదర్శన్‌రెడ్డి (బిజెపి)లు ప్రధాన పార్టీలుగా ఉన్నారు. మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజక వర్గాల్లోనూ నామినేషన్ల స్వీకరణ పర్వం కొనసాగి ప్రశాంతంగా ముగిసింది. నామినేషన్ల చివరిరోజున అత్యధికంగా నామి నేషన్లు రావటంతో అధికారికంగ వివరాలు అందటానికి ఆలస్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.

# బిజెపికి రేపు ఆ మూడు సీట్లు కూడా రావు

### రెండు చోట్ల ఈటల గల్లంతే
### సర్వేలన్నీ కౌశిక్ గెలుపు ఖాయం అంటున్నాయి: మంత్రి హరీశ్‌రావు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రేపు కొద్ది రోజుల్లో జరుగబోతున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో దేశ వ్యాప్తంగా అన్ని సర్వేలు బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలలో గెలువబోతున్నదని, కేసిఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోవసారి బాధ్యతలు చేపట్టబోతున్నాడని, అన్ని సర్వే సంస్థలు తెగేసి చెబుతుంటే.. ప్రతిపక్ష పార్టీలకు దిమ్మ తిరిగిపోతున్నదని, ఆచారణకు సాధ్యంకానీ హామీలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తూ అబద్దపు ప్రచారాలు చేసుకుంటున్నారని, రాష్ట్రంలో ప్రస్తుతం బిజెపికి ఉన్న ఆ మూడు అసెంబ్లీ స్థానాలలో ఓడిపోతున్నారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి హరీష్‌రావు జోస్యం చెప్పారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట గాంధీచౌక్‌లో ఏర్పాటు చేసిన రోడ్‌షో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీష్‌రావుతోపాటు మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర టూరిజం శాఖ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. హుజురాబాద్‌రోడ్.. వీణవంక రోడ్.. కోరపల్లి రోడ్.. వావిలాల రోడ్.. నలుదిక్కుల రోడ్లు జామ్ అయిపోయాయి. హరీష్‌రావు జోష్‌తో మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఇక జీ హుజుర్.. రాజకీయాలకు జనం ఈనెల 30న చరమగీతం పాడబోతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేపు మూడోవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న కేసిఆర్ గెలిచిన వెంటనే రైతుబంధు, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, కేసిఆర్ భీమా పథకాలను తక్షణంగా అమలు చేస్తామని హరీష్‌రావు హామీ ఇచ్చారు. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ వద్ద.. నా వద్ద కొట్లాడే నిధులు తెచ్చుకునే దమ్ము, ధైర్యం కౌశిక్‌రెడ్డికి ఉన్నదని, ఆయన క్రికెట్ ఆటలో ఆల్ రౌండర్ అని, దానితో పాటు నిజజీవితంలో కూడా ప్రజల కష్టసుఖాలను తీర్చడంలో ఆల్‌రౌండర్ అని హరీష్‌రావు అభినందించారు.



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

# కామారెడ్డిలో రేవంత్, మునుగోడులో రాజగోపాల్ నామినేషన్

### తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు.. ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 10:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల దాఖలు ఘట్టం ముగిసింది. ఏకాదశి సందర్భంగా ఒక రోజు ముందుగానే ప్రధాన పార్టీలకు చెందిన చాలా మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా మిగిలిన వారందరూ చివరి రోజు భారీగా నామ పత్రాలు దాఖలు చేశారు. కాంగ్రెస్, బిజెపిలు చివరి వరకు బీఫాంల విషయంలో స్పష్టత లేక కార్యకర్తలు, నేతల్లో గందరగోళం నెలకొంది. మధ్యాహ్నం 3 గంటల్లోగా నామినేషన్ వేసేందుకు సంబంధిత ఆర్వో కార్యాలయానికి వెళ్లి లైన్‌లో ఉన్న అభ్యర్థులను నామినేషన్ వేసేందుకు అధికారులు అనుమతించారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో నామినేషన్ వేశారు.

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, పార్టీ నేతలతో కలిసి ఆర్వో కార్యాలయానికి వెళ్లిన ఆయన... ఆర్వోకు నామపత్రాలు అందజేశారు. పిసిసి అధ్యక్షుడి నామినేషన్ సందర్భంగా కామారెడ్డిలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నామినేషన్ వేశారు. ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి ఆర్వో కార్యాలయానికి వెళ్లిన పువ్వాడ... నామ పత్రాలు సమర్పించారు. నిజామాబాద్ అర్బన్ బిఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేష్ గుప్తా నామినేషన్ దాఖలు కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. నర్సాపూర్‌లో రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి... అభివృద్ధి కొనసాగాలంటే కారుకు ఓటేయాలని కోరారు. యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న గొంగిడి సునీత... ఆలేరులో బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు.

భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దాస్యం వినయ్‌భాస్కర్... వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామ పత్రాలు దాఖలు చేశారు. గద్వాలలో బిఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి సరిత నామినేషన్లు వేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన సబిత... తీగల కృష్ణారెడ్డితో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈ క్రమంలో ట్రాఫిక్‌లో చిక్కుకున్న మంత్రి... ప్రచార రథం దిగి వాహనాలను మళ్లించారు. నామినేషన్ గడువు ముగుస్తుండటంతో ఆమె వ్యక్తిగత సిబ్బంది దాఖలు చేశారు.

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా మందుల సామెలు, కామారెడ్డి జిల్లా బాన్సువాడలో కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి నామినేషన్ వేశారు. నల్లగొండ జిల్లా చండూరులో మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నామినేషన్ వేశారు.

సనత్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ నామినేషన్ సందర్భంగా మోండా మార్కెట్ నుంచి సికింద్రాబాద్ మున్సిపల్ కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. కొత్తగూడెం కాంగ్రెస్ టికెట్ దక్కకపోవటంతో ఆ పార్టీ నేత జలగం వెంకట్‌రావు ఆల్ ఇండియా ఫార్వర్ట్ బ్లాక్ నుంచి నామినేషన్ వేస్తున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి నామినేషన్ సందర్భంగా పట్టణంలో ఆ పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.

హైదరాబాద్ జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూసఫ్‌గూడ నుంచి బిజెపి కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. గద్వాలలో పార్టీ అభ్యర్థి బోయ శివ... డికె అరుణతో కలిసి వెళ్లి. నామపత్రాలు దాఖలు చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ బిజెపి అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ నామినేషన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి అర్జున్‌ముండా పాల్గొన్నారు. నిర్మల్‌లో బిజెపి అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా పట్టణం కాషాయ మయమైంది. నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి దినేష్ కులచారి నామినేషన్ కార్యక్రమంలో ఆ పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న తమ పార్టీకి వెనుకబడిన వర్గాలు అండగా నిలవాలని ఈటల కోరారు.

# చంద్రబాబు స్కిల్‌స్కాం కేసు విచారణ 15కు వాయిదా

**విజయవాడ, నవంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో ఏపీ అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు ప్రధాన బెయిల్ పిటిషన్ విచారణ ఈ నెల15కి వాయిదా పడింది. విచారణకు అదనపు ఏపీ హాజరు కాలేకపోతున్నట్లు సీఐడీ ప్రత్యేక పీపీ వివేకానంద కోర్టుకు తెలిపారు. ఈ అంశంలో సీఐడీ వాదనలు విన్పించడానికి మరింత సమయంగా అవసరమని ఆయన హైకోర్టును అభ్యర్థించారు. తొలుత విచారణను ఈనెల 22కి వాయిదావేయాలని ఏపీ హైకోర్టును ప్రత్యేక పీపీ వివేకానంద అభ్యర్థించగా హైకోర్టు అంగీకరించలేదు. మరో వారంపాటు గడువు పెంచాలంటే సాధ్యం కాదని స్పష్టం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు ప్రస్తుతం నాలుగువారాల మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. ఈ నెల 24వ తేదీతో ఈ బెయిల్ గడువు ముగుస్తుంది. ఇటీవలే చంద్రబాబు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో ఐవోఎల్ నేత్ర శస్త్ర చికిత్సను చేయించుకున్నారు. ప్రస్తుతం ఆయన అక్కడి తన నివాస గృహంలో ఉన్నారు. మధ్యంతర బెయిల్ పిటిషన్ నిబంధనలను అనుసరించి ఆయన మీడియాతో రాజకీయాంశాలు మాట్లాడకూడదు. తనపై స్కామ్ అభియోగంపైన వ్యాఖ్యానించకూడదు. ఆయన ఈ కేసులో పూర్తిస్థాయి బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్‌పై వచ్చే బుధవారానికి కోర్టు వాయిదా వేసింది

**ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబుపై పిటి వారెంట్‌పై విచారణ డిసెంబర్1వతేదికి వాయిదా:** ఏపీ ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబుపై సీఐడీ దాఖలు చేసిన పిటి వారెంట్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణను డిసెంబర్1వతేదికి వాయిదా వేసింది. శుక్రవారం ఈ కేసుపై సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం విచారణ జరిగింది. ఏసీబీ కోర్టులో విచారణ సందర్భంగా ఈ కేసులో ఈ నెల 30వ తేది వరకు చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం కోర్టు ఇటీవల ఆదేశించిన విషయాన్ని బాబు న్యాయవాదులు ప్రస్తావనకు తీసుకుని వచ్చారు. సీఐడీ తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని స్పష్టం చేసారు.



**స్కిల్ కేసులో ఏపీ హైకోర్టును ఆశ్రయించిన లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్:** స్కిల్‌స్కామ్ కేసులో టీడీపీ నేత నారా లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. స్కిల్ స్కామ్‌లో సీఐడీ అధికారులు తనకు సెక్షన్ 160కింద నోటీసులు ఇచ్చారని రాజేష్ ఆరోపిస్తూ హైకోర్టులో తన న్యాయవాదుల ద్వారా పిటిషన్ దాఖలు చేసారు. విచారణ పేరుతో తనను సీఐడీ బెదిరించిందని ఆరోపించారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా స్కిల్ కేసులో కిలారు రాజేష్‌ను ఎక్కడా నిందితునిగా పేర్కొన లేదని సీఐడీ తరపు న్యాయవాదులు న్యాయ స్థానం దృష్టికి తీసుకుని వెళ్ళారు. రాజేష్ అభియోగాలను ఖండించారు. ఈ క్రమంలో ఈ కేసులో కౌంటర్

# రూ.500 కోట్లు దాటిన స్వాధీనాల మొత్తం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 10:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన తనిఖీల్లో నగదు, బంగారం, ఇతర రూపంలో అధికారులు స్వాధీనం చేసుకున్న మొత్తం రూ.538.23 కోట్లకు పైగా ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. గడిచిన 24 గంటల్లోనే స్వాధీనమైన వాటి విలువ రూ.5.77 కోట్లకు పైగా ఉందని చెప్పారు. అక్టోబర్ 9వ తేదీ నుంచి ఇప్పటి వరకు అధికారులు స్వాధీనం చేసుకున్న వివరాలు ఇలా ఉన్నాయి. నగదు-రూ.184.89 కోట్లు, బంగారం, వెండి, ఇతర ఆభరణాలు- 178.61 కోట్లు, మద్యం-రూ.74.71 కోట్లు, మత్తు పదార్థాలు- రూ.31.64 కోట్లు, రూ.68.36లక్షలకు పైగా విలువైన చీరలు, బియ్యం, మొబైల్స్ సహా ఇతర వస్తువులు, కానుకలను స్వాధీనం చేసుకున్నట్లు వికాస్‌రాజ్ తెలిపారు. .

# సుస్థిర ప్రభుత్వం బిజెపితోనే సాధ్యం

### కాంగ్రెస్, బిఆర్ఎస్ సిఎం అభ్యర్థులు అవినీతిపరులు
### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

**సిరిసిల్ల బ్యూరో, నవంబరు 10, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ 50 లక్షల సొమ్ముతో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి నాపై పోటీ చేస్తాడా అని కెసిఆర్ అంటుంటే ఎంపి టికెట్లు అమ్ముకున్న సన్నాసి కెసిఆర్ నాపై పోటీ చేస్తాడా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని దీంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ సిఎం అభ్యర్థులు ఎంత అవినీతి పరులో తెలుస్తుందని అదే బిజెపికి అవకాశం ఇస్తే సుస్థిర పాలన అందిస్తామని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందని రాక్షస పరిపాలన కొనసాగించడంతో బిజెపి జాతీయ నాయకత్వం విముక్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అందుకే 50 లక్షల మంది నిరుద్యోగుల పక్షాన యుద్ధం చేసి జైలుకు పోయాయని, రైతుల పక్షాన ఉద్యమించి లాఠీదెబ్బలు తిన్నానని తెలిపారు. కెటిఆర్ నువ్వు సిఎం అనుకుంటున్నవు..నీకు దమ్ముంటే మీ అయ్య సిఎంగా ప్రకటించమను అని డిమాండ్ చేశారు. కెసిఆర్ పాలనలో కొడుకు షాడో సిఎం అయితే సిరిసిల్లలో సామంతుల రాజుల పాలన సాగుతోందని ఆరోపించారు. మండలానికి ఇద్దరు ముగ్గురు సామంత రాజులను పెట్టుకుని నియోజకవర్గాన్ని దోచుకుంటున్నాడని ప్రశ్నించే బిజెపి నాయకులపై దాడులు చేస్తూ కేసులు పెడుతున్నాడని ధ్వజమెత్తారు. సిరిసిల్ల సెస్ ఎన్నికల్లో దమ్ము చూపిన కార్యకర్తలకు హ్యాట్సప్ చెబుతూ బిజెపి ప్రజల గుండెల్లో ఉందన్నారు. బీసీని ముఖ్యమంత్రిని చేస్తానంటే బిఆర్ఎస్ ఓర్వలేకపోతుందని కులం కంటే గుణం ముఖ్యమని కెసిఆర్ అవమానిస్తున్నారని బీసీలకు గుణం ఉండదా అని సంజయ్ ప్రశ్నించారు. సిరిసిల్లలో రాణి రుద్రమను చూస్తే కెటిఆర్‌కు వణుకు పుడుతుందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లాగే సిరిసిల్లలో సైలెంట్ ఓటింగ్ నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి రాణి రుద్రమ, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి పాల్గొన్నారు.



శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న బండి సంజయ్

# యాదాద్రి కలెక్టరేట్‌లో ఎఇఒపై మహిళా ఇఒ కత్తిపోట్ల కలకలం

**భువనగిరి ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం కత్తితో దాడి కలకలం రేకెత్తించింది. వ్యవసాయ శాఖలో పనిచేసే, ఏఈఓల మధ్య ఘర్షణ చెలరేగాయి కత్తితో దాడి చేసుకున్నారు. ఏఈఓ మనోజ్ గత మూడు నెలల క్రితం వరకు యాదగిరిగుట్ట వ్యవసాయ శాఖ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై ఏఈఓగా పనిచేస్తున్నారు. మూడు నెలల నుంచి అతను సెలవుపై వెళ్లిపోయాడు. ఈ క్రమంలో మనోజ్ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖలో జరిగే సమాశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి ఆత్మకూరు మండల వ్యవసాయ శాఖ ఏవోగా పని చేస్తున్న శిల్పా హాజరయ్యారు. ఇద్దరు ఒకరి నొకరు చూసుకుని ఒకరిపై ఒకరు వాగ్వాదం చేసుకున్నారు. ఇద్దరి మధ్య మాట మాట పెరిగి ఘర్షణ జరగడంతో మనోజ్ శిల్పపై కత్తితో దాడి చేయబోయాడు. దాడిని తప్పించుకొని అదే కత్తిఓ మనోజ్ పైన శిల్పా దాడి చేసింది. ఈ దాడిలో మనోజ్ వీపుపై, మెడపై, చేతి వేలుపై కత్తిపోట్లు పడ్డాయి. గాయ పడ్డ మనోజ్ వైద్యం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# 19 చోట్ల సిపిఎం, కొత్తగూడెంలో సిపిఐ నామినేషన్లు

>> పోటీ చేస్తుంది. కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పొత్తు ఉన్నందున రాష్ట్రంలో కేవలం ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో మాత్రమే పోటీ చేస్తోంది. సిపిఐతో తమకు అవగాహన ఉన్న నేపథ్యంలోనే కొత్తగూడెంలో తాము పోటీ చేయడం లేదని సిపిఎం ప్రకటించిన విషయం తెలిసిందే. సిపిఎంకు ఓటేసి బూర్జువా పార్టీలను ఓడించాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాజకీయ దళారీలకు, ప్రజా పోరాటాలకు మధ్య పోటీ జరుగుతుందని ఎవరిని గెలిపించాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీని ఓడించే శక్తి సిపిఎం ఒక్కటేనని.. బీజేపీకి భయపడే బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోలేదని బివి రాఘవులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి పార్టీ కాదని.. హ్యాండిచ్చే పార్టీ అని రాఘవులు మండిపడ్డారు.

# కెసిఆర్‌కు దళితద్రోహి అవార్డు అందించాలి

- వేల కోట్లు దోచిన దొంగ మంత్రి హరీశ్
- టిపిసిసి ఉపాధ్యక్షురాలు పుష్పలీల

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** దళిత ముఖ్యమంత్రి అన్నాడు కానీ పదేళ్ళు కెసిఆర్ మాత్రమే పదవి అనుభవించాడని అందుకే ఆయనకు దళిద్రోహి అవార్డు అందించాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు పుష్పలీల అన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం విలేఖరులతో ఆమె మాట్లాడుతూ అబద్దాలకు పేటెంట్ రైట్ కెసిఆర్ అని అన్నారు. ఏళ్ళు ముఖ్యమంత్రిగా వుండి ఎప్పుడైనా ఇన్ని మీటింగ్‌లు పెట్టావా అని ప్రశ్నించారు. దళితులపై మీ పాలనలో అత్యాచారాలు జరుగుతున్నాయి. దళితులకు సబ్‌ప్లాన్ అన్నావు ఏమైంది. ఎంతమందికి దళితబంధు కింద పదిలక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేశావు అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ క్యాడర్‌కు మాత్రమే దళితబంధువు ఇచ్చావు. ఎంత మంది మాదిగలకు మంత్రి పదవి ఇచ్చావు మాదిగ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలి. దళితులకు కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించే కెసిఆర్ ముందు నీవు ముఖ్యమంత్రి కావడానికి కాంగ్రెస్ కారణం అని గుర్తుఉంచుకో అనిహితవు చెప్పారు. దళితుల కోసం ఎస్సీ, ఎస్టీడిక్లరేషన్ ప్రకటించింది కాంగ్రెస్ మాత్రమే. కెసిఆర్ తెలంగాణ బిడ్డల రక్తం తాగుతున్నావ్. మీ ఫ్యామిలీ ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లే దమ్ముందా ప్రాజెక్టుల్లో వేలకోట్లు దోచిన దొంగ హరీష్‌రావు. మాకు బడ్జెట్‌లో ఒకశాతం కూడా కేటాయించలేదు.

# పర్యావరణహిత పండగ ఉత్పత్తులు..

**మన సంస్కృతిలో భాగమైన పూజలు, పండగలు పర్యావరణహితంగా జరిగితే? అంతకుమించి పండగ పరమార్థం ఇంకేముంటుంది? గోమయం, పూల వ్యర్థాలు వంటివాటిని వాడి పర్యావరణహిత పండగ ఉత్పత్తులు తయారుచేస్తూ శభాష్ అనిపించుకుంటున్నారీ మహిళలు.**



**పూల వ్యర్థాలతో...** పర్యావరణాన్ని రక్షించటంతో పాటు.. మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో పూల వ్యర్థాలతో పండగ ఉత్పత్తులు తయారీ మొదలుపెట్టారు ఢిల్లీకి చెందిన పూనమ్.. నదులను దేవతలుగా పూజించే క్రమంలో పూలను నీటిలో వదులుతుంటాం. నదులను గౌరవించడం మంచి సంప్రదాయమే అయినా పూలవ్యర్థాలు నదుల్లో పెద్దమొత్తంలో పేరుకుని నీటిని కలుషితం చేస్తున్నాయి. అలా కాకుండా వాటితో ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చు అంటున్నారు పూనమ్. ఢిల్లీలోని వివిధ దేవాలయాల నుంచి వాడిన పూలను సేకరించి ఫ్లవర్ సైక్లింగ్ పద్ధతి ద్వారా శుభ్రం చేస్తున్నారు. తర్వాత రసాయనాలు వాడకుండా ఆర్గానిక్ ధూపం, ఎయిర్ ఫ్రెష్‌నర్స్, డెకరేటివ్ ఐటమ్స్ వంటివి తయారుచేస్తారు. ఇవన్నీ మహిళలే తయారు చేస్తారు. మనం చేసే చిన్న చిన్న ప్రయత్నాలే పర్యావరణానికి మలే చేస్తాయంటారు పూనమ్.



**గోబర్ దియా వెలుగులు..** గ్రామీణ మహిళలకి ఆవుపేడతో పిడకలు చేయడం కొత్తేం కాదు. మరో అడుగు ముందుకేసి వాటితో దివ్వెలు తయారు చేసి ఉపాధి పొందే మార్గం చూపించారు ఉత్తర్ ప్రదేశ్‌కి చెందిన ఐఎఎస్ అధికారిణి దుర్గాశక్తి నాగ్‌పాల్.. గ్రామీణ మహిళల జీవితాల్లో నిజమైన పండగ సంతోషాలు నింపాలనుకున్నారు దుర్గాశక్తి. ఇందుకోసం 'గోబర్ దియా' ఆలోచన చేశారామె. అజీవిక మిషన్ ప్రారంభించి.. ప్లాస్టిక్, ఎలక్ట్రికల్ దీపాలకు ప్రత్యామ్నాయంగా ఆవుపేడతో చేసిన గోబర్ దియాల తయారీలో మహిళలకు శిక్షణ ఇప్పించారు. ఇందులో భాగంగా స్థానిక మహిళలు ఆవు, గేదె పేడను సేకరించి వాటిని పిడకలుగా మార్చి ఎండబెడతారు. వాటిని పొడిచేసి, బంకమట్టితో కలిపి మెషిన్ సాయంతో చిన్న దీపాలుగా తయారు చేసి వాటిని విక్రయిస్తున్నారు. అన్నట్టు దీపాలని ఉపయోగించిన తర్వాత చివరికి బూడిద మాత్రమే వ్యర్థంగా మిగులుతుంది. దీన్ని కూడా పంటలకు, మొక్కలకు చక్కని ఎరువుగా వాడుకుంటున్నారు. ఆదాయం.. ఆరోగ్యం రెండూ సొంతం అని స్థానిక మహిళలు అంటుంటే ఈ ఉద్పత్తుల అమ్మకాల ద్వారా ఆడవాళ్లు స్వయం ఉపాధి బాట పడుతున్నారని అంటున్నారు దుర్గాశక్తి.



**గంగానది కోసం..** గంగా నది మన కెంత పవిత్రమైనదో తెలిసిందే కాదా! కానీ కళ్లముందే ఈ నది కలుషితం కావడం చూసి తట్టుకోలేక పోయారు స్నేహ ధనూక, రక్షిత జాన్‌జిరేలు. వీళ్లు శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యార్థినులు. పండగలప్పుడు, వేడుకలప్పుడు.. వాడిన పూలను ట్రక్కులతో తీసుకు వచ్చి నదిలో కలపడాన్ని కళ్లారా చూసిన వీరు దీనికి పరిష్కారంగా ఏమైనా చేయాలనుకున్నారు. కనెక్టింగ్ డ్రీమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పూలతో ధూప్ స్టిక్స్, కోన్స్ తయారీ ప్రారంభించారు. వాటిని ఇన్‌స్టాలో 'ఎసెంట్' పేరుతో విక్రయానికి ఉంచారు. 'మన భక్తి ఎప్పుడూ పర్యావరణాన్ని కలుషితం చేసేవిధంగా ఉండకూడదు' అంటారు వీరు.



**ప్లాస్టిక్ వద్దని..** మన జీవనశైలి నుంచి ప్లాస్టిక్‌ని దూరం పెడదాం అన్న నినాదంతో మొదలుపెట్టి.. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాలు అందిస్తున్నారు శ్రీరామ్‌సమృద్ధి సంస్థ ప్రతినిధులు శైలజ, రాధికలు.. నేనే పుట్టి, పెరిగింది విజయవాడ. మా అమ్మమ్మ కాశీభట్ల సుబ్బమ్మ జీవనశైలి నన్ను బాగా ప్రభావితం చేసింది. ఏ వస్తువైనా సరే పదిరకాలుగా ఉపయోగించే వారామె. అలాగే మా ఇంట్లో ప్లాస్టిక్ వినియోగం చాలా తక్కువ. దానికి దులుగా ప్రత్యామ్నాయాల కోసం అన్వేషిస్తున్న క్రమంలోనే శ్రీరామ్ సమృద్ధి ఆలోచన వచ్చింది. మన జీవనశైలిలో ఉపయోగించే ఎన్నో వస్తువులని పర్యావరణహితంగా తయారుచేయడం మొదలు పెట్టాం. ప్రస్తుతం వట్టిపోయిన గోవులని సంరక్షించాలనే లక్ష్యంతో.. ఆధారిత ఉత్పత్తులను తయారు చేస్తున్నాం. అంటున్నారు శైలజ.



గోమయంతో తయారుచేసిన దీపాలని రెండు సార్లు ఉపయోగించు కోవచ్చు. ఈ దీపాలు వాతావరణాన్ని శుద్ధి చేస్తాయి. కేవలం దీపాలే కాదు పంచగవ్యతో సాంబ్రాణీ, అగరవత్తులు, సబ్బులు కూడా చేస్తున్నాం. ఆన్‌లైన్లో శ్రీరామ్ సమృద్ధి పేరుతో ఈ ఉత్పత్తులను వి(యిస్తు న్నాం. పెద్దవాళ్లు కూడా పిల్లలకు పర్యావరణహిత ఉత్పత్తుల గురించి అవగాహన కలిగిస్తే మంచిది. ఇవన్నీ మహిళల ఆధ్వర్యంలోనే చేయిస్తున్నాం అంటున్నారు రాధిక. ❑

# నరకం నుంచి విముక్తి

**చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు.** దీపాలు లేకుండా దీపావళి పండుగ అసంపూర్ణమనే చెప్పాలి. దీపావళినాడు దీపాలను వెలిగించడమనేదది సాంప్రదయంగా వస్తోంది. దీపాలు ఇంటికి వెలుగులు ఇవ్వటమే కాదు మనసుకు ఆహ్లాదాన్ని కూడా కలిగిస్తాయి. కొన్ని రాష్ట్రాల్లో దీపావళి పండుగ ఐదు రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. దీపావళి పండుగకి వెలిగించే దీపాల వల్ల నరకం నుండి విముక్తి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. నరక చతుర్దశి రోజున వస్తువులను దానం చేయడం సాంప్రదాయంగా వస్తోంది. చాలామంది ఆరోజు యమధర్మరాజు పూజలు కూడా చేస్తారు. ఈ పూజా కార్యక్రమంలో భాగంగా ఇంటి ప్రధాన ద్వారాల వద్ద పిండితో తయారు చేసిన దీపాలను వెలిగిస్తారు. ఇలా చేయడం వల్ల యమధర్మరాజు అనుగ్రహం లభించి ఆకాల మరణాలు సంభవించ కుండా కాపాడు తాడని జ్యోతిష్య శాస్త్రం చెబుతు న్నారు.



అందుకే ఈ పూజాలో భాగంగా పిండితో తయారు చేసిన దీపాలను వెలిగిస్తారు. దక్షణం దిక్కున అభిముఖంగా ఈ పిండి దీపాలను వెలిగించి యమునికి ప్రీతికమైన శ్లోకాలను పాటిస్తే మంచి జరుగుతుందని అంటారు. ఇలా చేయడం వల్ల అనుగ్రహంతో పాటు యమధర్మరాజు అనుగ్రహం కూడా లభిస్తుంది అని పురాణాలు చెబుతున్నాయి. ముందుగా ఈ దీపాలను తయారు చేసుకోవడానికి ఒక కప్పుగోధుమ పిండిని తీసుకుని అందులో తగినంత నీటిని వేసుకొని బాగా కలపుకోవాలి. ఇలా కలుపుకున్న తర్వాత మిశ్రమాన్ని తీసుకొని చిన్న ఉండలుగా తయారు చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని దీపాల ఆకారంగా మార్చుకోవాలి ఉంటుంది. ఇలా తయారు చేసిన దీపాలతో నూనె చేసి వెలిగించు కోవాలి. ఈ దీపాలను వెలిగించడం వల్ల చనిపోయిన తర్వాత నరకం నుంచి కూడా విముక్తి లభిస్తుందని అంటారు. దీపంతో దోషం పరిహారం. . జాతకంలో రాహు-కేతు దోషాలు తొలగిపోవాలంటే పూజగదిలో పిండి దీపం వెలిగించాలని పండితులు చెబుతున్నారు. పిండి దీపం వెలిగించడ ద్వారా మీ కోరిక నెరవేరుందట. ఆర్థిక సమస్యలతో ఇబ్బందు వల్ల అష్ట ఐశ్వర్యాలు చేకూరుతాయని నమ్మకం. ❑

ఆధ్యాత్మికం

# దీపావళికి డ్రై ఫ్రూట్స్‌ని గిఫ్ట్‌గా..

**ఇటీవల కాలంలో ఇతరులకు గిఫ్ట్ ఇవ్వడంలో ట్రెండ్ మారిందనే చెప్పాలి.** చాలా విభిన్నంగా ఇవ్వాలనే చూస్తున్నారు. అందులోనూ ఆరోగ్య దృష్ట్యా మంచివి ఖరీదైన వాటిని ఇచ్చేందుకు చూస్తుంటారు కొందరూ. ఇటీవల పండుగకి స్వీట్స్ బదులు ఆరోగ్యానికి ఎంతో మంచివైన డ్రైఫ్రూట్ వంటివి గిఫ్ట్‌గా ఇచ్చే ట్రెండ్ బాగా వచ్చింది. ఈసారి దీపావళి పండుగకి డ్రై ఫ్రైట్స్‌ని గిఫ్ట్‌గా ఇవ్వాలనుకుంటే కచ్చితంగా ఇవి గుర్తుంచుకోండి. డ్రైఫ్రూట్స్‌ను కొనేటప్పుడు కచ్చితంగా ఇవి గమనించాలి..



- నట్స్ రంగు ఎలా ఉందో చూడాలి. సహజంగా ఉండాల్సిన దానికంటే మరింత ముదురు రంగులో ఉంటే అవి పాడైనట్టు, రుచిగా కూఐడా ఉండవు. కాబట్టి తీసుకోకూడదు. చాలా షాపులు తినడానికి శాంపిల్స్ ఇవ్వవు. ఇలాంటప్పుడు ఆ డ్రైఫ్రూట్స్‌ను తక్కువ పరిమాణంలో కొనుక్కుని పరిశీలించాలి.
- నట్స్‌ని వాసన చూడాలి. ఘాటైన వాసన వస్తే అవి చాలా పాతవి. వీటికి కొద్దిగా తేమ తగిలితే వెంటనే బూజు పట్టి త్వరగా పాడవుతాయి. ఇవి తినడం ఆరోగ్యానికి మంచిది కాదు నట్స్ ప్యాకెట్ మీద ఎఫ్ఎస్ఎస్ఏఐ ముద్ర, నిబంధనలకు అనుగుణంగా ఉందో లేదో చూడాలి. ఎప్పుడు ప్యాకింగ్ అయ్యింది? ఎప్పటిలోగా తినాలో సూచించే డేట్స్‌ను సరిగా చూసుకోవాలి. ఈ డేట్స్ ముద్రించని ప్యాకెట్స్ కొనకూడదు.
- ప్యాకెట్ మీద ముద్రించిన సమాచారాన్ని జాగ్రత్తగా చదవాలి. ప్రిజర్వేటివ్‌లు కలిపిన నట్స్‌ను కొనకపోవడమే మంచిది. ❑

# పిల్లల్లో ఏడుపు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పుట్టగానే శిశువు ఏడ్వవడం సహజం. పిల్లల అభివృద్ధిలో నార్మల్ పార్ట్ ఏడుపు అని చెప్పవచ్చు అందుకే బాలానాం రోదనం బలమ్ అంటారు. పరిసరాలకి, భావోద్వేగ ప్రతిస్పందనకు, శారీరక, మానసిక రుగ్మతలకి కారణం ఏడుపు ఇది పిల్లల్లో ఆటోమేటిక్ నేచురల్ ప్రాసెస్ అని చెప్పవచ్చు. తమ భావాల్ని వ్యక్తం చేయడానికి అవసరాలకి అనుగుణంగా పిల్లలు వ్యక్తం చేసే ప్రతి స్పందనే ఏడుపు. ఇది పిల్లలకి కమ్యూనికేషన్ లాంటిదని చెప్పవచ్చు. వారికేమి కావాలో తెలియచేసే అవసరమే ఏడుపు. చాలామంది తల్లిదండ్రులు పిల్లలు ఎందుకు ఏడుస్తున్నారో కారణం తెలియక కంగారు పడుతుంటారు. అబ్బాయిలు అమ్మాయిల కంటే తక్కువగా ఏడుస్తారు. మధ్యాహ్నం, సాయంత్రాలు ఎక్కువగా పిల్లలు ఏడుస్తుంటారని పిల్లల సైకాజిస్టులు చెపుతున్నారు. శివువుల సైకాలజీ ఒక్కొక్కరిలో ఒక్కో విధంగా ఉంటుంది.



**కారణాలు :** 95% పిల్లల్లో ఎటువంటి కారణం లేదు. 5% మంది పిల్లల్లో గ్యాస్ట్రోఈసోఫేజియల్ రిఫ్లెక్స్, చెవి ఇన్ఫెక్షన్స్, ఆనల్ ఫిషర్, ఇన్ఫెక్షన్స్, ముక్కు, చెవి, గొంతు వ్యాధులు, ప్రేగులు మడత పడడం, మెనింజైటిస్, హార్ట్ ఫెయిల్యూర్, తలకు దెబ్బ తగలడం, యూరిన్ ఇన్ఫెక్షన్స్. నర్వస్ సిస్టమ్ అబ్‌నార్మ లిటీస్, కార్నియల్ గాయాలు, కంట్లో నలుసు పడినా, ఆవుపాలు పడకపోయినా, లాక్టోజ్ ఇంటాలిరెన్స్, ఎలర్జీల వల్ల కూడా 3 గంటలపైనా, కంటిన్యూగా ఏడుస్తారు.

**రకాలు.....** మొదటి 3 నెలల్లో పాలు చాలకపోయినా, పాలు పట్టడం ఆలస్యమైనా, పాలు త్రాగిన తర్వాత బర్పింగ్ సరిగా చేయకపోయినా, గ్యాస్ వల్ల, ఆకలి వల్ల పిల్లలు ఏడవడాన్ని హంగర్ ఏడుపు అంటారు. వాతావరణంలో వేడిగా ఉండి దాహం వేసినా ఏడుస్తారు. పిల్లలకి ఎండాకాలం కాచి చల్లార్చిన నీళ్ళు కొద్ది కొద్దిగా త్రాగించడం అవసరం. ఐటి వాతావరణం చలిగా ఉన్నా, ఏసిలో ఎక్కువ సేపు ఉంచినా ఏడుస్తుంటారు. బైటి వాతావరణంలోని శబ్దాలు, వెలుతురు, ప్రయాణాలు చేసేటప్పుడు, టెన్షన్‌కి ఏడవడాన్ని ఓవర్ స్టిములేషన్ ఏడుపు అంటారు. మూత్ర విసర్జన తర్వాత పక్క తడిస్తే కెవ్వున ఏడుస్తారు. బట్టలు మార్చితే ఏడుపు మానేస్తారు. మలవిసర్జన తర్వాత దయాపర్స్ సరిగా, గట్టిగా క్లీన్ చేయడం వల్ల దయాపర్ రాష్ వల్ల, అపరిశుభ్రత వల్ల కూడా ఏడుస్తుంటారు. అలాగే స్నానం చేయించేటప్పుడు షాంపూలు, సబ్బుల ఘాటికి ఏడుస్తుంటారు. కోపం వచ్చినా, ఎవరూ కనిపించకపోయనా, ఎవరూ పట్టిం చుకోకపోయినా వేదనతో ఏడుస్తుంటారు. అప్పుడు వారిని ఎత్తుకుంటే సరిపోతుంది. దీన్నే ఆంగ్రీ ఏడుపు అంటారు. ❑

ఆరోగ్య భాగ్యం

# అదిరేటి యాక్షన్ సీక్వెన్సులు



టాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్ హీరో హీరో యిన్లుగా ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న భారీ చిత్రం టైగర్ 3.. మనీష్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం అత్యధిక యాక్షన్ సీక్వెన్సులున్న చిత్రంగా సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది.. ఈసందర్భంగా దర్శకుడు మనీష్ శర్మ మాట్లాడారు.. టైగర్ 3లో ఇండియన్ సిల్వర్‌స్క్రీన్ బిగ్గెస్ట్ యాక్షన్ పెయిర్ టైగర్ పాత్రలో సల్మాన్‌ఖాన్, జోయా పాత్రలో కత్రినా కైఫ్ నటించారని అన్నారు.. వారిద్దరి కథ, వారిద్దరూ కలిసిన పుడు సంఘర్షణ ఉంటూనే వస్తుందన్నారు. వారి మధ్య బంధం పెరిగే కొద్ది ఈ సంఘర్షణ పెరిగిందేకానీ తగ్గలేదన్నారు.. టైగర్ 3లో ఈ సంఘర్షణ ఇంకా బలంగా కన్పించనుందని తెలిపారు.. అందుకు తగ్గట్టుగా యాక్షన్ సన్నివేశాలు మెప్పించనున్నాయని తెలిపారు.. హాలీవుడ్ యాక్షన్ సినిమాలకు ధీటుగా టైగర్ 3లో సన్నివేశాలు ఉంటాయన్నారు.. సినిమాలో సల్మాన్, కత్రినా పాత్రలు ఎదుర్కొనే సమస్యల్లో ఉండే తీవ్రత వల్ల సినిమా చాలా వేగవంతంగా సాగుతుందనానరు.. ఈ మూవీలో 12 అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయని, ఇవి ప్రేక్షకులను ఆకట్టుకుంటాయన్నారు. అద్భుతమైన క్లైమాక్స్ ఉంటుందని, టైగర్, జోయా ఫ్యాన్స్‌కు అయితే ఇదొక ట్రీట్‌లా ఉంటుందన్నారు. ఐమ్యాక్స్‌లో ఈ యాక్షన్ సీన్స్ అబ్బురపరుస్తాయని ఆయన తెలిపారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందుతున్న టైగర్3 నవంబర్ 12న ప్రపంచ వ్యాప్తంగా, తెలుగు, తమిళ, హిందీలో విడుదల కానుందని తెలిపారు.

# త్వరలో 'కాలింగ్ సహస్త్ర' సందడి: సుధీర్

బుల్లితెర ప్రేక్షకులను అలరించి, తిరుగులేని ఇమేజ్‌ను సంపాదించుకున్న సుడిగాలి సుధీర్ ఇపుడు వెండితెరపై ఆడియెన్స్‌ను మెప్పించనున్నారు.. గాలోడు బ్లాక్ బస్టర్ తర్వాత ఆయన నటించిన తాజా చినతరం కాలింగ్ సహస్ర.. షాడో మీడియా ప్రొడక్షన్స్ , రాధా ఆర్ట్స్ పతాకంపై అరుణ్ విక్కరాలా దర్శకత్వంలోరాబోతోంది.. విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి ఈసినిమాను నిర్మించారు.. సుధీర్ సరసన డాలిషా హీరోయిన్‌గా నటిస్తోంది. టివి షోస్‌లో నవ్వించిన సుధీర్ , గాలోడు చిత్రంలో మాస్ హీరోగా ఆకట్టుకునానరు.. అయితే ఈసారి మరో డిఫరెంట్ అటెంప్ట్ చేస్తున్నారు.. తాజాగా ఈసినిమా పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమా నుంచి కనుల నీరు రాలదే.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. నిర్మాత విజేష్ తయల్ మాట్లాడుతూ, ఈ పాటకు మెహిత్ మంచి సంగీతం అందించారని తెలిపారు.. తప్పకుండా అందరికీ నచ్చుతుందనానరు.. దర్శకుడు అరుణ్ చాలా కాలంగా తెలుసు అని అన్నా రు. ఈసినిమాను చాలా జాగ్రత్తగా తెరకెక్కించారని తెలిపారు. బెకనకం వేణుగోపాల్‌గారు ఇపుడు మా టీంలో ఓ మెంబర్ అయ్యారని తెలిపారు. సుధీర్‌గారితో మంచి జర్నీ అన్నారు. దర్శకుడు అరుణ్ మాట్లాడుతూ, కాలింగ్ సహస్ర తర్వాత సుధీర్ రేంజ్ తర్వాతి లెవల్‌కు చేరుతుందని పేర్కొన్నారు. తనొక మంచి స్టార్ అవుతారని తెలిపారు. కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ శశికిరణ్, హీరోయిన్ డాలీషా, సంగీత దర్శకుడు మోహిత్, నిర్మాత విజేష్ తయల్, రామచంద్రరావు, బెక్కం వేణుగోపాల్ , హీరో సుధీర్ తదితరులు మాట్లాడారు.



తెర

# ముద్దుగుమ్మల హోయలు!



తాన్యా ఘావ్రీ...న్యూయార్క్‌లోని ప్రతిష్టాత్మక పార్సన్స్ స్కూల్ ఆఫ్ డిజైన్‌లో గ్రాడ్యుయేట్ సాధించింది .దేశంలో స్టైలింగ్ పరిశ్రమలో సృజనాత్మక శక్తిగా ఎదిగింది.. దేశంలోని అగ్రశ్రేణి సూపర్‌స్టార్‌లకు స్టైలిష్‌గా ఆమె ఖ్యాతినార్జించింది.. ఇటీవల మనీష్ మల్హోత్రా ఈవెంట్‌లోఆమె కన్పించి అలరించింది. ఇటీవల ఇన్‌స్టామ్ పోస్ట్‌లో, తాన్యా ఘావ్రీ ఇంటర్నెట్‌ను వేడెక్కించింది. .గులాబీరంగు చీర ఆమె శైలిని పెంచింది.. ఈ కార్యక్రమంలో టాలీవుడ్ బ్యూటీ పూజాహెగ్డేకూడ ఎరుపుచీరలో దర్శనమిచ్చింది.

# సుమన్ ప్రధాన పాత్రలో..

పాటల రికార్డింగ్‌తో సినిమాకు శ్రీకారం చుట్టటం అనే సంప్రదాయాన్ని ఇటీవల మెగాస్టార్ చిరంజీవి జీవం పోసిన సంగతి తెలిసిందే.. తాను నటిస్తునన 156 వ చిత్రాన్ని కీరవాణి సారథ్యంలోపాటల రికార్డింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే బాటలో ఇపుడు యువ దర్శకుడు ఆర్‌కె గాంధీ తన తాజా చిత్రాన్ని ప్రారంభించారు. . సీనియర్ హీరో సుమన్ ప్రధాన పాత్రలో త్రిష చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు యువ ప్రతిభాశాలి ఆర్ కె గాంధీ .స్నేహాలయ క్రియేషన్స్ , బిఆర్ మూవీస్ పతాకంపై రవీంద్రబాబు బూసం, ఈశ్వర్ నాగనాథ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి సమర్పణ కిరణ్ కుమార్ గుడిపల్లి హనుమంత రాయప్ప లైన్ ప్రొడ్యూసర్. యువ సంగీత సంచలనం ఎం ఎల్ రాజా సంగీతం అందిస్తున్నారు.. సాహిత్యం కూడ ఆయన సమకూర్చారు.. త్రిష చిత్రం కోఎసం యువగాయకుడు సాయిచరణ్ ఆలపించి చిన గీతాన్ని అభేరి స్టూడియోలో రికార్డింగ్ చేశారు. ఈనెల 14వ తేదీ నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకానుంది. కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఒక దివ్యాంశ సంభూతుడు దుష్ట శక్తులను ఎలా అరికట్టాడు, అనే కథాంశంతో తెరకెక్కుతోందని తెలిపారు. కాలకేయ ప్రభాకర్ , సురేష్ సూర్య, ఖుషీ గౌడ్, యుమీన తదితరులు నటిస్తున్నారు.



# యువత మెచ్చేలా 'అధర్వ'

కార్తీక్ రాజు, సిమ్రాజ్ చౌదరి , ఐరా హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం అధర్వ.. ఈసినిమాకు మహేష్ రెడ్డి దర్శకత్వం వహించారు.. పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సుభాష్ నూతలపాటి నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది.. ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈచిత్రం రిలీజ్‌కు సిద్ధమైంది.. డిసెంబర్ 1న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. తెలుగుతో పాటు, తమిళ, కన్న, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన చాంగు చాంగురే.. పాటను టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల విడుదల చేశారు.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిం చారు. కాసర్ల శ్యామ్ సాహిత్యం, యామినీ ఘంటసాల గాత్రం, భాను మాస్టర్ కొరియోగ్రఫీ పాటకు అందాన్ని తీసుకొచ్చాయి.. చూడటానికి, వినటానికి ఈ పాట ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. సస్పెన్స్ క్రైమ్ జానర్లో మూవీ అంటే ఆడియెన్స్‌కు ఎపుడు ఓ ఇంట్రెస్ట్ ఉంటుంది.. ఈ రెండు జానర్లకు రొమాంటిక్, లవ్ ట్రాక్‌ను జతపరిచి యూత్‌ను ఆకట్టుకునేలా అధర్వ చిత్రం రూపొందింది.. ఈచిత్రంపై భారీస్థాయిలో అంచనాలున్నాయి,.



# కంప్లీట్ హారర్ మూవీగా 'పిండం'

ప్రముఖ హీరో శ్రీకాంత్ శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటిస్తున్న చిత్రం పిండం.. ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్‌లుక్‌కుమంచి స్పందన వచ్చింది.. ఇపుడు ఈచిత్రం నుంచి జీవ పిండం అనే పాటను విడుదల చేశారు.. పాటను ఆవిష్కరించిన అనంతరం ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడారు.. పిండం చిత్రం



చూశానని, అద్భుతంగా ఉందన్నారు.. సాంగ్‌ను లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. సాంగ్ కూడ చాలా బాగుందన్నారు. పాటలోనే కథ ప్రయాణం ఎలా ఉండబోతుందో చెప్పారని తెలిపారు. ఎంతో ఆసక్తిగా ఉందన్నారు. మేకర్స్ మాట్లాడుతూ, ఈచిత్రం కంప్లీట్ హారర్ చిత్రంగా ఉంటుందన్నారు. ఇంతటి భయానక హారర్ చిత్రాన్ని టాలీవుడ్ ఇంతవరకూ చూడలేదని అన్నారు..




# కార్వాన్‌లో నలుగురు నేతలు ఉద్దండులే..

## ఊపందుకున్న ప్రచారం

**మెహిదీపట్నం - ప్రభాతవార్త**

కార్వాన్ నియోజకవర్గంలో ఎన్నికల వేడి రోజు రోజుకు హీటెక్కుతుంది. గత కొద్ది రోజుల క్రితం వరకు స్తబ్దతగా ఉన్న రాజకీయాలు అభ్యర్థుల పేర్ల ప్రకటనతో ఒక్కసారిగా జోరందుకున్నాయి. ఆయాపార్టీలు తమ అభ్యర్థుల పేర్లు ప్రకటించడంతో నువ్వా..నేనా అంటూ ప్రచారాలను నిర్వహిస్తున్నారు. ఎవరి వ్యూహాలకు వారు పదునుపెడుతూ...గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నేతలు నానా తంటాలు పడుతున్నారు. కొద్ది రోజుల క్రితం వరకు ఎవరికి టికెట్ వస్తుందో రాదో అంటూ అయోమయంలో ఉన్న నేతలు అన్ని ప్రధాన పార్టీలు అభ్యర్థుల పేర్లను ప్రకటించడంతో నేతలు రాజకీయ చదరంగానికి తెరలేపారు. మజ్లిస్ పార్టీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్, బిజెపి నుంచి ఠాకూర్ అమర్‌సింగ్, అధికార బిఆర్ఎస్ పార్టీ నుంచి మిత్ర కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నుంచి ఉస్మాన్ బిన్‌లు బరిలోకి దిగుతున్నారు. వీరిలో నేతలందరు ఉద్దండులే. మజ్లిస్ పార్టీ అభ్యర్థి కౌసర్ మోహియుద్దీన్ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేయగా..మూడోసారి బరిలోకి దిగారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఠాకూర్ అమర్‌సింగ్, ఉస్మాన్‌బిన్‌లు రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీచేసి మూడోసారి బరిలోకి దిగగా..అధికార పార్టీకి చెందిన మిత్ర కృష్ణ మాత్రం ఎమ్మెల్యేగా మొదటి సారి బరిలోకి దిగారు. మిత్ర కృష్ణకు సైతం రాజకీయ అనుభవంతో పాటు రెండు పర్యాయాలు జియాగూడ కార్పొరేటర్‌గా పనిచేసిన అనుభవం ఉంది.



### మజ్లిస్ పార్టీ హ్యాట్రిక్ సాధించేనా..

కార్వాన్ నియోజకవర్గంలో మజ్లిస్ పార్టీ గత రెండు పర్యాయాలు గెలుపొంది ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించాలని ఆశపడుతుంది. బలమైన క్యాడర్ ఉన్నటువంటి మజ్లిస్ పార్టీ బలానికి అభ్యర్థి కౌసర్ మోహియుద్దీన్ వ్యక్తి గత ఇమేజ్ తోడై హ్యాట్రిక్ సాధిస్తామని ఆపార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని కుల, మతాలకు అతీతంగా చేసిన అభివృద్ధి పనులు ఎమ్మెల్యే కౌసర్‌కు కలిసొస్తాయంటున్నారు. 2014 ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ అభ్యర్థి కౌసర్‌కు 37 వేలు, 2018 ఎన్నికల్లో 50 వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో గెలుపొందగా..ఈసారి ఎన్నికల్లో లక్ష మెజార్టీ సాధించి విజయదుందుభీ మోగించాలని మజ్లిస్ నేతలు చూస్తున్నారు.

### గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగిరేనా..

కార్వాన్ సెగ్మెంట్‌లో బిజెపి నేతలు పడుతున్న పాట్లు అంతా ఇంతా కావు. పతంగిని ఢీ కొట్టి గోల్కొండ కోటపై కాషాయ జెండాను ఎగురవేయాలని చేస్తున్న నేతల విశ్వప్రయత్నాలు గత మూడు ఎన్నికల్లోనూ ఫలించలేదు. బద్దం బాల్‌రెడ్డి హయాంలో హ్యాట్రిక్ సాధించిన బిజెపి నేతలు కిషన్‌రెడ్డి తరువాత వరుస అపజయాలను మూటగట్టుకున్నారు. బలమైన క్యాడర్ రోజు రోజుకు చేజారి పోతుండడంతో ఎన్నికల్లో 40 వేల ఓట్లలోపే ఓట్లను సాదిస్తూ రెండో స్థానానికి సరిపెట్టుకుంటున్నారు. ఈ సారైనా ఎన్నికల్లో గెలుపొంది గోల్కొండ కోటపై కాషాయ జెండాను ఎగురవేస్తారా వేచిచూడాల్సిందే.

### గులాబీ నేతల ఆశలు తీరేనా..

కార్వాన్ సెగ్మెంట్‌లో గులాబీ నేతలు జోరుమీదున్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా ఠాకూర్ జీవన్ సింగ్ పోటీలో ఉండగా ఈ ఎన్నికల్లో మాత్రం ఆయనను మార్చి మిత్ర కృష్ణకు అవకాశం కల్పించింది. అధిష్టానం మిత్ర కృష్ణ పేరును ప్రకటించిన నాటి నుంచి జీవన్‌సింగ్ వర్గం అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నా అభ్యర్థి మాత్రం ప్రచార జోరును పెంచుతూ పోతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేస్తూ ప్రచార స్పీడ్‌ను పెంచారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి జీవన్‌సింగ్ 25 వేల ఓట్లలోపే ఓట్లు సాధించి మూడో స్థానానికి సరిపెట్టుకోగా ఈ సారి ఎన్నికల్లో మాత్రం గులాబీ జెండాను ఎగురవేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇస్తామని పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# నామినేషన్ల పరిశీలనపై ఉత్కంఠ

**హైదరాబాద్ -ప్రభాతవార్త నెట్‌వర్క్**

నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఇక వాటి పరిశీలనపై అధకారులు దృష్టి సారించారు. నామినేషన్ దరఖాస్తులో ప్రతి కాలమ్‌ను తప్పనిసరిగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఏదైనా ఖాళీలు వదిలినా, తప్పుగా సమాచారం నమోదు చేసినా, కావల్సిన డాక్యుమెంట్లను ఇవ్వకపోయినా సదరు అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరిస్తారు. పలువురు అభ్యర్థులు నామినేషన్ వేసే తొందరపాటుతో కొన్ని లోపాలు చేస్తున్నారు. కొందరు అభ్యర్థులు అసంపూర్తిగా భర్తీ చేసినట్లు తెలిసింది. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన కార్యక్రమం ఉంటుంది. 15వ తేదీ వరకు నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో దరఖాస్తు పూర్తి స్థాయిలో నింపకపోవడంతో ఎన్నికల అధికారి నోటీసు జారీ చేశారు. అఫిడవిట్, కేసుల వివరాలు అన్నీ పూర్తి స్థాయిలో భర్తీ చేయాల్సి ఉంటుంది. సమాచారం ఇవ్వవలసిన అసవరం లేని స్థానాల్లో నాన్ అప్లికబుల్ అని గాని, వర్తించదు అని కాని రాయాల్సి ఉంటుంది. వరంగల్ తూర్పు బిజెపి అభ్యర్థుల ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అఫిడవిట్ అసంపూర్తిగా సమర్పించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యాయి. కొందరు అభ్యర్థులు ముందు జాగ్రత్తతో రెండు మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేశారు. మరికొందరు అభ్యర్థులు తమ అప్లికేషన్‌లు భర్తీ చేయడానికి ప్రత్యేకంగా సిబ్బందిని నియమించుకున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థి తనయులు, సోదరులు నామినేషన్లు వేశారు. చంద్రాయణ గుట్ట నియోజకవర్గం నుంచి ఎంఐఎం అభ్యర్థి అక్బరుద్దీన్ ఓవైసీ పోటీలో ఉన్నారు. అయితే ఈ నియోజకవర్గంలో ముందు జాగ్రత్తగా అక్బరుద్దీన్ తనయుడు కూడా నామినేషన్ దాఖలు చేశారు. ఈసారి కొన్ని నియోజకవర్గాల్లో రాజకీయాలతో సంబంధం లేని వారు కూడా నామినేషన్లు దాఖలు చేశారు. జగిత్యాలలో గల్ఫ్ బాధిత కుటుంబాల సంఘం సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. గత ఎన్నికల్లో నిజామాబాద్‌లో పసుపు రైతులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేశారు. టిఆర్ఎస్ అభ్యర్థిగా అప్పుడు బరిలో ఉన్న కల్వకుంట్ల కవితకు వ్యతిరేకంగా పసుపు రైతులు ఈ విధంగా నామినేషన్లు ఖరారు. ఈ నామినేషన్లు ఎన్నికల ఫలితాను ప్రభావితం చేశాయి. ఈ ఎన్నికల్లో కవిత పరాజయం చవిచూడాల్సి వచ్చింది.




# చేవెళ్ల సెంటిమెంట్ ఎవరిని వరించేనో..


**చేవెళ్ల ప్రభాతవార్త**

దేశ,రాష్ట్ర రాజకీయాల్లో చేవెళ్లకు ప్రతేక గుర్తింపు ఉంది. దేశంలోను రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు చేవెళ్ల నుంచే మొదలు పెట్టిన పాదయాత్రను చేపట్టి చరిత్ర సృష్టించిన సంఘతి తెలిసిందే. పేరు తెలియని రాజకీయ నాయకుడుండరు. రానున్న ఎన్నికల్లో చేవెళ్ల సెంటిమెంట్ ఎవరిని వరిస్తుందోనని ప్రతి ఒక్కరు ఎదురుచూస్తున్నారు.చేవెళ్ల సెంటిమెంట్ రాష్ట్ర రాజకీయాలల్లో చెరగని ముద్ర. చేవెళ్ల సెంటిమెంట్‌తో ఓటర్లను ప్రసన్నం చేసుకున్న నాయకులకే పట్టం కట్టనున్నారు. చేవెళ్ల నియోజకవర్గంను 1962లో ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 13పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. నియోజక వర్గం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ళలో కాంగ్రెస్ పార్టీనే అత్యధికంగా విజయం సాదించింది. 7 పర్యాయాలు కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల జనం అధికారంను కట్టబెట్టారు. నాలుగు సార్లు తెలుగు దేశం పార్టీ విజయం సాధించింది. స్వతంత్ర, జనాతాపార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్దులు ఒక్కోసారి విజయం సాదిచారు. మళ్లీ అధికారంను దక్కించుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ శతావిధాలుగా ప్రయత్నం చేస్తుంది. కాంగ్రేస్ కంచుకోటను మళ్లీ సాధించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ వినూత్నంగా ముందుకు వెళుతుంది. ప్రస్తుతం ఎన్నికల్లో బిజెపి కూడా పోటీ పడుతుంది. బిఆర్ఎస్ పార్టీ నుండి పోటి చేస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య మూడవసారి విజయం కోసం పావులు కదుపుతున్నారు. ప్రభుత్వ పథకాలే విజయానికి మెట్లు అన్నట్లు ప్రచారం సాగుంది. బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం టిడిపి తరుపున పోటి చేసి గతంలో విజయం సాధించారు. తరువాత ఎన్నికలో టిఆర్ఎస్ తరుపున పోటి చేసి ఓడిపోయారు. మళ్లీ కాంగ్రేస్ తరుపున పోటి భారీ మెజార్టీతో ఓటమిపాలయ్యారు. మళ్లీ ఎన్నికల్లో బిజెపి తరుపున రంగంలోని దిగారు. కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్ నూతనంగా ఎన్నికల్లో బరిలోకి దిగారు. ముగ్గురు మద్య తీవ్ర పోటి నెలకొననుంది. చేవెళ్లలో త్రిముఖపోటీ ఉండటంతో సెంటిమెంట్‌లో రాజు ఎవరో అని ఉత్కంఠగా ఎదురుచూసున్నారు. చేవెళ నియోజకవరంలో 1962లో ఏర్పాటైంది. 1962లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వి.రామారావు స్వతంత్ర అభ్యర్థి సుఖాల్‌పై 8406 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1967లో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి డి.సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా గోపాల్‌రెడ్డిపై 7255 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పి.కిషన్‌రావు స్వతంత్ర అభ్యర్థి ఎ.రెడ్డిపై 10962 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1978లో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ అభ్యర్థి సి.ప్రతాపలింగం కాంగ్రెస్ అభ్యర్థి అనందంపై 5319 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1983లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి లోక్‌దళ్ అభ్యర్థి పి.ఇంద్రారెడ్డిపై 1121 ఓట్ల మోజార్టీతో గెలుపొందారు. 1985లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పి.ఇంద్రారెడ్డి కాంగ్రేస్ అభ్యర్థి విక్రంకుమార్‌రెడ్డిపై 39805 ఓట్ల మెజార్టీతో గెలుపోందారు. 1989లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పి.ఇంద్రారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి కాంతారెడ్డిపై 9394 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1994లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పి.ఇంద్రారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి పాండుపై 64603 ఓట్ల మెజార్టీతో గెలు పొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రేస్ అభ్యర్థి పి.ఇంద్రారెడ్డి టిడిపి అభ్యర్థి కె.లక్ష్మారెడ్డిపై 9959 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2000లో జరిగిన రోడ్డు ప్రమాదంలో పి.ఇంద్రారెడ్డి మరణించడంతో ఉప ఉన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పి.సబితా ఇంద్రారెడ్డి టిడిపి అభ్యర్థి కె.లక్ష్మారెడ్డిపై 2009 ఓట్ల మెజార్టీతో గెలుపోందారు.2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థి పి.సబితాఇంద్రారెడ్డి టిడిపి అభ్యర్థి సామ భూపాల్‌రెడ్డిపై 41585 ఓట్ల మెజార్టీతో గెలుపోందారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గం జనరల్‌స్థానం నుండి ఎస్సీ నియోజకవర్గంగా మారింది. 2009లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కెఎస్ రత్నం కాంగ్రెస్ అభ్యర్థి కాలే యాదయ్యపై 2259 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కాలే యాదయ్య టిఆర్ఎస్ అభ్యర్థి కెఎస్ రత్నంపై 781 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2018లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య కాంగ్రెస్ అభ్యర్థి కెఎస్ రత్నంపై 33749 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2023లో జరుగుతున్న ఎన్నికలకు చేవెళ్లలో ప్రాధాన్యతను సంతరించుకుంది. చేవెళ్ల సెంటిమెంట్‌ను అస్త్రంగా అభ్యర్థులు ముందుకు సాగుతున్నారు.

మూడవ సారి విజయం సాధించేందుకు బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామంటూ ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పామోన బీంభరత్ ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, గతంలో చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి మత్రంతో ఎమ్మెల్యే కాలే యాదయ్య ఎం అభివృద్ధి చేశాడని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాతుగుతున్నారు. గతంలో ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పథకాలను బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలకు వివరిస్తూ బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం తనదైన శైలీలో దుసుకుపోతున్నారు. బిఆర్ఎస్,

> చేవెళ్లలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీనే గెలిచింది
> 2009లో ఎస్సీగా మార్పు చెందిన చేవెళ్ల నియోజకవర్గం
> చేవెళ్లలో రెడ్డి సామాజిక వర్గం మద్దుతు దారులే విజేతలు


కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు తనకేనంటూ ప్రజల ముందుకు సాగుతూ విజయం సాధిస్తానంటూ ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఓటర్ల తీరును అంచనా వేయడం కష్టం. చేవెళ్ల నియోజక వర్గంలో రెడ్డి సామాజికవర్గం నాయకులు ఎవరికి మద్దతు పలికితే చేవెళ్లలో విజయం వరిస్తుంది. చేవెళ్ళలో రెడ్డి సామాజికవర్గందే పైచెయిగా నిలుస్తుంది. అధికారంలో ఎస్సీ వర్గానికి చేందిన ఏమ్మెల్యే ప్రాధినిత్యం వహించిన రెడ్డి సామాజిక వర్గం కను సన్నల్లో పనిచేస్తారన్న వాదనలు కూడా బలంగా ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఎన్ని కల్లో బిఆర్ఎస్,బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్దులకు రెడ్డి సామాజికవర్గం మొగ్గుచూపుతుందో వారె విజయం సాధిస్తారన్నది జగమెరిగిన సత్యం.చేవెళ్ల నియోజకవర్గంలో ఐదు మండలాలు నవాబ్‌పేట్, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్, చేవెళ్ల మండలాలు ఉన్నాయి. నవాబ్‌పేట్‌లో పురుషులు 18192 ఓట్లు, మహిళలు 17986 ఓట్లు మొత్తం 35872 ఓట్లు ఉన్నాయి. శంకర్‌పల్లిలో పురుషులు 31065 ఓట్లు, మహిళలు 30987 ఓట్లు మొత్తం 62052 ఓట్లు ఉన్నాయి. మొయినాబాద్ మండలంలో పురుషులు 28520 ఓట్లు, మహిళలు 27124 ఓట్లు మొత్తం 55645 ఓట్లు ఉన్నాయి. షాబాద్ మండలంలో పురుషులు 22915 ఓట్లు, మహిళలు 22113 ఓట్లు మొత్తం 45029 ఓట్లు ఉన్నాయి. చేవెళ్ల మండలంలో పురుషులు 28081 ఓట్లు, మహిళలు 27285 ఓట్లు మొత్తం 55368 ఓట్లు ఉన్నాయి. చేవెళ్ల నియోజకవర్గంలో మొత్తం పురుషుల ఓట్లు 128773, మహిళల ఓట్లు 125195, మొత్తం 253972 ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.



# ఉద్దండులకు నిలయమైన మంథని నియోజకవర్గం

**మంథని - ప్రభాతవార్త**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. భౌగోళికంగా చాలా వీస్తీర్ణంతోఉన్న మంథని నియోజకవరం దట్టమైన అటవీ ప్రాంతంతో పాటు గోదావరి మానేరునది పరివాహంతో పాటు త్రివేణి సంగమం కాళేశ్వరం పుణ్యక్షేత్రం ఉన్న మంథని నియోకవర్గంలో 1952 నుండి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో నేటికి 13సార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా కేవలం మూడు పర్యాయాలు మాత్రమే ఇతర పార్టీల అభ్యర్థులు విజయం సాధించారు. మంథని ప్రాంతం నుండి ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన వారిలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రిగా, ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, ఉమ్మడి రాష్ట్ర మంత్రులుగా కొనసాగారు. 1952లో తొలిసారిగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గులుకోట శ్రీరాములు సోషలిష్టు పార్టీద్వార పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి రఘునాథ్ కాచేపై విజయం సాధించారు. తరువాత 1957లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పివి నరసింహారావు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. కాగా వరుసగా పివి నరసింహారావు నాలుగు పర్యాయాలు మంథని నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. తరువాత 1983 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాటారం మండలం ధన్‌వాడ గ్రామానికి చెందిన దుద్దిళ్ల శ్రీపాదరావు ఎమ్మెల్యేగా విజయం సాధించటంతో పాటు 1985, 1989లో జరిగిన ఎన్నికల్లో కూడా శ్రీపాదరావు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. 1994లో తెలుగుదేశం ప్రభంజనలంలో శ్రీపాదరావు తెలుగుదేశం అభ్యర్థి ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల రాంరెడ్డి చేతిలో ఓటమిపాలైనాడు. అనంతరం మాజీ స్పీకర్ శ్రీపాదరావు హత్య అనంతరం అతని తనయుడు శ్రీధర్‌బాబు 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి రాంరెడ్డిపై విజయం సాధించారు. తరువాత వరుసగా 2004, 2009లో ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. 2014లో మంథని పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి పుట్ట మధు చేతిలో శ్రీధర్‌బాబు ఓటమి పాలు కాగా పుట్ట మదు విజయం సాధించాడు. తరువాత 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు చేతిలో ఓటమి పాలైనాడు. మొత్తం 15సార్లు మంథని నియోజకవర్గానికి అసెంబ్లీ ఎన్నికలు జరుగగా 12సార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. కాగా 1952లో తొలిసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సోషలిస్టు పార్టీ అభ్యర్థి గులుకోట శ్రీరాములు, 1994 తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చందుపట్ల రాంరెడ్డి, 2014లో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి పుట్ట మదు విజయం సాధించారు. మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల్లో ఈసారి త్రిముఖ పోటీ అనివార్యమైంది. అధికార బిఆర్ఎస్ పార్టీనుండి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భారతీయ జనతాపార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి తనయుడు చందుపట్ల సునీల్‌రెడ్డి పోటీలో ఉన్నారు. మూడు పార్టీల అభ్యర్థులనను ఆయా పార్టీలు ప్రకటిచటంతో ఎన్నికల వాతావర్ణం వేడెక్కింది. అధికార బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదు తన రాజకీయ అరంగేట్రం కాంగ్రెస్ పార్టీద్వార జరిగింది ఆయనకు రాజకీయ నేపథ్యంకల్గిన కుటుంబం కాకపోయిన స్వతహాగా రాజకీయ లక్షణాలు నేర్చుకుని ఎంపిపిగా, జడ్పీటీసీగా ఎన్నికైనారు. తరువాత 2009లో ప్రజారాజ్యం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీచేసి నియోజకవర్గంలో 50వేల ఓట్ల పైచిలుకు సాధించారు. అనంతరం 2014లో టిఆర్ఎస్ పార్టీ టికెట్ సాధించి అప్పటి మంత్రి శ్రీదర్‌బాబుపైన విజయం సాధించి ఎమ్మెల్యేగా గెలిచారు. తరువాత 2018లో జరిగిన ఎన్నికల్లో తిరిగి శ్రీధర్‌బాబు చేతిలో ఓటమి పాలైనారు. ప్రస్తుతం జడ్పీచైర్మన్‌గా కొనసాగుతున్నారు. అధికార పార్టీ అభ్యర్థి కావటంతో పాటు 9సంవత్సరాలు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పాటు తన స్వంత మ్యానిఫెస్టోలో పుట్ట మధూకర్ ఎన్నికలకు వెలుతున్నారు. అదేవిధంగా సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తుండటంతో పాటు శ్రీధర్‌బాబు నాలుగు పర్యాయాలు మంథని ఎమ్మెల్యేగా ఎన్నికైరారు. నాలుగు పర్యాయాల్లో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులతో పాటు ప్రస్తుతం అధికార పార్టీపైన ఉన్న వ్యతిరేకతతో పాటుముఖ్యంగా మంథని నియోజకవర్గంలో కాళేశ్వరంప్రాజెక్టుతో ప్రజలు రైతులు పడుతున్న కష్టాలు ఆయన కలిసి వచ్చే అంశంగా మారాయి. బిజెపి అభ్యర్థిగా చంద్రుపట్ల సునీల్‌రెడ్డి బిజెపి పార్టీలో గత మూడు సంవత్సరాల నుండి కష్టపడుతూ పార్టీని రెండు ప్రధాన పార్టీకు ప్రత్యామ్నాయంగా తీసుకురాగలిగాడు. అదేవిధంగా గత రెండు పర్యాయాలు సునీల్‌రెడ్డి టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వటంలో అన్యాయం చేసిందని ప్రజలు సానుభూతి ఉంది. సునీల్‌రెడ్డి తండ్రి మాజీ ఎమ్మెల్యే కావటతో పాటు ఆయనకున్న మంచి పేరు కూడా ఇతనికి దోహదపడే అవకాశాలు ఉన్నాయి. ఉన్నత చదువులు చదువుకున్న వ్యక్తి ఏలాంటి అవినీతి ఆరోపణలులేని వ్యక్తి కావటంతో నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బిజెపికి అవకాశం ఇస్తారని ఆయన ఆశాభావంతో ఉన్నారు.



## త్రిముఖ పోరుకు సిద్ధమైన మంథని



# అశ్వారావుపేట అసెంబ్లీకి రసవత్తర పోరు

**అశ్వారావుపేట -ప్రభాతవార్త**

అశ్వారావుపేట ఎస్‌టి రిజర్వ్ అసెంబ్లీ స్థానంలో రసవత్తర పోరు సాగుతున్నది. 2009 పునర్విభజనలో సత్తుపల్లి నుంచి విడిపోయి కొత్తగా ఏర్పడినప్పుడు కాంగ్రెస్ తన తొలివిజయాన్ని నమోదు చేసుకున్నది. వగ్గెల మిత్రసేన ఎంఎల్‌ఎ అయ్యారు. ఆరోజున టిడిపి-సిపిఎంల ఉమ్మడి అబ్యర్థి పాయం.వెంకయ్య (సిపిఎం) బరిలో ఉండటంతో మిత్రసేన గెలుపు కాస్త తేలికయింది. తర్వాతి ఎన్నిక 2014లో జరిగింది. తెలంగాణా ఏర్పడిన తరువాత కొత్త రాష్ట్రంలో జరిగిన ఎన్నికలో వైఎస్ఆర్‌సిపి నుంచి రంగంలో దిగిన తాటి వెంకటేశ్వర్లు, టిడిపి అబ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు మీద విజయం సాధించడం విశేషమనే చెప్పాలి. ఇక ఇంతకుముందు చివరి ఎన్నికలు 2018లో కాగా కాంగ్రెస్-టిడిపి తదితర పార్టీలు బలపరచడంతో మెచ్చా నాగేశ్వరరావు (టిడిపి) ఎంఎల్‌ఎ అయ్యారు. కొద్దిరోజుల్లో జరుగబోయే ప్రస్తుత ఎన్నికల్లో సిట్టింగ్ ఎంఎల్‌ఎ మెచ్చా బిఆర్ఎస్ నుంచి పోటీ చేస్తుండగా, హస్తం గుర్తుపై జారె ఆదినారాయణ బరిలో ఉన్నారు. బిజెపి-జనసేనల ఉమ్మడి అభ్యర్థినిగా విద్యావంతురాలైన ముయబోయిన ఉమాదేవికి ఛాన్స్ దక్కింది. ఐతే 2009 నుంచి ఇప్పటిదాకా చూసుకుంటే ఒకసారి గెలిచినవారు తిరిగి రెండోసారి ఎంఎల్‌ఎ అయిన చరిత్ర లేకపోవడం గమనార్హం. ఈ పరంపర ఇలా ఉన్నది.ప్రస్తుతం ఈ నియోజకవర్గపు మొత్తం ఓటర్లు 149322. ఇందులో పురుషులు 73009. మహిళాఓటర్లు 76305. ఇతరులు మరో 8మంది. 05.01.2023 తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘం ఖరారుచేసి విడుదల చేసిన జాబితా ఇది. ఐదు మండలాల పరిధిలో విస్తరించిన ఈ నియోజకవర్గంలో 184 పోలింగ్ కేంద్రాలున్నాయి. ముల్కలపల్లి- అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ- దమ్మపేట- అశ్వారావుపేట మండలాలు పేట సిగ్మెంట్‌లోనివి. ప్రతీ ఎన్నికల్లో తన ప్రభావాన్ని చూపిన తెలుగుదేశం ఈ సారి పూర్తిగా అస్త్రసన్యాసం చేసేసినందున ఈ ఓట్లన్నీ అధికభాగం కాంగ్రెస్ వైపుకి వెళ్ళిపోయాయనే భావిస్తున్నారు.

> ఒకసారి గెలిచిన వారు రెండోసారి ఇంటికేనా ?
> ఈసారి బరిలో లేని టిడిపి



| సంఖ్య | అభ్యర్థి పేరు | పార్టీ | పోలైన | ఓట్ల శాతం |
|---|---|---|---|---|
| **2009 ఎన్నికల పోలింగ్ సరళి** | | | | |
| 1. | వగ్గెల మిత్రసేన | కాంగ్రెస్ | 46,183 | 36.85శాతం |
| 2. | పాయం.వెంకయ్య | సిపిఎం | 41076 | 32.78శాతం |
| **2014 ఎన్నికల నాటి వివరాలు** | | | | |
| 1. | తాటి.వెంకటేశ్వర్లు | వైఎస్ఆర్‌సిపి | 49546 | 34.49శాతం |
| 2. | మెచ్చా.నాగేశ్వరరావు | టిడిపి | 48616 | 33.84శాతం |
| **2018 ఎన్నికల వివరాలు** | | | | |
| 1. | మెచ్చా.నాగేశ్వరరావు | టిడిపి | 61124 | 48శాతం |
| 2. | తాటి.వెంకటేశ్వర్లు | టిఆర్ఎస్ | 48007 | 38శాతం |

# అఫ్ఘాన్‌పై 5 వికెట్ల తేడాతో సఫారీలు ఘన విజయం

## ఆఖరి లీగ్ మ్యాచ్‌లో 244 పరుగులకు అఫ్ఘానిస్తాన్ ఆలౌట్




**అహ్మదాబద్, నవంబరు 10, ప్రభాతవార్త:** అఫ్ఘాన్‌పై 5 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. అహ్మదాబాద్ వేదికగా శుక్రవారం వన్డే వరల్డ్ కప్‌లో ఇంకా 15 బంతులు మిగిలి ఉండగా 47.3 ఓవర్లలో 247 పరుగులు చేసి దక్షిణాఫ్రికా గెలుపును కైవసం చేసుకుంది. సెమీస్ చేరే అవకాశాలు లేనప్పటికీ విజయం కోసం ఆఖరి వరకూ ఆఫ్ఘాన్ జట్టు పోరాడింది. అఫ్ఘాన్లు నిర్దేశించిన 245 పరుగుల స్వల్ప చేధనలోనూ సఫరీలు తడబడ్డారు. ఒకానొక దశలో 130 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన వాండర్ డస్సెన్ (76 నాటౌట్) నిలకడగా ఆడుతూ దక్షిణాఫ్రికా జట్టును విజయతీరాలకు చేర్చారు. క్వింటన్ డికాక్ 41 పరుగులు, డెంబ బవుమా 23 పరుగులు, ఐడెన్ మార్క్రమ్ 25 పరుగులు, హెన్రిచ్ క్లాసెన్ 10 పరుగులు, డేవిడ్ మిల్లెర్క 24 పరుగులు, ఆండిలే ఫెహ్లుక్వాయో నాటౌట్‌గా 39 పరుగులు చేశారు. ఇక వన్డే వరల్డ్ కప్‌లో సెమీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే భారీ తేడాతో నెగ్గాల్సి న మ్యాచ్‌లో అఫ్ఘాన్ చేతులెత్తేసింది. తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆఫ్ఘాన్ మరో ఆలోచన లేకుండా మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఆఫ్గానిస్తాన్ నిర్ణీత 50 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. టోర్నీ ఆసాంతం నిలకడగా రాణిస్తున్న టాపార్డర్ బ్యాటర్లు విఫలమయ్యారు. ఆల్ రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ 107 బంతుల్లో 97 పరుగులు చేసి నాటౌట్‌తో 7 ఫోర్లు, 3సిక్సర్లు చేసి తృటిలో సెంచరీని కోల్పోయాడు. ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ 22 బంతుల్లో 25 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్సర్ చేయగా, ఇబ్రహీం జద్రాన్ 30 బంతుల్లో 15 పరుగులు, 3 ఫోర్లు చేసి తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించారు. కానీ నాలుగు పరుగుల వ్యవధిలో అఫ్ఘాన్ ఓపెనర్లతో పాటు, కెప్టెన్ హష్మతుల్లా షాహిది (2) వికెట్లను కోల్పోయారు. 45 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన అఫ్ఘాన్ రెహ్మత్ షా 46 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లు, అజ్మతుల్లా ఆదుకునే ప్రయత్నం చేశారు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 49 పరుగులు జోడించింది. అర్థ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జోడీని లుంగి ఎంగిడి విడదీశాడు. ఆ తర్వాత అఫ్ఘాన్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది.

ఇక్రామ్ అలిచల్ 12 పరుగులు, మహ్మద్ నబీ 2 పరుగులు, రషీద్ ఖాన్ 14 పరుగులతో విఫలమయ్యారు. ఒక వైపు వికెట్లు పడుతున్నా అజ్మతుల్లా మాత్రం పట్టుదలతో బ్యాటింగ్ చేసి 71 బంతులోనఅర్థ సెంచరీకి చేరుకున్నాడు ఈ వరల్డ్‌కప్‌లో అజ్మతుల్లాకు ఇది మూడో హాఫ్ సెంచరీ. రషీద్ ఖాన్ నిష్క్రమించగానే అఫ్ఘాన్ ఇన్నింగ్స్ త్వరగానే ముగుస్తుందని భావించినా లోయరార్డర్‌లో నూర్ అహ్మద్ 32 బంతుల్లో 26 పరుగులు, 4ఫోర్లు చేసి కొద్దిసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు.

అజ్మతుల్లా, నూర్‌లు 8వ వికెట్‌కు 44 పరుగులు జోడించగా, ఈ జోడీని కొయెట్జ్ విడదీశాడు. ఇక ఎంగిడి వేసుకున్న 47వ ఓర్లో 4, 6 తో 80 పరుగుల్లోకి వచ్చిన అజ్మతుల్లా అతడే వేసిన 49వ ఓవర్లో సిక్సర్ బాది 90 పరుగుల్లోకి రావడంతో అందరి కళ్లూ అతడి సెంచరీ మీద పడ్డాయి. రబాడా వేసిన చివరి ఓవర్లో నవీన్ ఉల్ హాక్ తొలి బంతికి సింగిల్ తీశాడు.అజ్మతుల్లా రెండో బాల్‌కు సింగిల్‌కు రాగా మూడో బంతికి నవీన్ ఒక్క పరుగు తీసి అజ్మత్‌కు స్ట్రైక్ ఇచ్చాడు కానీ 4, 5 బంతికి పరుగు రాలేదు. ఆఖరి బందికి నవీన్ ఉల్ హాఖ్ రనౌట్ అవడంతో ఆఫ్గాన్ ఇన్నింగ్స్ ముగిసింది. సఫారీ బౌలర్లలో కొయెట్జ నాలుగు వికెట్లు తీయగా, ఎంగిడి, మహారాజ్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు.

## ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో

# భారత్‌కు మూడు స్వర్ణాలు

న్యూఢిల్లీ: ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఒకే రోజు మూడు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం దక్కింది. భారత స్టార్ ఆర్చర్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ అంతర్జాతీయ వేదికపై మరోసారి సత్తా చాటింది. థాయిలాండ్‌లో జరుగుతున్న ఏషియన్ అర్చరీ చాంపియన్‌షిప్‌లో టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం, వ్యక్తిగత ఈవెంట్‌లో రజతం గెలుచుకుంది. మహిళల కాంపౌండ్ ఈవెంట్‌లో జ్యోతి, పర్ణీత్ కౌర్, అదితి స్వామిలతో కూడిన భారత జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌లో భారత జట్టు 234-233 తేడాతో చైనీస్ తైపీకి చెందినవాంగ్‌లు యున్, చెన్ యి హ్సు వాన్, హువాంగ్ జో త్రయాన్ని ఓడించి గోల్డ్ మెడల్ సాధించింది.

మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఈవెంట్‌లో పర్ణీత్ కౌర్ ఆసియా చాంపియన్‌గా అవతరించింది. ఫైనల్‌లో పర్ణీత్ కౌర్ 145(9)-145(8) తేడాతో జ్యోతి సురేఖపై గెలిచింది. మొదటి మూడో గేములు ముగిసే సరికి 87-85తో జ్యోతిని లీడ్‌లో ఉండగా, ఆ తర్వాత పర్ణీత్ పుంజుకుంది. గాలుగో గేమ్‌లో పైచేయి సాధించి, ఐదో గేమ్‌ను డ్రా చేసుకున మ్యాచ్‌ను టై బ్రేకర్‌కు మళ్లించి మరీ విజయం సాధించింది. అంతర్జాతీయ స్థాయిలో పర్ణీత్ కౌర్‌కు ఇదే తొలి స్వర్ణం. మరోవైపు జ్యోతి రజతంతో సరిపెట్టి టోర్నీలో రెండో పతకం గెలుచుకుంది. అలాగే అదితి స్వామి, ప్రియాన్స్‌లతో కూడి భారత ద్వయం 156-151 తేడాతో థాయిలాండ్ జంటను ఓడించింది.

అలాగే పురుషుల కాంపౌండ్ కేటగిరీలో అభిషేక్ శర్మ 147-146 తేడాతో కొరియాకు చెందిన జూ జైహున్‌పై నెగ్గి కాంస్య పతకం సాధించాడు. దాంతో ఒక్క రోజునే భారత్ మూడు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం గెలుచుకుంది. దాంతో టోర్నీలో పతకాల సంఖ్య 7కు చేరింది.

# శ్రీలంకకు షాకిచ్చిన ఐసిసి

## సభ్యత్వం సస్పెండ్ చేస్తూ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్‌లో వరుస ఓటములతో పాటు, క్రికెట్ బోర్డు సభ్యులందరినీ తొలగిస్తూ ఆ దేశ ప్రభుత్వం తీసుకున్న నిర్ణంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న శ్రీలంక క్రికెట్ బోర్డు (ఎస్ఎల్‌సీ)కు మరో భారీ షాక్ తగిలింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)లో ప్రస్తుతం ఉన్న ఫుల్ మెంబర్‌షిప్ హోదా కలిగిన శ్రీలంక జట్టు సభ్యత్వాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు శుక్రవారంనసంచలన ప్రకటన చేసింది. నశ్రీలంక క్రికెట్ స్వయం ప్రతిపత్తితో వ్యవహరించలేకపోతుందని, బోర్డులో ప్రభుత్వం జోక్యం చేసుకోవడంపై ఐసీసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సభ్యత్వాన్ని సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపింది.

# నేడు పెరేడ్ గ్రౌండ్స్‌లో బిజెపి ఆధ్వర్యంలో మాదిగల విశ్వరూప సభ

## ప్రధాని మోడీ రాక సందర్భగా భారీ బందోబస్తు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, నవంబర్ 10, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనవారం నాడు బిజెపి ఆధ్వర్యంలో జరగనున్న మాదిగల విశ్వరూప సభకు ప్రధాని నరేం ద్ర మోది సహా బిజెపి ప్రముఖులు హాజరు కానుండడంతో పరేడ్ గ్రౌండ్స్‌తో పాటు పరిసర ప్రాంతాలలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పరేడ్ గ్రౌండ్స్‌ను ఎస్‌పిజి కమెండోలు తమ స్వాధీనంలోకి తీసుకోగా వారికి సహకరించేందుకు సిటీ పోలీసులు రంగంలో దిగారు. భద్రతా ఏర్పాట్లను కొత్వాల్ సందీప్ శాండి ల్యాతో పాటు శాంతి భద్రతల అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్ సహా ఇతర అధికారులు స్వయంగా పర్యవేక్షించ సాగారు. సభా వేదికపై ముందుగా నిర్ణయించిన వారు మినహా ఇతరులను అనుమతించబోమని పోలీసు అధికారులు తెలిపారు. మోది పాల్గొననున్న వేదిక సహా మొత్తం పరేడ్ గ్రౌండ్స్‌ను ఎస్‌పిజి కమెండోలు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**ప్రధాని మోడీ సభ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు**

కాగా, ప్రధాని మోది పాల్గొననున్న మాదిగల విశ్వరూప సభ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలలో శనివారంవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటలు వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్, టివోలి జంక్షన్, పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలలో ట్రాఫిక్ రద్దీ వుండే వీలున్నందున ఈ మార్గాలలో రాకపోకలు సాగించే వారు ఇతర మార్గాలను ఎంచుకోవాలని సుధీర్ బాబు కోరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జెబిఎస్‌కు వచ్చే ప్రయాణీకులు ముందుగానే బయలు దేరాలని ఆయన కోరారు. ఇదే సమయంలో చిలకలగూడ చౌరస్తా, ఆలుగడ్డ బావి చౌరస్తా, సంగీత్ చౌరస్తా, వైఎంసిఎ చౌరస్తా, ప్యాట్నీ చౌరస్తా, ఎస్‌బిహెచ్ చౌరస్తా, ప్లాజా, సిటిఓ జంక్షన్, బ్రూక్‌బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్, ఉప కార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, తిరుమల్ గిరి చౌరస్తా, తాడ్‌బంద్ చౌరస్తా, సెంటర్ పాయింట్, డై మండ్ పాయింట్, బోయిన్‌పల్లి చౌరస్తా, రసూల్‌పురా, బేగంపేట్ లలో ట్రాఫిక్ ఇబ్బందులు వుంటాయని గుర్తించారు. ఈ ప్రాంతాల గుండా రాకపోకలు సాగించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ చీఫ్ కోరారు.

**ట్రాఫిక్ మళ్లింపు వివరాలు**

1. బోయిన్‌పల్లి తాడ్‌బండ్ నుంచి టివోలి వైపు వచ్చే వాహనాలను బ్రూక్‌బాండ్, రాణీగంజ్ వైపు మళ్లిస్తారు. 2. సంగీత్ చౌరస్తా నుంచి బేగంపేట్ వచ్చే వాహనాలను వైఎంసిఎ నుంచి బాలంరాయి వైపు మళ్లిస్తారు.3. బేగంపేట్ నుంచి సంగీత్ చౌరస్తా వైపు వచ్చే వాహనాలను స్వీకార్ ఉపకార్ మీదుగా బాలంరాయి వైపు మళ్లిస్తారు. 4 కార్ఖానా నుంచి ప్యాట్నీ వైపు వచ్చే వాహనాలను క్లాక్ టవర్ వైపు మళ్లిస్తారు. 5. సికింద్రాబాద్ ఎస్‌బిహెచ్ నుంచి స్వీకార్ ఉపకార్ వైపు వచ్చే వాహనాలను వైఎంసిఎ వైపు మళ్లిస్తారు.6. ఆర్‌టిఎ తిరుమల్‌గిరి నుంచి ప్లాజా వైపు వచ్చే వాహనాలను బాలంరాయి వైపు మళ్లిస్తారు. 7. టివోలి చౌరస్తా నుంచి ప్లాజా వైపు వచ్చే మార్గాన్ని ఇరువైపులా మూసివేస్తారు. 8. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి బేగంపేట్ వైపు వచ్చే వాహనాలను పంజాగుట్ట నుంచి ఖైరతాబాద్ వైపు మళ్లిస్తారు.

# బైజూస్‌కు షాకిచ్చిన కోర్టు!

**వాషింగ్టన్, నవంబరు 10:** ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు మరో షాక్ తగిలింది. కంపెనీకి చెందిన ఓ యూనిట్‌ను రుణదాతల గ్రూప్ తమ అధీనంలోకి తీసుకోవడాన్ని డెలావెర్ ఛాన్స్‌రీ కోర్టు సమర్థించింది. బైజూస్ పలుసార్లు రుణ చెల్లింపు నిబంధనలను ఉల్లంఘించిందని నిర్ధారించింది. బైజూస్‌కు రెడ్‌వుడ్ ఇన్వెస్ట్‌మెంట్స్, సిల్వర్ పాయింట్ కేపిటల్ సహా మరికొన్ని సంస్థలు 1.2 బిలియన్ డాలర్ల రుణాన్ని అందచేశాయి. కానీ కొవిడ్ తర్వాత ఎడ్‌టెక్ బిజినెస్ దెబ్బ తినడంతో కష్టాల్లో కూరుకుపోయిన బైజూస్ వాయిదాలను సకాలంలో చెల్లించలేకపోయింది. ఇది రుణ ఎగవేతకు దారితీసింది. ఫలితంగా నిబంధనల ప్రకారం, రుణదాతలు ఎంపిక చేసిన టిమోతీ పోల్ అనే వ్యక్తి కంపెనీకి చెందిన 'బైజూస్ ఆల్ఫా'లో ఏకైక డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నియామకం రుణ షరతుల ప్రకారమే జరిగినట్లు తాజాగా కోర్టు తేల్చింది. ఆయన




నియామకాన్ని సవాల్ చేస్తూ బైజూస్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. రోజురోజుకీ బైజూస్ ఆర్థిక కష్టాలు పెరిగిపోతున్న నేపథ్యంలో 1.2 బిలియన్ డాలర్ల రుణాన్ని వసూలు చేసుకోవడం కోసం రుణదాతలు తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ఈ క్రమంలో కంపెనీ రుణ అవసరాల నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'స్పెషల్ పర్పస్ వెహికల్' బైజూస్ ఆల్ఫాను తమ ప్రయోజనాలను రక్షించేలా హోల్డింగ్ కంపెనీలా మార్చినట్లు రుణదాతల తరపు న్యాయవాది తెలిపారు. ఎడ్‌టెక్ కంపెనీని పూర్తిగా టేకోవర్ చేయడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు.

# చైనా బ్యాంకు ఐసిబిసిపై సైబర్ దాడి

**బీజింగ్, నవంబరు 10:** చైనాకు చెందిన అతిపెద్ద బ్యాంకు 'ఇండ స్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంకు ఆఫ్ చైనా లిమిటెడ్ (ఐసిబిసి)' అమెరికా యూనిట్‌పై సైబర్‌దాడి జరిగింది. దీంతో ఈ సంస్థ కొన్ని యూఎస్ ట్రెజరీ ట్రేడ్‌లను నిర్వహించలేకపోయింది. దాడి ప్రభావం మరింత విస్తరించకుండా కొన్ని వ్యవస్థలను వేరుచేయడం వల్లే ట్రేడ్‌లను నిలిపివేయాల్సి వచ్చిందని కంపెనీ వివరించింది. వీటిని తర్వాత ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సెటిల్ చేసినట్లు వెల్లడించింది. ఈ వారంలోనే ఈ ఘటన జరిగినట్లు తెలిపింది. న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ తాజా సైబర్‌దాడిపై విచారణ చేపట్టినట్లు ఐసిబిసి వెల్లడించింది. అలాగే దర్యాప్తు సంస్థలకూ సమాచారం ఇచ్చినట్లు తెలిపింది. కంపెనీ బ్యాంకింగ్, మెయిల్ సహా ఇతర ఏ వ్యవస్థలపై దాడి ప్రభావం లేదని స్పష్టం చేసింది. దీనిపై సంస్థ ఇంతకుమించి ఎలాంటి విషయాలను బహిర్గతం




చేయలేదు. అయితే రష్యన్ మాట్లాడే ర్యాన్‌సమ్‌వేర్ సిండికేట్ అయిన లాక్‌బిట్ గ్రూప్ ఈ దాడి వెనకాల ఉన్నట్లు కొన్ని నివేదికలు వెల్లడించాయి. పాత సోవియట్ యూనియన్‌లో లేని దేశాలపై ఈ గ్రూప్ సైబర్ దాడులకు పాల్పడుతుంటుందని తెలిపాయి. 2019 నుంచి ఇది క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు వేలాది సంస్థలపై ఇది సైబర్‌దాడులకు పాల్పడ్డట్లు తెలుస్తోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం నష్టాలతో ప్రారంభించిన సూచీలు చివరలో ఒక్కసారిగా వచ్చిన కొనుగోళ్ల మద్దతు లభించడంతో లాభాల్లో ముగిసాయి. రాబోయే రోజుల్లో మరిన్ని రేట్ల పెంపులు తప్పకపోవచ్చని అమెరికా ఫెడ్ చైర్మన్ పావెల్ చేసిన వ్యాఖ్యలతో పాటు రూపాయి బలహీనతలు కూడా సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 72.48 పాయింట్లు పెరిగి 64,904.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.05 పాయింట్లు పెరిగి 19,425.35 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో, ఏసియన్ పెయింట్స్, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో హిండాల్కో ఇండస్ట్రీస్ ఏకీకృత ఆదాయం వార్షిక ప్రాతిపదికన 3.6 శాతం తగ్గి రూ.54,169 కోట్లకు చేరింది. ఏకీకృత లాభం 0.4శాతం తగ్గి రూ.2,196 కోట్లుగా నమోదైంది. కంపెనీ షేరు శుక్రవారం 0.71 శాతం నష్టపోయి రూ.481 వద్ద నిలిచింది.



# ఎం అండ్ ఎం లాభం రూ.3,451 కోట్లు

## వాణిజ్యం

**ముంబై, నవంబరు 10:** మహీంద్రా అండ్ మహీంద్రా శుక్రవారం తన రెండవ త్రైమాసికం ఫలితాలు విడుదల చేసింది. రూ.3,451.88 కోట్ల స్టాండ్‌లోన్ నికర లాభాన్ని నివేదించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.2,068 కోట్ల నుంచి 66.9శాతం తీవ్ర వృద్ధిని నమోదు చేసింది. 2024లో కార్యకలాపాల ద్వారా ఆటోమొబైల్ మేజర్ స్వతంత్ర రాబడి 15.7శాతం పెరిగి రూ.21,010.13 కోట్ల నుంచి రూ.24,చ309.89 కోట్లకు చేరుకుంది. ఆపరేటింగ్ స్థాయిలో సెప్టెంబర్ 2023తో ముగిసిన త్రైమాసికంలో వడ్డీ, పన్ను, తరుగుదల, రుణ విమోచనకు ముందు ఆదాయాలు 20శాతం పెరిగి రూ.2,443 కోట్ల నుంచి రూ.2,935 కోట్లకు చేరింది. ఎబిటా మార్జిన్ 11.6శాతం నుంచి 12.1శాతానికి పెరిగింది. ఏకీకృత ప్రాతిపదికన మహీంద్రా అండ్ మహీంద్రా ఆదాయం 15శాతం పెరిగి 34,436కోట్లకు చేరుకుంది. నికర లాభం 6శాతం పెరిగి రూ.2,348కోట్లకు చేరుకుంది. రెండవ త్రైమాసికంలో ఆటో, ఫార్మ్, సర్వీసెస్ అంతటా నిర్వహణ పనితీరు బలంగా ఉంది. ఆటో వేగంగా వృద్ధి చెంది దాని నిర్వహణ లాభాలను రెట్టింపు చేసింది. కఠినమైన మార్కెట్ పరిస్థితులు ఉన్నప్పటికీ వ్యవసాయం నిలకడగా కొనసాగుతోంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో ఆటోమోటివ్ సెగ్మెంట్ సంవత్సరానికి 22శాతం విలువైన ఆదాయ వృద్ధిని సాధించి రూ.18,405.46 కోట్లకు చేరుకుంది. సెగ్మెంట్ లాభం రూ.883.11 కోట్ల నుంచి 88శాతం పెరిగి రూ.1,662.35 కోట్లకు చేరుకుంది. ఆటో సెగ్మెంట్ 18శాతం వృద్ధితో 22.078 యూనిట్ల వద్ద అత్యధిక త్రైమాసిక వాల్యూమ్‌లను నమోదు చేసింది. ట్రాక్టర్ మార్కెట్ వాటా 150 బిపిఎస్ పెరిగి 41.6శాతానికి చేరుకుంది. ఇది ఒక దశాబ్దంలో దాని అత్యధిక రెండవ త్రైమాసిక మార్కెట్ వాటాగా ఉంది. 'మేము బలమైన హెచ్1 ఎఫ్24 ఆపరేటింగ్ పనితీరును ఇపిఎస్‌తో రూ.52.4కి అందించాము. 18శాతం పెరిగింది. మా మూలధన కేటాయింపు చర్యల ద్వారా కార్యాచరణ కొలమానాలు మరియు విలువ సృష్టిపై దృష్టిసారించాం. మేము 18శాతం కంటే ఎక్కువ ఆర్ఒఇని అందించడం కొనసాగిస్తునాం' అని మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మనోజ్ భట్ అన్నారు. రెండవ త్రైమాసికంలో ఆటో, ఫార్మ్, సర్వీసెస్‌లో నిర్వహణ పనితీరు పటిష్టంగా ఉందని మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒ డాక్టర్ అనీష్ షా తెలిపారు. ఆర్థిక ఫలితాలు విశ్లేషకుల అంచనాలను మించిపోయాయి. ఐదు బ్రోకరేజ్ సంస్థల సగటు అంచనా ప్రకారం కంపెనీ పిఎటి సంవత్సరానికి 37 శాతం పెరిగి రూ.2,844 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు.

# పవన్ ముంజాల్ ఆస్తులు జప్తు

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ప్రముఖ వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ముంజాల్‌కు చెందిన రూ.24.95 కోట్ల విలువ చేసే ఆస్తులను జప్తు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తెలిపింది. ఆయనపై నమోదైన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు శుక్రవారం వెల్లడించింది. భారత్ నుంచి విదేశీకరెన్సీని అక్రమంగా తరలించారంటూ పవన్‌ముంజాల్ సహా మరికొందరిపై 'డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్' ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగానే దర్యాప్తు చేపట్టినట్లు ఇడి తెలిపింది. 54 కోట్ల విలువ చేసే విదేశీ కరెన్సీని పవన్ ముంజాల్ భారత్ నుంచి బయటకు తరలించారని డిఆర్ఐ తమ ఫిర్యాదులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరపగా పవన్ ముంజాల్ ఈ కరెన్సీని ఇతరుల పేరు మీద జారీచేసి, తర్వాత దాన్ని ఆయన విదేశాల్లో తన వ్యక్తిగత ఖర్చులకు వాడుకున్నట్లు ఇడి తెలిపింది. ఈ విదేశీ నిధులను ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తమ ఉద్యోగుల పేరు మీద వివిధ డీలర్లనుంచి విత్‌డ్రాచేసినట్లు పేర్కొంది. సదరుకంపెనీ ఈమొత్తాన్ని పవన్ ముంజాల్ రిలేషన్‌షిప్ మేనేజర్‌కు ఇచ్చినట్లు తెలిపింది. ఆయన దీన్ని పలు బిజినెస్ ట్రిప్పుల్లో విదేశాలకు వెళ్లినప్పుడు సీక్రెట్‌గా తీసుకెళ్లినట్లు వివరించింది. రెమిటెన్స్ స్కీమ్ ప్రకారం ఒక వ్యక్తి ఒక యేడాదిలో 2.5 లక్షల డాలర్లు మాత్రమే తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది.

# ఉద్యోగులకు ఇపిఎఫ్ఒ గుడ్‌న్యూస్

**ముంబై, నవంబరు 10:** ఉద్యోగ భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) ఉద్యోగులకుగుడ్‌న్యూస్ అందించింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పిఎఫ్ నిల్వలపై వడ్డీ మొత్తానికి పిఎఫ్ ఖాతాదారుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇప్పటికే కొందరి ఖాతాల్లో వడ్డీ మొత్తాలు జమఅవ్వగా, ఇంకా పలువురి ఖాతాల్లో జమకావాల్సి ఉంది. అకౌంట్లలో కనిపించడానికి కాస్త సమయం పడుతుందని ఇపిఎఫ్ఒ ఓ ఎక్స్ యూజర్‌కు ఇచ్చిన సమాధానంలో పేర్కొంది. 2022-23ఆర్థిక సంవత్సరానికి ఇపిఎఫ్ నిల్వలపై 8.15 శాతం వడ్డీ చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో ఇపిఎఫ్ఒ వడ్డీని ఆయా ఖాతాల్లో జమ చేస్తోంది. ఇపిఎఫ్ వడ్డీ మొత్తం జమా అయ్యిందో లేదో ఇపిఎఫ్ఒ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇపిఎఫ్ఒ వెబ్‌సైట్‌లో సర్వీసెస్ విభాగంలోకి వెళ్లి 'ఫర్ ఎంప్లాయీస్' సెక్షన్ ఎంచుకోవాలి. అందులో మెంబర్ పాస్‌బుక్‌ను ఎంచుకోవాలి. తర్వాత లాగిన్‌పేజీలో యుఎఎన్, పాస్‌వర్డ్‌తో లాగిన్ అవ్వడం ద్వారా ఇపిఎఫ్ బ్యాలెన్స్‌ను చెక్ చేసుకోవచ్చు. కేంద్రం తీసుకొచ్చిన ఉమాంగ్ యాప్ ద్వారా కూడా పిఎఫ్ వడ్డీ మొత్తం జమ అయ్యిందో లేదో చూసుకోవచ్చు. ఉమాంగ్ యాప్‌లో ఇపిఎఫ్ సెక్షన్‌లోకి వెళ్లి వ్యూ పాస్‌బుక్ ఆప్షన్ ఎంచుకోవాలి. ఆ తర్వాత యుఎఎన్ నంబర్ ఎంటర్ చేసి గెట్ ఒటిపి ఆప్షన్ ఎంచుకోవాలి. తర్వాత మొబైల్ నంబర్‌కు వచ్చే ఒటిపిని ఎంటర్ చేయాలి. అప్పుడు ఇపిఎఫ్ అకౌంట్ వివరాలు కనిపిస్తాయి. కావాలంటే ఇ-పాస్ బుక్‌ను పిడిఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ కూడా చేసుకోవచ్చు.

# క్షీణించిన భారత్ రూపాయి

**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారత రూపాయి రికార్డుస్థాయిలో పడిపోయింది. యుఎస్ ట్రెజరీ దిగుబడుల పెరుగుదల మధ్య ఆసియా దేశాల మార్కెట్ల బలహీనతతో యుఎస్ డాలర్‌తో పోలిస్తే భారత్ రూపాయి రికార్డు స్థాయికి పడిపోయింది. స్థానిక కరెన్సీ దాని మునుపటి ముగింపు 83.28తో పోలిస్తే డాలర్‌కి జీవితకాల కనిష్టస్థాయి 83.3050కి చేరుకుంది. రూపాయి శుక్రవారం సెషన్ ఫ్లాట్‌గా 83.28 వద్ద ప్రారంభమైంది. రూపాయి గతంలో జీవిత కాల కనిష్టస్థాయి 83.2950 ఆరు కరెన్సీల బుట్టకు వ్యతిరేకంగా గ్రీన్‌బ్యాక్ బలాన్ని అంచనా వేసే డాలర్ ఇండెక్స్ 0.02శాతం తగ్గి 105.89 వద్ద ట్రేడవుతోంది. గురువారం అమెరికా కరెన్సీతో రూపాయి ఒక పైసలు తగ్గి 83.28 వద్ద ముగిసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.